# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

బుధ వారం, మార్చి 20, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I, నంబరు. 5

నందననామ సం. ఫాల్గుణ శు. 8

**WEDNESDAY, THE 20TH MARCH, 2013**

**NINETEENTH SESSION, VOLUME I, NO. 5**
**29TH PHALGUN, 1934 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |

శ్రీ కె. రాజ్‌కుమార్
శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామనరసింహం
శ్రీమతి టి. సత్యవేదకుమారి
శ్రీమతి ఎ. చంద్రభాగ

**మార్షల్** ః శ్రీ సి.హెచ్.వి. శెట్టి
**చీఫ్ రిపోర్టర్** ః శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**బుధవారం, మార్చి 20, 2013**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు.
3. పిటీషన్ సమర్పణ.
4. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు.
5. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ.
6. ప్రత్యేక ప్రస్తావన.
7. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు . . . .
8. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గౌరవ ముఖ్యమంత్రి గారి సమాధానం.
9. తీర్మానం ఆమోదం.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2013, మార్చి 20వ తేది, బుధ వారం

## పంతొమ్మిదవ సమావేశపు ఆరవ రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

1. Adjournment Motions:

MR.CHAIRMAN: Today, I have received four adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu and others regarding need to ban the Telecasting of Television serials of other languages dubbed in Telugu language serials and pictures and need to take necessary steps to provide employment to artists and writers, is disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu and others regarding need to discuss about the payment of minimum wages, providing of identity cards, job security for the people working as resource persons under 'MEPMA' scheme, is disallowed.

The third adjournment motion notice given by Sri Syed Altaf Hyder Razvi Garu and others regarding the need to discuss about the steep hike in the prices of all essential commodities and the failure of State Government to check inflation, is disallowed.

The fourth and the last adjournment motion notice given by Dr. M.Geyanand Garu regarding need to discuss about enhancement of pension upto Rs.2,000/- to 70.61 lakhs of pensioners under old aged, widow, handicapped and Abhaya Hastha in the State as per the decisions taken by the Central Cabinet, is also disallowed.

Convention is more powerful than Rule of Law.

శ్రీ జెల్లీ విల్సన్ ( అసెంబ్లీ )ః అధ్యక్షా, మన టెలివిజన్‌లలో, సినిమాలలో పరభాషా పరంపర అనేది సీరియల్ రూపంలో కొనసాగుతోంది. దానివల్ల మన తెలుగు భాష అనేది రోజు రోజుకు మరుగునపడిపోయే పరిస్థితి కనిపిస్తోంది. భాష అనే దానిని కాపాడుకోవడంకోసం ఎంతోమంది పండితులు, భాషా కోవిదులు, సాంకేతిక నిపుణులందరూ కృషి చేస్తున్నా వారి సామర్థ్యం ఉపయోగం లేకుండా పోతోంది. మన నాగరికత, సంస్కృతి కూడా లేకుండా పోయే పరిస్థితి ఉంది. దీనిని నివారించాలి. దీనిమీద చర్చించి టెలివిజన్‌లోనూ, సినిమాలలోనూ పరభాష అనేది లేకుండా మన స్వభాషను కాపాడడం కొరకు చర్యలు తీసుకోవడానికి చర్చకు అనుమతించాల్సిందింగా తమను కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన పథకాలలో గత నాలుగు సంవత్సరాల నుంచి పదివేలమంది ఆర్.పిలు పనిచేస్తున్నారు. వీరికి నెలకు రు.1200 వేతనం చెల్లించాల్సి ఉండగా కేవలం రు.150 నుంచి రు.600 వరకు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇవి కూడా నెలల తరబడి చెల్లించడం లేదు. ఈ డబ్బులు కూడా 'సహభావన' గ్రూపుల నుండి వసూలు చేసి ఇస్తున్నారు. ఈ రు.1200 బకాయిలను వెంటనే ఇవ్వాలని, అదే విధంగా ప్రభుత్వమే ఈ రు.1200 ఇవ్వాలి తప్ప 'సహ భావన' గ్రూపుల దగ్గర వసూలు చేయడం సరియైనది కాదని కోరుతూ సుమారు పదివేల మంది మెప్మా కార్మికులు ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పెట్టి ఈ రోజు హైదరాబాద్‌కు వస్తున్నారు. వాళ్ళకి వచ్చేదే రు.1200 అంటే అందులో కూడా రు.150, రు.500, రు.600 భిక్షం వేసినట్లు వేస్తున్నారు. వాళ్ళందరి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వాళ్ళు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్ (కడప, అనంతపూర్, కర్నూలు )ః అధ్యక్షా, మన రాష్ట్రంలో డెబ్బై లక్షల మందికి పైగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ, అభయహస్తం పింఛన్లు వంటి సామాజిక పింఛన్లు తీసుకునేవారున్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు ఎనిమిది శాతం వీళ్ళు ఉన్నారు. కానీ వృద్ధులకు, వితంతువులకు రు.200, వికలాంగులకు, అభయ హస్తానికి రు.500 పింఛను ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచుతామని అంటోంది. రాష్ట్రం రు.200 ఇస్తే, కేంద్రం ఇంకొక రు.200 ఇస్తామని చెబుతోంది. కనుక ఆ విధంగా పెంచడానికి అవకాశం ఉన్నందున రు.200 నుండి రు.1000 దాకా ఈ సామాజిక పింఛన్‌ను పెంచాలని అనేక జిల్లాల నుండి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, అభయహస్తానికి సంబంధించినవాళ్ళు ఈ రోజు హైదరాబాద్‌కి వస్తున్నారు. కాబట్టి చాలామందికి సంబంధించిన ఈ అంశాన్ని చర్చకు తీసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, మీకు బ్రీచ్ ఆఫ్ ప్రివిలెజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో కొన్ని లోపాలు జరిగాయి. నియమాలకు విరుద్ధంగా సభలో ప్రవేశపెట్టడం జరిగిందని తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సభ గౌరవాన్ని, సభ్యుల తాలూకు గౌరవాన్ని రక్షించవలసిన బాధ్యత తమది కాబట్టి ఈ విషయం మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము. కాబట్టి రూల్ - 172 ప్రకారంగా దీనిని తెలుగుదేశం పార్టీ, సి.పి.ఐ, సి.పి.యం, టి.ఆర్.ఎస్, ప్రోగ్రెసివ్ డెమొక్రటివ్ ఫ్రంట్‌కు సంబంధించిన ఫ్లోర్ లీడర్స్ అంతా కలిసి తమరికి ప్రివిలెజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. గతంలో స్పీకర్‌కే అధికారాలు ఉండేవి. ఇదివరకు మౌలంకర్‌గారు బి.ఏ.సి తాలూకు ప్రాముఖ్యతను గుర్తించడం వల్ల శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ హయాములో బి.ఏ.సిని ప్రవేశపెట్టారు. బి.ఏ.సిలో చర్చ జరగకుండా, వ్యవసాయ బడ్జెట్‌ను

ప్రవేశపెడతామని ప్రభుత్వం ప్రతిపాదన చేయకుండా నేరుగా ఇక్కడికి రావడం జరిగింది. అదే విధంగా బడ్జెట్ పుస్తకంలో కూడా స్పీకర్ సర్, స్పీకర్ సర్ అని ఒక పదిసార్లు రాశారు. అంటే కౌన్సిల్ అనేది ఒకటి ఉందనీ, ఛైర్మన్ అనేవారు ఒకరున్నారనే జ్ఞానం కూడా వారు లేనటువంటి పరిస్థితికి రావడం చాలా విచారకరం. ఛైర్మన్/స్పీకర్ అని ఉన్నా కొంచెం గౌరవంగా ఉండేది. కానీ అది కూడా లేకుండా చేయడం జరిగింది. అందుకే మేము చాలా బాధపడుతున్నాము. అగ్రికల్చర్ బడ్జెట్ అని పెట్టారు. ఇక్కడికి వచ్చిన తరువాత తమరేమో పాలసీ మేటర్ అని చదివారు. ఇది రివైజ్డ్ అజెండా. తరువాత మంత్రిగారు చదివినపుడేమో యాక్షన్ ప్లాన్ అని చదివారు. అసలు ఇది బడ్జెట్టా? పాలసీ పేపరా లేదా యాక్షన్ ప్లానా? ఏదన్నదీ కూడా వివరంగా లేనటువంటి పరిస్థితి. కానీ అందులో విషయాలన్నీ కూడా బడ్జెట్‌లాగానే ఉన్నాయి. రైల్వే బడ్జెట్ అంటే అది ప్రత్యేక బడ్జెట్. ఇందులో ఆదాయం, వ్యయం అనేది లేదు. వ్యయం గురించి మాత్రమే ఉంది. ఒక పద్ధతి ప్రకారం ఆలోచించి పెట్టి ఉంటే బాగుండేది. ఒకవేళ బడ్జెట్ ప్రవేశ పెడదామన్నా ఇక్కడ మన రూల్స్ కూడా ఒప్పుకోవాలి కదా. మన రూల్స్‌లో బడ్జెట్‌ని ప్రవేశపెట్టడానికి మాత్రమే ఉంది. There is no provision to introduce another Budget as per the Rules. ఎప్పుడూ కూడా రూల్స్ కమిటీలో చర్చకు రానటువంటి పరిస్థితి ఉంది. ఆ విధంగా కూడా దీనిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందులో అసంబద్ధమైన సంగతులన్నీ కూడా తీసుకురావడం జరిగింది. బడ్జెట్టా? పాలసీ స్టేట్‌మెంటా అనే క్లారిటీ లేదు.

ఉ. 10.10

ఇటువంటి పరిస్థితులలో దీనిని contempt of the House క్రింద స్వీకరించి, తమరికి కూడా బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజెస్ అని నోటీసు ఇచ్చాము. సభ్యుల తాలూకు, గౌరవానికి భంగం కలిగే విధంగా అది ప్రవేశపెట్టబడింది కాబట్టి, దీనికి సంబంధించి చర్చించేందుకు లీవ్ గ్రాంట్ చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రశ్నోత్తరాల సమయం అయిపోయిన తరువాత ఈ అంశాన్ని చర్చకు తీసుకోవలసిందిగా తమరిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ( గుంటూరు వెస్ట్ )ః అధ్యక్షా, మాది రైతు ప్రభుత్వం. రైతు క్షేమం కోసం, సంక్షేమం కోసం నిరంతరం 2004వ సంవత్సరం నుంచి రైతు అవసరానికి, కష్టానికి ఈ ప్రభుత్వం నిలబడుతూ వచ్చింది. కానీ, దురదృష్టం ఏమిటంటే, ఈ బడ్జెట్‌ను రైతుకోసం ఒక ప్రత్యేక గుర్తింపును ఇవ్వాలని, రైతుకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని, రైతుకి ఈ ప్రభుత్వం తోడుంటుందని ....

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ఆయన మళ్ళీ మొదటి నుంచి చెప్పుకొస్తున్నారు, మాకు అది కాదు కావలసింది...

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ముందు నన్ను కంప్లీట్ చేయనివ్వండి. ఎల్.ఓ.పి. గారు మాట్లాడుతుంటే, మేము ఏమీ మాట్లాడలేదు.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, నేను ఎవర్నీ విమర్శించలేదు. మా ఆశయం, చిత్తశుద్ధి, తాపత్రయం అంతా కూడా రైతు క్షేమం కోసమే ఆలోచన చేశాము. కానీ, ఇందులో....

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, Let me complete it, ఏంటది, ఇది పెద్దల సభ సార్. I can't expect like this. మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు.

SRI M.V.S. SARMA: If you allow it, I can't admit it. I can't expect like this. Sir, you allow to give reply.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రతిపక్ష సభ్యులు అడిగినప్పుడు మంత్రిగారు సమాధానంచెపుతున్నారు కదా.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నోటీసు ఇచ్చినటువంటి ఫ్లోర్ లీడర్స్‌కి మాట్లాడడానికి ముందుగా అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ఎట్‌లీస్ట్ హౌస్‌కి ఒక గౌరవం ఉంది. It is not a question of farmers. We do not allow go on speaking like this. దానిని కాపాడండి. ఈ ఉపోద్ఘాతాలు వద్దు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మీకు అంతా ఉపోద్ఘాతంగానే ఉంటుంది. ఎందుకంటే, మీరంతా రైతు వ్యతిరేకులు కాబట్టి, రైతు గురించి ఏం మాట్లాడినా కూడా మీకు వ్యతిరేకంగానే కనపడుతుంది. అలాగే అనిపిస్తుంది. మేం రైతు గురించి మాట్లాడితే, రైతు అంటే మీకు తక్కువ పదం లాగా కనిపిస్తుంది. దీనికి మేం చేయగలిగింది ఏం ఉంది సార్. మీకు రైతు గురించి ఏం మాట్లాడినా తప్పుగానే ఉంటుంది. రైతుకు

ఏం చేద్దామన్నా తప్పుగానే కనపడుతుంది. ఎందుకంటే, మీరు ఎప్పుడూ రైతు గురించి ఆలోచించలేదు కాబట్టి. మేము నిరంతరం రైతు సంక్షేమం గురించి ఆలోచన చేశాము కాబట్టి, ఈ తాపత్రయంలో కొన్ని లెజిస్లేచర్ ప్రొసీజర్ లాప్సెస్ జరిగాయి. అది మా నోటీసుకు వచ్చిన తరువాత మీకు ఫైనాన్స్ మినిష్టరు గారు కూడా ఒక లెటర్ పంపించారు, దానికి మిమ్మల్ని కన్సిడర్ చేయమని అన్నారు. రివైజ్డ్ కూడా ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, దానిని కన్సిడరేషన్‌లోకి తీసుకుని, అదేవిధంగా, ఇందులో కొన్ని ప్రొసీజర్ లాప్సెస్ జరిగాయనే విషయంలో ప్రభుత్వం కూడా ఒప్పుకుంటుంది అధ్యక్షా, దానికి ఇబ్బంది ఏమీ లేదు. దానిగురించి ప్రొసీజర్ లాప్సెస్ తప్ప, అందులో మా చిత్తశుద్ధి, రైతుకు ఏమన్నా చేద్దామనే తాపత్రయం తప్ప మాకు వేరే ఉద్దేశం ఏమీ కాదు. దానిని సభ మంచి మనసుతో తీసుకోవాలని చెప్పి మీ ద్వారా నేను గౌరవ సభ్యులను, ఎల్.ఓ.పి. గారిని కోరుతున్నాను.

(అంతరాయం)

MR. CHAIRMAN : Just now, I have received. I will go through the entire matter and take a decision. That is why I have allowed the discussion on the subject. Now, I am taking up Question Hour.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్ దీనికి లీవ్ గ్రాంట్ చేయడానికి సభ్యుల తాలూకు అనుమతి తీసుకోవాలి. We are more than 10 Members and as per the rules.........

MR. CHAIRMAN : Certainly, rules are there and I will go through that and give a decision in the matter. I do not hide the matter.

**2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానాలు.**

**"మార్పు" కార్యక్రమం**

ప్రశ్న నెం. 6706(31)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ః

అ) మాతా, శిశువుల మరణాల రేటును తగ్గించేందుకు " మార్పు " కార్యక్రమాన్ని అమలు చేయడమవుతుందన్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ కార్యక్రమంలో చేపట్టే విధివిధానాలు, కార్యకలాపాల వివరాలు ఏమిటి ;

ఇ) గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రంలో మాతా, శిశు మరణాల రేటుకు సంబంధించిన గణాంక వివరాలతోపాటు పథకం అమలుపర్చేందుకు గుర్తించిన ప్రాంతాలు, సమకూర్చే నిధుల వివరాలేమిటి?

**గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు (డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి)**

అ) అవునండీ.

ఆ) హెచ్ ఎం అండ్ ఎఫ్ డబ్ల్యు, డబ్ల్యు డి అండ్ సి డబ్ల్యు, గ్రామీణాభివృద్ధి శాఖ, సంబంధిత ఇతర శాఖలు చేపట్టిన కార్యకలాపాలను సమీకృతం చేయడాన్ని "మార్పు' కార్యక్రమాన్ని ఉద్దేశించడమయింది. రాష్ట్ర స్థాయి, ప్రాంతీయ స్థాయి, జిల్లా స్థాయిలో కార్యక్రమాన్ని ప్రవేశపెట్టేందుకు వీలుగా, 24-09-2012 తేదీగల హెచ్ ఎం అండ్ ఎఫ్ డబ్ల్యు శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 249లో ప్రభుత్వం వివరాలను సర్క్యులేటు చేయడం జరిగింది. ఈ సంకల్పాన్ని ప్రచారం చేసేందుకు వర్క్‌షాపులను నిర్వహించడం జరిగింది.

ఇ) 20 కీలక ప్రమేయాలను గుర్తించడం జరిగింది. మాతా, శిశు మరణాలను తగ్గించేందుకు హెచ్‌ఎం&ఎఫ్‌ఎం, డబ్ల్యుడి&సిడబ్ల్యు, గ్రామీణాభివృద్ధి శాఖ, సంబంధిత ఇతర శాఖలు స్వతంత్రంగా చేపట్టిన కార్యకలాపాలలో ఈ మొత్తం కార్యక్రమాన్ని సమ్మిళితం చేయవలసి ఉన్నందున ఎలాంటి నిర్దిష్ట నిధులను సమకూర్చలేదు.

| సంవత్సరం (వనరు) | ఐఎంఆర్ (1000 సజీవ జననాలకు) | సంవత్సరం (వనరు) | ఎంఎంఆర్ (ఒక లక్ష సజీవ జననాలకు) |
|---|---|---|---|
| 2006 (ఎస్ఆర్ఎస్) | 56 | 2001-03 ఎస్ఆర్ఎస్ | 195 |
| 2007 (ఎస్ఆర్ఎస్) | 54 | 2001-06 ఎస్ఆర్ఎస్ | 154 |
| 2008 (ఎస్ఆర్ఎస్) | 52 | 2007-09 ఎస్ఆర్ఎస్ | 134 |
| 2009 (ఎస్ఆర్ఎస్) | 49 | | |
| 2010 (ఎస్ఆర్ఎస్) | | | |
| 2011 (ఎస్ఆర్ఎస్) | | | |

అధ్యక్షా, ఇది కేవలం సమన్వయం చేసేందుకే. ఇందులో మూడు శాఖలు అనగా మహిళా, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, ఆరోగ్య కుటుంబసంక్షేమ శాఖలను సమన్వయం చేసి, మిగిలిన సంబంధిత శాఖలు అన్నింటిలో కూడా ఈ కార్యక్రమం ముఖ్యంగా మాతా శిశు మరణాలను తగ్గించేందుకు ఉద్దేశించబడిన కార్యక్రమం ఇది. ఇది 2006లో 1,000 సజీవ జననాలకు 56 మరణాలు ఉంటే, ఇప్పుడు 2011లో 43కు వచ్చింది. అలాగే ఎంఎంఆర్ కూడా ఒక లక్ష సజీవ జననాలకు 195 నుండి 134 కు వచ్చింది. గణనీయంగా తగ్గిన మాట వాస్తవం. వీటిని ఇంకా గణనీయంగా తగ్గించాలనే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. అందులో భాగంగానే ఈ మార్పు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ ): అధ్యక్షా, మాతా, శిశు మరణాలను తగ్గించడం కోసం ఒక సదుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది. అయితే, స్త్రీలు గర్భిణీలుగా ఉన్నప్పుడు వారికి సరైన పోషకాహారం లభించకపోవడం, పిల్లలు పుట్టినతరువాత వారికి సరైన పోషకాహారం లేకపోవడం వల్ల, శిశు మరణాలు సంభవించడం, ఈ రకమైనటువంటి నేపథ్యంలో ఒక సమన్వయ పరచేటటువంటి కార్యక్రమంగా ఈ "మార్పు"ను ఏర్పాటు చేయడం ముదావహం అయినప్పటికీ కూడా మంత్రిగారు చెప్పిన సమాధానంలో మూడు శాఖలను కలిపి ఒక కన్వర్షన్స్ కావాలనే మాటను చెప్పారో, ఈ కన్వర్షన్స్ విషయంలో దీనికి సంబంధించి సరైన విధి, విధానాలు లేకపోతే, లేకపోతే దీనికి నిధులను సమకూర్చకపోతే, మనం చాలా సందర్భాలలో కన్వర్షన్స్ అని పెద్దఎత్తున చెపుతున్నప్పటికీ కూడా క్షేత్రస్థాయిలో వెళ్ళేటప్పటికీ ఈ కన్వర్షన్స్ అనేది సరిగ్గా జరగడం లేదనేది ప్రస్తుతం జరుగుతున్నటువంటి వాస్తవం. ఈ కన్వర్షన్స్ సరిగ్గా జరగనప్పుడు చాలా సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ మార్పులే నిజమైన

మార్పులను ఎలా తీసుకురాగలగుతామనేది తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. దీనికి నిధులను ఏర్పాటు చేయడం, ఎందుకంటే, ఇందులో మాతా శిశుమరణాలను తగ్గించడానికి అవసరమయ్యే పోషకాహారాన్ని అందించాలనేటటువంటి మాట ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా ఉన్నప్పటికీ కూడా, ఏ రకంగా ఈ కార్యక్రమం ద్వారా క్రొత్త మార్పును తీసుకురావడానికి మనం ప్రయత్నిస్తామనే విషయాన్ని సమగ్రంగా తెలియజేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికీ కేరళ రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమం బాగా అమలవుతుందనే మాట కూడా వినిపిస్తోంది. అయితే, ఈ శిశు మరణాలను, మాతా మరణాలను తగ్గించేటటువంటి కార్యక్రమంలో ఈ కన్వర్షన్స్‌ను మనం ఎంత ఎఫెక్టివ్‌గా ముందుకు తీసుకువెళ్ళగలుగుతామనే దానిమీద వివరణ కావాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి : అధ్యక్షా, ఇది నిధులు సమన్వయం చేసే శాఖ కాబట్టి, ఏ శాఖకు ఆ శాఖకు నిధులు ఉన్నాయి. అంగన్‌వాడీకి ఆహార నిధులు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. అలాగే, గ్రామీణాభివృద్ధికి కూడా నిధులు ఇవ్వబడుతున్నాయి. అధ్యక్షా, ప్రస్తుతం ఈ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం. ఇందులో సుమారు 20 ఇంటర్వెన్షన్స్ ఉన్నాయి. అంటే, ఎర్లీ రిజిస్ట్రేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ దగ్గర నుంచి కన్‌ఫర్మ్ చేసి, తరువాత రిజిస్ట్రేషన్ చేసి, ఇది ఒక చక్కటి మదర్ అండ్ చైల్డ్ పుటప్ కార్డును హాస్పిటల్‌కు వచ్చినప్పుడు ఆ మహిళకు ఇస్తాము.

(సభలో కార్డును చూపించారు)

ఈ మధ్యనే ప్రభుత్వం అమృతహస్తం అనే పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అలాగే ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఐరిస్ ప్రెగ్నెన్సీలు అందులో ఇంకా ఇతర కార్యక్రమాల నిధులకు సంబంధించి వివిధ శాఖల మధ్య రూరల్ డెవలప్‌మెంట్ నిధులు, మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించిన రకరకాల నిధులు ఉన్నాయి. ఈ నిధులను సమన్వయం చేసే బాధ్యత తీసుకుని, సమన్వయం చేస్తూ, ఆ 'మార్పు' కార్యక్రమం ద్వారా ఈ ఆశించిన ప్రగతిని సాధించాలనే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోంది. ఈ ప్రయత్నం ద్వారా చక్కటి ఫలితాలు సాధిస్తామనే నమ్మకం మాకు ఉంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, వివిధ శాఖలను సమన్వయ పరచే దానిలో మాకు ఏ రకమైన ఇబ్బందీ లేదు. అయితే, వివిధ శాఖల నుంచి నిధులను సేకరించి ఒక కామన్ నిధిని ఏర్పాటు చేసి, దాని ద్వారా ఈ నిధులను ఖర్చుపెట్టినట్లయితేనే సరైనటువంటి ఫలితాలు వస్తాయి. లేకపోతే, ఎవరూ కూడా వాళ్ళ శాఖలో ఉందని వారు, వీళ్ళ శాఖలో ఉందని వీరూ వదిలేస్తే ఎలా? అంతేగాకుండా, ఇప్పుడు క్షేత్రస్థాయిలో అవగాహనా కార్యక్రమం అన్నారు. ఈ అవగాహనా కార్యక్రమాలకు ఎవరు డబ్బులు ఖర్చుపెట్టాలి? అంతేగాకుండా, గర్భవతులకు ఇచ్చే కార్డులకు

సంబంధించిన డబ్బులు ఎవరు ఖర్చు పెట్టాలి. ఈ విషయాలు వచ్చేసరికి ప్రాక్టికల్‌గా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది కనుక మా ఉద్దేశ్యం ఏమిటంటే, ఈ మొత్తం నిధులను సేకరించి ఒక కామన్ నిధిని ఏర్పాటు చేసి, ఆ నిధి ద్వారా ఈ కార్యక్రమానికి డబ్బులు కేటాయించి ఖర్చు పెడితే, సరైనటువంటి ఫలితాలు వస్తాయనేది నా నమ్మకం. దాని ప్రకారం చేస్తే బాగుంటుంది. ఏ మంచి ఉద్దేశ్యంతో మీరు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారో, దానిని కొనసాగించాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

***ఉ.10.20***

డాక్టర్ ఎం.గేయానంద్ ః అధ్యక్షా!

MR CHAIRMAN: I am not allowing. I am allowing only two/three supplementaries for each question. That is the system in Parliament also.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః అధ్యక్షా!

మిస్టర్ ఛైర్మన్ ః కూర్చోండి చంద్రశేఖర్ గారూ,

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి (స్థానికసంస్థలు) ః అధ్యక్షా! ఈ కార్యక్రమంలో ఉన్నటువంటి విధివిధానాలలో కొన్ని లోపాలు ఉన్నాయి. వాటి గురించి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. ఎందుకంటే, వారికి అందవలసిన పోషక పదార్థాలు అందకుండా ఉంటున్నాయి. కాబట్టి, ఏమైనా ఐరిష్ కార్డు లాంటిది పెట్టి, వాళ్ళ ఐడెంటిఫికేషన్‌తోపాటూ చేపట్టే విధానం ఏమైనా ఉందా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః సార్, ఈ రోజు మన పరిస్థితి తమిళనాడు కంటే ...

మిస్టర్ ఛైర్మన్ ః మీరు నేరుగా సప్లిమెంటరీ క్వశ్చన్‌కు వెళ్ళండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః సార్, మాతా,శిశు మరణాల విషయంలో ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, దాని ఆచరణలో, అమలు చేసేటువంటి యంత్రాంగంలో సరైన విధివిధానాలు పాటించనందున, అంగన్‌వాడీ ఆశా కార్యకర్తల యొక్క సమస్యలు పరిష్కారం చేయలేకపోయినందువల్ల, ఈ అత్యంత ప్రధానమైన మౌలికమైన విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిపోతున్నటువంటి సందర్భంలో, వారికి సంబంధించినటువంటి సమస్యలను పరిష్కరిస్తూ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకంటే మన రాష్ట్రం ముందుకు తీసుకువెళ్ళడానికి, గౌరవ మంత్రిగారు చిత్తశుద్ధితో కూడిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్ ః సార్, మాతా,శిశుమరణాల రేటు దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే చాలా ఎక్కువగా ఉందని, ఈ విషయంలో మన రాష్ట్రం అధమ స్థానంలో వుందని నివేదికలో ఉంది. అది నిజమా కాదా? మాతా,శిశు మరణాలను తగ్గించడానికి 20 కీలక ప్రమేయాలను గుర్తించడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. అయితే ఇక్కడ కీలక మైన అంశం ఏమిటంటే..

మిస్టర్ ఛైర్మన్ ః కూర్చోండి.

డాక్టర్ ఎం.గేయానంద్ ః సార్, ఒక్క నిమిషం. 24 గంటలూ పనిచేసే పి.హెచ్.సిలు బలోపేతం కాకుండా మాతాశిశు మరణాలను తగ్గించడం వీలు కాదు. 24/7 పి.హెచ్.సిలను బలోపేతం చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పవససిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎల్.రవీంద్రారెడ్డి ః అధ్యక్షా, ఈ కార్యక్రమాన్ని అమలు జరుపడానికి మాకు ఎక్కడా నిధుల కొరత లేదు. మా శాఖలో లేదు, Women & Child Welfare శాఖలో లేదు, గ్రామీణాభివృద్ధి శాఖలో లేదు. NRHM సఫీషియెంట్ నిధులను ఇస్తోంది. మాతా,శిశు మరణాలను తగ్గించేందుకు నిధుల కొరత లేదు. నిధులకు కొరత లేదు కానీ డిపార్టుమెంట్లలో సమన్వయం లేదు. అందుకనే ఈ జి.ఓని విడుదల చేయడం జరిగింది. ఇందులో 20 పాయింట్లు చాలా చక్కని పాయింట్లు. Early detection నుంచి post natal check up వరకు ఉంది. దానికీ నిధుల కొరత లేదు. 2012వ సంవత్సరంలో జి.ఓని విడుదల చేశాము. అప్పటినుంచి సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నాము. కానీ ఆ సమీక్షలు నిర్వహించడానికి కూడా నిధులు లేవని గౌరవ సభ్యులు అన్నారు. కానీ నిధులకు ఎక్కడా కొరత లేదు. గౌరవ సభ్యులు IMR, MMR కార్యక్రమాలలో మన రాష్ట్రం అధమ స్థానంలో వుందని దారుణంగా రిమార్కులు చేశారు. అది కరెక్టు కాదు. సదరన్ స్టేట్స్‌లో ...

డాక్టర్ ఎం.గేయానంద్ ః నేను ఛాలెంజ్ చేస్తున్నాను సార్. దక్షిణ భారతదేశంలో మన రాష్ట్రం అధమ స్థానంలో ఉంది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి ః అధ్యక్షా, గేయానంద్‌గారు ఒక డాక్టరు...

డాక్టర్ ఎం.గేయానంద్ ః కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సర్వేలో ఇది ఉంది.

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి : సార్. సదరన్ స్టేట్స్‌లో మన రాష్ట్రం ఐ.ఎం.ఆర్‌లో నాలుగవ స్థానంలో, ఎం.ఎం.ఆర్‌లో రెండవ స్థానంలో ఉంది. Please kindly verify. I will send you a copy of the survey report made by the Government Of India. ఈ కార్యక్రమాన్ని ఇంకా బాగా చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. మేము చాలా కార్యక్రమాలను చేస్తున్నాము.

డాక్టర్ ఎం.గేయానంద్ : సార్, 24/7 పి.హెచ్.సిలను బలోపేతం చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి : సార్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఏరియా ఆసుపత్రులను బలోపేతం చేయడానికే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే ఇటీవల కాలంలో సుమారు 1000 మంది డాక్టర్లను ఉద్యోగాలలో నియమించడం జరిగింది. ప్రతి పి.హెచ్.సిలో కూడా మాతా,శిశు మరణాలను తగ్గించడానికి ఒక వార్మర్, ఒక ఇంక్యుబేటర్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. వచ్చే సంవత్సరానికల్లా ఐ.ఎం.ఆర్, ఎం.ఎం.ఆర్‌లను తగ్గించే ప్రయత్నం చేస్తాము.

10.30 a.m

డాక్టర్ యం.గేయానంద్ : 24/7 పిహెచ్‌సిలు గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఉన్నాయి. వీటిని బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: గేయానంద్ గారూ, ఎప్పుడైనా మీరు రూల్స్ చదివారా? You are elected from Graduates Constituency. Why do you get warning from me? విషయం మీ నోటీసుకు వచ్చినపుడు did you write a letter to the Minister ? ఎప్పుడైనా లెటర్ రాశారా మంత్రిగారికి? I allowed three supplementary questions out of the way. I agree with you if It has been a regular debate. Come with a motion for Short Discussion. మీదృష్టికి వచ్చిన విషయం మీద ఎప్పుడైనా పాయింటవుట్ చేస్తూ మినిష్టర్ గారికి లెటర్ రాశారా? ఒక్క క్వశ్చన్ పూర్తి చేయడానికి అర్ధ గంట సమయం పట్టింది. Time is precious. నేను ఫైనాన్స్ మినిష్టర్‌గారిని చూసినపుడు ఇలా (ముకుళిత హస్తాలతో దండం పెట్టినట్లు) అన్నారు. దండంతో సరి అయ్యవారి తప్పు . అన్నింటికీ అదే సమాధానం . వీరభద్రరావుగారూ, ఫైనాన్స్ మినిష్టర్ గారు దండం పెట్టారు. అయ్యవారి తప్పు దండంతో సరి . శ్రీధర్ బాబు గారే చెప్పాలి దీని మీద. (గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పందిస్తూ – తాను కూడా ఛైర్మన్ గారికి అదే విధంగా దండం పెట్టారు) . మీరిద్దరూ ఒప్పుకుంటే విషయం సెటిల్ అవుతుంది. నాకు సిగ్నల్ అందింది.

(సభలో నవ్వులు)

ప్రశ్న నెం . 6796(32) సర్వశ్రీ చుక్కా రామయ్య, బాలసుబ్రహ్మణ్యం విటపు .. ఎంఎల్‌సి లు

గౌరవనీయులైన మాధ్యమిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 1991-95 మధ్య నియమితులైన డియస్‌సి 1989లోని ప్రత్యేక టీచర్ల సర్వీసులను ఉపేక్షిస్తూ, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్లు, పింఛన్‌ను లెక్కించడం కోసం 1984-90 మధ్యలో నియమితులైన ప్రత్యేక టీచర్ల సర్వీసును, 1996 తర్వాత నియమితులైన డియస్‌సి 1989లోని ప్రత్యేక టీచర్ల సర్వీసును పరిగణన లోకి తీసుకుంటున్నారన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే అందుకు గల కారణాలేమిటి? ఈ తేడాను ఎప్పటిలోగా పరిష్కరించడమవుతుంది?

మాధ్యమిక విద్యాశాఖ మంత్రి(శ్రీ కె. పార్థసారధి)

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చుక్కా రామయ్య ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) అః అధ్యక్షా, సమస్య మీదృష్టికి తీసుకొస్తే , ఇంత క్యాజువల్‌గా - అవునండీ, కాదండీ అని మంత్రిగారు సమాధానం చెబితే, మేము దాన్ని అర్థం చేసుకోలేకపోతున్నామా లేక ఇలాంటి సమాధానాలు రావడం మా దురదృష్టమా? ఒకే డియస్సీలో 1990 కంటె ముందు ఇచ్చారు, 1995-96 తర్వాత ఇచ్చారు. ఒకటే డియస్సీలో ఉండే విభాగానికి ఎందుకు ఇవ్వలేదంటే - ఆలోచిస్తున్నామని ఒక ప్రొసీడింగ్స్ ఇస్తారు, ఇక్కడేమో లేదని అంటున్నారు. గవర్నమెంటు అన్నది అసలు పని చేస్తోందా లేక మా క్వశ్చన్స్‌ను క్యాజువల్‌గా తీసుకుంటున్నారా అనే అనుమానం వస్తోంది. దయచేసి మమ్మొలను ఇంతగా అవమానపరచకండని మంత్రిగారిని ప్రార్థిస్తున్నాం .

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) ః అధ్యక్షా, 17వేల మంది స్పెషల్ టీచర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎపాయింట్ చేసింది. 1983-86లో ఎపాయింట్ చేసిన వారికి జీ.ఓ. నెం .119 ప్రకారంగా ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీముకు సర్వీసును లెక్కించారు. 1986-90 మధ్యలో

ఎపాయింట్ చేసిన వారికి 1990లో ఇచ్చారు. చిన్న పొరపాటు జరిగింది. దాన్ని సవరించుకుంటే సరిపోతుంది. జీ.ఓ. నెం.25 ప్రకారం 1996 తర్వాతి వాళ్లకు కూడా ఇచ్చారు. 1989 డియస్సీకి సంబంధించి 1991-95 మధ్య నియమితులైన స్పెషల్ టీచర్ను సుమారు వెయ్యి మంది వున్నారు. మా లెక్క అయితే 856. మీరు (మంత్రి) ఇన్‌ఛార్జ్ మినిష్టర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లాలో అన్ని జిల్లాల్లో కంటే ఎక్కువగా ఉన్నారు వీళ్లు . నా దగ్గర 116 మంది లిస్టు ఉంది. నెల్లూరు జిల్లాలో ఉన్నారు, ఖమ్మం జిల్లాలో ఉన్నారు, మీ కృష్ణా జిల్లాలో కూడా ఉన్నారు. ఇలాంటి వాళ్లుంటే – మేము చూస్తాం అనే మాట చెబితే పోయేదానికి ఎందుకు ఇలాంటి లిఖిత పూర్వక సమాధానాలు ఇస్తారు? ఇది చాలా బాధాకరమైన విషయం . దీని మీద జాక్టో గానీ, ఉపాధ్యాయ సంఘాలు గానీ ఒక వందసార్లు ప్రభుత్వానికి రెప్రజెంట్ చేసి ఉంటాయి. చర్చ జరిగే ఉంటుంది. ఇప్పటికైనా మంత్రిగారు ఈ ప్రశ్నకు యిక్కడ ఇచ్చిన సమాధానాన్ని ఉపసంహరించుకోమనండి. మిగతా వాళ్లతో సమానంగా వాళ్లను కూడా ట్రీట్ చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వమనండి. సమస్య సులభంగా సమసిపోతుంది.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః అధ్యక్షా, 1994 తర్వాత ఎపాయింట్ అయిన ఉపాధ్యాయులకు అప్రెంటిస్‌షిప్ పీరియడ్ క్రింద ఎపాయింట్ చేస్తే రెండు సంవత్సరాలకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చారు. 1994 కన్నా ముందు స్పెషల్ టీచర్స్‌గా ఎపాయింట్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వకపోవడానికి గల కారణమేమిటి? దీని మీద వివరణ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః అధ్యక్షా, ఈ కొద్ది మందికి ఇవ్వలేదో వారికి కూడా తెలుసు . కోర్టు నుండి లేటుగా ఆర్డర్స్ తెచ్చుకుని డ్యూటీలో జాయిన్ అయ్యారు . ప్రభుత్వం దాన్ని పరిశీలించి ఫైనాన్స్ మరియు లా డిపార్టుమెంట్ల concurrence తో ఆర్డర్స్ ఇచ్చింది. ఇతర డియస్సీ అభ్యర్థులకు మాదిరిగా వీళ్లకు కూడా ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు స్కేలు ఇవ్వాలి. కేవలం నెలకు రూ.1200, రూ.1500 లకు ఒప్పుకుని టీచర్ ఉద్యోగానికి ఎందుకు వస్తున్నారు? రెండేళ్లు కష్టపడితే రెగ్యులర్ జీతం వస్తుంది, తర్వాత పెన్షన్ వస్తుందనే ఉద్దేశ్యంతో తక్కువ జీతమైనా సరే టీచర్ ఉద్యోగంలో జాయిన్ కావడానికి వస్తున్నారు. 2003 తర్వాత తక్కువ జీతానికి ఎవరైతే అప్రెంటిషిప్‌కు ఒప్పుకుని జాయిన్ అయ్యారో వాళ్లకు పూర్తి స్థాయిలో పాత పెన్షన్ ఇవ్వకపోవడానికి కారణమేమిటి? వివక్షత చూపించడానికి కారణమేమిటి? వీళ్లకు పాత పెన్షన్ స్కీమును వర్తింపజేసే విధానం ఉందా లేదా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. పార్థసారధి ( పెనమలూరు ) ః అధ్యక్షా, 1983 నుంచి వివిధ దశలలో వివిధ సమయాలలో దాదాపు 40వేల మంది స్పెషల్ టీచర్స్, స్పెషల్ ల్యాంగ్వేజీ పండిట్స్‌ను తీసుకున్నాం .

వాళ్లకు ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వమని, టెంపొరరీగా తీసుకుంటున్నామని చెబుతూ చాలా స్పష్టంగా ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగింది. తర్వాత వీళ్లందరినీ కూడా అబ్జార్బ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుని, ఆ 40వేల మందిని అబ్జార్బ్ చేశాం . డియస్సీలో తమకు అవకాశం రాలేదని కొంతమంది 1989లో కోర్టుకెళ్లారు. అటువంటి వాళ్లలో 912 మందిని రెగ్యులర్ టీచర్స్ గా అబ్జార్బ్ చేసుకున్నాం . వారిలో 681 మందికి ఈ ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు స్కీము ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిందేమంటే – 1991-95 మధ్యలో ఎపాయింట్ అయిన వారందరికీ ఇవ్వాలని అన్నారు. 1991-95 మధ్యలో అటువంటి వాళ్లెవ్వరినీ రిక్రూట్ చేసుకోలేదు కాబట్టి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని సమాధానం చెప్పడం జరిగింది. అలాంటి వాళ్లు వెయ్యి మంది ఉన్నారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. దీని మీద ఎంక్వైరీ చేస్తే, ఎక్కడా ఏ జిల్లాలో కూడా అటువంటి వాళ్లు ఉన్నారనే సమాచారం డిఇఓల నుంచి లేదు. 1989 కి ముందు టీచర్స్ రిక్రూట్‌మెంటు జిల్లాపరిషత్‌లే చేయడం జరిగేది. తర్వాత టైములో ప్రభుత్వం రిక్రూట్‌మెంటు చేసుకోవడం మొదలు పెట్టింది. ఒకవేళ డిపార్టుమెంటు – డిపార్టుమెంటు ఛేంజ్ అయినపుడు ఏదైనా ఇన్ఫర్మేషన్ పాస్ ఆన్ చేయడంలో తప్పు జరిగిందేమో చూడాలి. వెయ్యి మంది వున్నారని గౌరవ సభ్యులు చెబుతున్నారు గానీ మాదగ్గర అటువంటి లెక్కలేమీ లేవు. ఆ వెయ్యి మందికి ఇవ్వడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. డిఇఓ లను తెలుసుకుంటే, అటువంటి అప్లికేషన్స్ కూడా ఏమీ లేవని చెప్పారు. అటువంటి వాళ్లు ఎవరైనా ఉంటే డిఇఓ లకు అప్లై చేసుకోమని చెప్పండి . మిగతా వాళ్లకు ఏవిధంగానైతే బెనిఫిట్స్ ఎక్స్‌టెండ్ చేశామో అదే విధంగా వీళ్లకు కూడా ఇస్తాం .

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, మినిష్టర్ గారికి థ్యాంక్స్ .

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, ఒప్పుకున్నందుకు వారికి కృతజ్ఞతలు . కానీ మనుష్యులు లేరని అంటున్నారు, డిఇఓలు సమాచారం ఇవ్వకపోతే మేము ఆ లిస్టు మీకిస్తాం . లిస్టు మాదగ్గర ఉంది. కావాలంటే ఇప్పుడే (తన దగ్గర వున్న జాబితాను చూపిస్తూ) ఇస్తాం . దీన్ని వెరిఫై చేసుకోండి. ఇద్దరు ఎమ్మెల్సీలు సమస్యను మీముందుకు తీసుకొస్తే, దానికి ఏవైనా ఆధారాలున్నాయా లేవా అని పరిశీలించడానికి బదులు మీరు కేవలం అధికారులు ఇచ్చిన సమాచారాన్ని తీసుకొచ్చి ఇక్కడ చదివితే, ఇది మాకు అవమానం కాదా? అని అడుగుతున్నాను. దయచేసి ఇలాంటి సమాధానం ఎప్పుడూ ఇవ్వకండని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. పార్థసారథిః అధ్యక్షా, మాకు శాసన మండలి సభ్యులంటే చాలా గౌరవం . మరీ ముఖ్యంగా విద్యాశాఖా మంత్రి గారికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలంటే ప్రత్యేక గౌరవం ఉంటుంది. గౌరవం లేదని అనడం తప్పు . వాళ్లు వేసిన ప్రశ్నకు ఏ మంత్రి అయినా సరే అధికారుల నుంచి సమాచారం తెప్పించుకుని చెబుతారే తప్ప, మీరు ప్రశ్న వేశారు కాబట్టి దాన్ని చులకనగా చూడడమో, తక్కువ

చేయడమో జరగదు. మీరు వేసిన ప్రశ్నకు సమాచారం ఎక్కడి నుంచి తీసుకోవాలి? మీరు వేసిన ప్రశ్న కరెక్ట్ అనే ఉద్దేశ్యంతో మేము డిఇఓ లను అడిగాం . ప్రస్తుత రికార్డు ప్రకారం మాదగ్గర అటువంటి వాళ్లు లేరని డిఇఓలు చెప్పారు. అయినా సరే ఎంక్వైరీ చేస్తామంటున్నాం . మీరు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు కాబట్టి మీదగ్గర ఆ సమాచారం ఉండవచ్చు. మీరు ఆ సమాచారం ఇస్తే వెరిఫై చేసి తప్పకుండా న్యాయం చేస్తాం . 40వేల మందికి ఇచ్చినపుడు ఒక వెయ్యి మందికి ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎటువంటి భేషజాలు, వివక్షత ఉండనక్కర్లేదు.

ఉ.10.40 & 10.50

అధ్యక్షా, మేము తప్పకుండా ఇస్తాం. 1989 వ సంవత్సరానికి ముందు ఉపాధ్యాయుల నియామకాన్ని జిల్లా పరిషత్తులు చేశాయి. వాళ్లు సమాచారాన్ని పంపించేటప్పుడు ఏదైనా తప్పిదం జరిగి ఉంటే దానిని సరిదిద్దడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు తమ దగ్గర ఏదో లిస్ట్ ఉందని చెబుతున్నారు కాబట్టి దానిని ప్రభుత్వానికి అందజేయాలని కోరుతున్నాను. దానిని పరిశీలించి వాళ్లకు అన్యాయం జరిగితే తప్పకుండా న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, తప్పుడు సమాచారాన్ని ఇచ్చిన జిల్లా విద్యా శాఖాధికారులపై ఎటువంటి చర్యలను తీసుకుంటారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. నేను ఇన్‌ఛార్జ్‌గా ఉన్న చిత్తూరు జిల్లాకు సంబంధించి అటువంటి వారు 116 మంది ఉన్నారని రాత్రి 10 గంటలకు ఫోన్ చేసి తెలియజేశారు.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి ః అధ్యక్షా, స్పెషల్ టీచర్లకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంను వర్తింప చేస్తూ జీఓను జారీ చేసినందుకు చాలా సంతోషం. కాని, నేను అడిగిన సప్లమెంటరీకి సంబంధించి జవాబు రాలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః జనార్ధన్ రెడ్డి గారూ.. లిస్ట్ ఇస్తే దానిని పరిశీలించి న్యాయం చేస్తామంటున్నారు కదా.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి ః అధ్యక్షా, లిస్ట్‌కు, నేను అడిగిన సప్లమెంటరీకి సంబంధం లేదు.

MR. CHAIRMAN : Next Question No.3

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి (కళ్యాణదుర్గం ) ః అధ్యక్షా, 3, 4 ప్రశ్నలు (6731 మరియు 6813) ఒకే విధంగా ఉన్నాయి కాబట్టి ఒకే విధమైన సమాధానం కాబట్టి సభ్యులకు అభ్యంతరం లేకపోతే, మీరు అనుమతిస్తే రెండింటికి కలిపి సమాధానం చెబుతాను. రిపిటిషన్ లేకుండా ఉంటుంది కాబట్టి అనుమతించాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః మూడు, నాలుగు ప్రశ్నలను కలుపుకుంటారా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః సార్, అవును. మీకూ, సభ్యులకు అభ్యంతరం లేకపోతే.

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, నాకేమి అభ్యంతరం లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః (రెవెన్యూ మంత్రిని ఉద్దేశించి) ప్రశ్నలు అడిగిన సభ్యులు వేరు, వేరుగా ఉన్నారు కాబట్టి దేనికి దానికి సపరేట్‌గానే జవాబు చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః అలాగే సార్.

ప్రశ్న నెం. 6813

శ్రీ మహ్మద్ జాని, ఎం.ఎల్.సీ.,

గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయజేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ఇటీవలి కాలంలో కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వాన కారణంగా భారీగా పంట నష్టం సంభవించి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో బాధిత రైతులకు కల్పించిన సహాయ, పునరావాస చర్యలు ఏమిటి?

రెవిన్యు శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి) ః

అ) అవునండీ.

ఆ) ప్రమాణాల ప్రకారం రైతులకు అవసరమైన అన్ని సహాయ చర్యలను అందించడమవుతుంది.

శ్రీ మహ్మద్ జాని ( అసెంబ్లీ): అధ్యక్షా, మంత్రి గారి జవాబులో ప్రమాణాల ప్రకారం రైతులకు అవసరమైన అన్ని సహాయ చర్యలను అందించడమవుతుందని తెలిపారు. కాని, నేను రైతులకు ఏమి రిలీఫ్ ఇచ్చారని అడిగాను. ఇచ్చిన నష్ట పరిహారం ఏ రూపంలో అంటే డబ్బులు ఇచ్చారా? లేక ఇంకా ఏదైనా రూపంలో ఇచ్చారా? అని అడిగాను. ఎకరం లెక్క ఇచ్చారా లేక హెక్టార్ల లెక్క ఇచ్చారా అనే వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, 2013, ఫిబ్రవరి 15,16,17 వ తేదీలలో రాష్ట్రంలోని 15 జిల్లాలలో కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వాన కారణంగా 13 జిల్లాలలో అక్కడక్కడ పంట దెబ్బ తింది. 71,544 మంది రైతులకు సంబంధించిన పొలాల్లో 34,301.73 హెక్టార్లలో పంట దెబ్బ తింది. పెంచిన ఇన్‌పుట్ సబ్సిడీ ప్రకారం వరికి హెక్టారుకు రూ.10,000లు ఇవ్వడం జరుగుతోంది. దీని ప్రకారం రూ.26,43,22,000లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వవలసి ఉంది. దీనికి సంబంధించిన ప్రక్రియ జరుగుతోంది. మొక్కజొన్న 18,660 హెక్టార్లలో, వరి 2,866 హెక్టార్లలో పంట దెబ్బ తింది. దాదాపు 17 రకాల ఇతర పంటలు దెబ్బతిన్నాయి. పంట దెబ్బతిన్న రైతులందరికీ పెంచిన ఇన్‌పుట్ సబ్సిడీ ప్రకారం త్వరలో చెల్లించడం జరుగుతుంది.

ప్రశ్న నెం.6731

సర్వశ్రీ జల్లి విల్సన్, పి.జె. చంద్రశేఖర రావు, ఎం.ఎల్.సీలు

గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రభుత్వం చెల్లించిన నష్టపరిహారం వివరాలతోపాటు నీలం తుఫాన్ వల్ల నష్టపోయిన పంట విస్తీర్ణం, పశు, ఆస్తి నష్టం వివరాలను సభాసమక్షంలో ఉంచగలరా?

ఆ) భవిష్యత్తులో వరదల వల్ల నష్టాన్ని నివారించడానికి ప్రభుత్వం తీసుకొంటున్న శాశ్వత చర్యల వివరాలు ఏమిటి?

రెవిన్యు శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి) ః

అ) నీలం తుఫాను వల్ల 434829.69 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 32111.86 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. 474 పాడి పశువులు, 1036 గొర్రెలు, మేకలు, 28 ఎడ్లు, 108 లేగదూడలు, 98757 కోళ్లు చనిపోవడం జరిగింది. నీలం తుఫాను వల్ల జరిగిన మొత్తం ఆస్తి నష్టం రూ.3560.32కోట్లు. నష్ట పరిహారం చెల్లింపుపై సవివరమైన వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఆ) లేదండీ. ఈ విషయం సంబంధిత మౌలిక సదుపాయాలను కల్పించే శాఖలయిన సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఉంది.

-2-

**శాసన పరిషత్తు సభ్యులు శ్రీ జల్లి విల్సన్, శ్రీ పి.జె. చంద్రశేఖర రావు మొదలైన వారు అడిగిన శాసన పరిషత్తు ప్రశ్న నెం. 6731 లోని (ఎ) ఖండానికి సవివరమైన వివరణ.**

**ప్రభుత్వం చెల్లించిన నష్ట పరిహారం వివరాలు.**

* నీలం తుఫాను వల్ల మరణించిన వారికి సంబంధించిన కేసులకు రూ. 2.00 లక్షల ఎక్స్‌గ్రేషియాను (ఎస్‌డిఆర్‌ఎఫ్ క్రింద రూ. 1.5 లక్షలు+ అర్హులయిన చోట అపద్బంధు క్రింద రూ. 50,000/- లు) మంజూరు చేయడమయింది.

* గృహాలు దెబ్బతిన్న కేసులలో పూర్తిగా దెబ్బతిన్న పక్కా గృహాలకు రూ.35,000/- లు, పూర్తిగా దెబ్బతిన్న కచ్చా గృహాలకు రూ. 15,000/-లు తీవ్రంగా దెబ్బతిన్న పక్కా, గృహాలకు రూ.6,3000/-లు, తీవ్రంగా దెబ్బతిన్న కచ్చా గృహాలకు రూ.3200/-లు, పాక్షికంగా దెబ్బతిన్న పక్కా, కచ్చా గృహాలకు రూ. 1900/-లు, గుడిసెలకు రూ. 2,500/-లు చొప్పున ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడమయింది.

* గృహాలు జలమయం అయిన కేసులలో దుస్తుల నిమిత్తం రూ.1500/-లు, వంట పాత్రలు/ గృహస్తు సామాగ్రి నిమిత్తం రూ.1500/-ల చొప్పున మంజూరు చేయడమయింది.

* తుఫాను సమయంలో మరమగ్గాలు ముంపునకు గురికావడం వల్ల జీవనోపాధులను కోల్పోయిన నేతకారులతో పాటుగా నీలం తుఫాను 2012 వరద కారణంగా చేపల వేటకు వెళ్ళలేకపోయిన మత్స్యకారుల కుటుంబాల కోసం కుటుంబం ఒక్కొంటికి 10 కిలోల చొప్పున బియ్యాన్ని సమకూర్చడమయింది.

**డా॥ ఎన్. రఘువీరా రెడ్డి,**
**రెవిన్యూ, విపత్తు నిర్వహణ, పునరావాస,**
**పట్టణ భూ గరిష్ఠ పరిమితి శాఖమంత్రి.**

'ఆ' కు ఇచ్చిన సమాధానంలో 'లేదండీ' అనే పదాన్ని డిలీట్ చేసుకోమని మీ ద్వారా గౌరవ సభ్యులను తున్నాను. మిగతా సమాధానమంతా యథావిధిగా ఉంటుంది.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, నీలం తుఫాను వల్ల జరిగిన మొత్తం ఆస్తి నష్టం రూ.3560.32 కోట్లు అని సమాధానంలో ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి పంపిన నివేదికలో ఎంత నష్టం జరిగిందని తెలిపారు? అలాగే, కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి వచ్చిన సహాయం ఎంత? నీలం తుఫాను వల్ల ఎంత మంది చనిపోయారు? ఈ వివరాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు ( అసెంబ్లీ) : అధ్యక్షా, నీలం తుఫాను కన్నా ముందు అంటే 2010 వ సంవత్సరంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల మా ప్రాంతంలో పంట నష్టపోయిన రైతులకు ఇంత వరకు నష్ట పరిహారం చెల్లించలేదనే విషయాన్ని నేను, దేవాదాయ శాఖ మంత్రి గారు ఒక సమావేశానికి వెళ్లినప్పుడు ఆ ప్రాంత బాధిత రైతులు మా దృష్టికి తీసుకువచ్చారు కాబట్టి ఎప్పటిలోపు వాళ్లకు నష్టపరిహారం చెల్లిస్తారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, నీలం తుఫాను వల్ల సంభవించిన ఆస్తి నష్టాన్ని అంచనా వేయడమనేది చాలా లోప భూయిష్టంగా జరిగిందని మనవి చేస్తున్నాను. నేను స్వయంగా మూడు జిల్లాలను తిరిగి అక్కడ జరిగిన ఆస్తి నష్టం గురించి వివరాలు సేకరించినప్పుడు, ప్రతిపాదించిన రూ.3560.32కోట్ల నష్టపరిహారానికి సంబంధించి, ఎవరెవరకి ఏ ఏ పద్దుల క్రింద ఎంతెంత ఇచ్చామనే దానిని చూచినట్లయితే.. సమాధానంలో పేర్కొన్న పాడి పశువులు, గొర్రెలు, మేకలు, ఎడ్లు, లేగదూడలు, కోళ్లు, కూలిపోయిన ఇళ్లకు ఇచ్చిన నష్టపరిహారం చాలా నామ మాత్రంగా ఉంది.

రెండవ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో.. " ఈ విషయం సంబంధిత మౌలిక సదుపాయాలను కల్పించే శాఖలయిన సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో ఉంది అని ఇచ్చి మరల బ్రాకెట్‌లో గౌరవనీయులైన రెవెన్యూ, విపత్తు నిర్వహణ, పునరావాస, పట్టణ భూగరిష్ట పరిమితి శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది" అని ఇచ్చారు. రెండవ ప్రశ్న (బి) కి ఇచ్చిన సమాధానానికి, బ్రాకెట్‌లో ఉన్న దానికి controversial ఉంది.

నీలం తుఫానుకు సంబంధించి అసెస్‌మెంట్, నష్ట పరిహారాన్ని అందించడంలో జరిగిన అవకతవకలు, నష్ట పరిహారాన్ని ఇవ్వడంలో ఉన్న అంతరాలకు సంబంధించిన సమాచారాన్ని మేము కోరితే దానికి సంబంధించిన సమాచారాన్ని ఇవ్వకుండా అది మా శాఖకు సంబంధించినది కాదని

తెలుపుతూ దానిని అవాయిడ్ చేస్తున్నారు. నష్టపోయిన వారికి సరైన న్యాయం జరిగేటట్లుగా చూడాలని మనవి చేస్తూ, సరైన వివరాలను అందించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రూ.3560.32కోట్లు నష్టం జరిగిందని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని మంత్రి గారు ఇచ్చిన జవాబులో తెలిపారు. రూ.3560.32కోట్లు ప్రతిపాదిస్తే రూ.417కోట్లు మాత్రమే వచ్చిందని చెబుతున్నారు. అంటే.. ప్రతిపాదనలు పంపడంలో లోపమా లేక కేంద్రం ఇవ్వడంలో లోపమా అనేది అర్థం కావలసిన అవసరం ఉంది. ఈ రూ.417కోట్లతోనే సరిపెట్టుకోవాలా లేక మిగతా సొమ్ము కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుందా అనే విషయం తెలియజేయాలని కోరుతున్నాను. మిగిలిన సొమ్మును కేంద్ర ప్రభుత్వం నుండి రాబట్టడానికి ఏమైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా? కేంద్ర ప్రభుత్వం నుండి పూర్తి నష్ట పరిహారం రాబట్టలేకపోతే రైతులకు లాభం జరిగే అవకాశం లేదు కాబట్టి ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి ( అసెంబ్లీ) : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో 2011-12 వ సంవత్సరంలో జరిగిన ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి దాదాపు 65 వేల మంది రైతులకు ఇంతవరకు నష్ట పరిహారం చెల్లించలేదు. ఈ విషయమై ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది కాబట్టి దీనిని వెంటనే మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నీలం తుఫాను వల్ల అటు రైతులకు కాని, ఇటు ప్రభుత్వ అస్తులకు సంబంధించి కాని జరిగిన మొత్తం ఆస్తి నష్టం విలువ రూ.3560.32కోట్లుగా అంచనా వేసి కేంద్రప్రభుత్వానికి నష్ట పరిహారం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది. దీనిలో రైతుల పంటలకు, ఇళ్లు కోల్పోయిన వారికి చెందిన నష్టం దాదాపు రూ.292కోట్లు ఉంది. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి.. రోడ్లు మరియు భవనాల శాఖకు రూ.1046కోట్లు, సాగునీటి శాఖకు దాదాపు రూ.700కోట్లు, పంచాయితీరాజ్ రోడ్లకు రూ.1700కోట్లు నష్టం జరిగింది. గత 20, 30 సంవత్సరాలుగా చూస్తే.. జరిగిన నష్టానికి సంబంధించి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపడం జరుగుతోంది. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా , కర్నూలులో జరిగిన భారీ నష్టం సందర్భంలో తప్ప, ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం పంపిన అంచనాలలో 10 శాతానికి మించి ఇవ్వలేదు. ఇంకా ఎక్కువ పరిహారాన్ని ఇవ్వాలని గౌరవ సభ్యులు ఏ భావంతో కోరుతున్నారో రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే భావంతో కేంద్రాన్ని కోరుతోంది. వార్తా పత్రికలలో వచ్చిన వార్తలను బట్టి గౌరవ సభ్యులు ఇక్కడ ప్రస్తావించారు. ఈ విషయంలో నేను సభ్యులను తప్పు పట్టడం లేదు. మహారాష్ట్రకు రూ.1200కోట్లు ఇచ్చారని, గుజరాత్‌కు రూ.800కోట్లు ఇచ్చారని, ఇక్కడ మనకు మాత్రం రూ.400కోట్లు మాత్రమే ఇచ్చారని వచ్చిన వార్తలను నేను కూడా పేపర్లలో చూశాను. భారత

ప్రభుత్వం ఎవరికేమీ ప్రత్యేకంగా, నేరుగా చెప్పలేదు. పేపర్లలో వచ్చిన వార్తపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడితే .. కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు అటువంటి నిర్ణయాన్ని తీసుకోలేదని అధికారికంగా తెలిసింది.

మరొక విషయం.. మహారాష్ట్రలో కూడా నీలం తుఫాను ఏమైనా వచ్చిందా అని విచారణ చేయిస్తే అక్కడ నీలం తుఫాను ప్రభావం లేదని తెలిసింది. అనావృష్టికి, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే నీలం తుఫాను వల్ల పంట చెడిపోయిన వారికి, ఇళ్లు కోల్పోయిన వారికి సహాయం అందించే నిమిత్తం నిత్యావసర వస్తువులకు, బియ్యానికి, బట్టలకు మొదలైన వాటికి టీ.ఆర్-27 క్రింద రూ.30కోట్లు పంపిణీ చేయడం జరిగింది.

దురదృష్టవశాత్తు నీలం తుఫాను వల్ల దాదాపు 61 మంది చనిపోయారు. ఇది చాలా పెద్ద సంఖ్య. చనిపోయిన వారి కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున చెల్లించడం జరిగింది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఇంకా ఎక్కువ చెల్లించడానికి అవకాశం లేదా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నష్టపోయిన ఇళ్ల యజమానులకు నష్ట పరిహారం ఇవ్వడం జరిగింది. దాదాపు 83 వేల కుటుంబాలకు కుటుంబానికి 10 కిలోల చొప్పున బియ్యాన్ని కూడా పంపిణీ చేయడం జరిగింది. పశువులు చనిపోయిన వారికి, ఉద్యాన పంటలు, ఇతర పంటలు నష్టపోయిన వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వవలసి ఉంది. గతంలో మేము అధికారంలోకి వచ్చినప్పుడు హెక్టారుకు రూ.1500 ఇన్‌పుట్ సబ్సిడీ ఉంటే దానిని అంచెలంచెలుగా పెంచాము. పోయిన సారి ఇదే సభలో మన గౌరవ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ప్రస్తుతం ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీని 68 శాతానికి పెంచడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది. వరికి హెక్టారుకు గతంలో రూ.6,000లు ఇన్‌పుట్ సబ్సిడీ ఉంటే ఇప్పుడు రూ.10,000లు ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

గౌరవ సభ్యులు చెంగల్‌రాయుడు గారు, తిప్పేస్వామి గారు గతంలో దెబ్బతిన్న వారికి, కరవుతో బాధ పడుతున్న వారికి ఎప్పుడు చెల్లిస్తారని అడిగిన దానికి.. పాతవి, ఇటీవల వచ్చిన నీలం తుఫానుకు సంబంధించి దాదాపు రూ.428కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వవలసి వస్తుంది. తరువాత, ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో కరవుకు సంబంధించి రూ.1700కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వవలసి ఉంటుంది. ఈ విషయం గురించి ఇక్కడకు వచ్చే ముందు ముఖ్యమంత్రి గారితో, ఆర్థిక శాఖ మంత్రిగారితో కూడా ప్రస్తావించడం కూడా జరిగింది. కరవుతో నష్ట పోయిన వాళ్లకు, నీలం తుఫానుతో నష్టపోయిన వాళ్లకు,

వడగండ్లతో నష్టపోయిన వారికి, గతంలో బకాయిలున్నవారికి మొత్తం కలిపి దాదాపు రూ.1700కోట్లను వచ్చే ఏప్రిల్ నెలలో ప్రభుత్వం విడుదల చేయడం జరుగుతుంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అంతేకాకుండా, నష్ట పరిహారం చెల్లించే నిమిత్తం నష్టపోయిన రైతులందరి పేరుతో ఈ నెలాఖరు నాటికి నోఫ్రిల్ అకౌంట్లను వెంటనే ఓపెన్ చేయమని జిల్లా కలెక్టర్లందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నోఫ్రిల్ అకౌంట్ అంటే.. రైతు బ్యాంకులో ఏమి డిపాజిట్ చెల్లించకుండానే జీరో బ్యాలెన్స్‌తో ఖాతాలను ఓపెన్ చేయడం. నష్ట పరిహారాన్ని గతంలో మాదిరి క్యాష్ , చెక్కుల రూపేణా కాకుండా, నేరుగా రైతు బ్యాంకు ఖాతాకే జమ చేసే విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నాం.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

నష్టపోయిన రైతులందరినీ తప్పకుండా ఆదుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏప్రిల్, మే మాసాలలో నష్టపోయిన రైతులందరికి అణా, పైసలతో సహా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, నీలం తుఫానుకు, మంత్రి గారు చెబుతున్న దానికి కొద్దిగా మాత్రమే కనెక్షన్ ఉంది. నీలం తుఫాను మద్రాసు నుండి ఒరిస్సా మీదుగా వెళుతుందని రాష్ట్ర ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి, సడన్‌గా చిత్తూరుకు వచ్చిన దాని మీద సమాచారం సేకరించడంలోనూ, సరైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమయింది కాబట్టి ఆ విషయాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉంది.

11.00am

కొండవీటి వాగుకు సంబంధించిన అంశంలో గతంలో శ్రీ చెన్నారెడ్డి గారు 1976వ సంవత్సరంలో అమలు చేసిన దానిని ఇప్పటికీ అదేవిధంగా ఉంచి ఇసుక వ్యాపారం చేసినందువల్ల కృష్ణా, గుంటూరు జిల్లాలలో దాదాపు పదివేల ఎకరాల భూమిని కోల్పోవడం ప్రభుత్వ వైఫల్యంగా భావించి తగిన చర్యలు తీసుకుంటారా, లేదా అనే విషయాల గురించి చెప్పాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఈ విషయమై గతంలో వివరంగా చర్చ జరిగింది. ఇది ప్రశ్నోత్తరాల సమయం. దీనిపై చర్చించడానికి తమరు ఎప్పుడు అనుమతి ఇస్తే అప్పుడు నేను సమాధానమివ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

MR. CHAIRMAN: Now, I am going to take-up next question.

ప్రశ్న నెం. 6830 (35)

సర్వశ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, కనుకుల జనార్థన్ రెడ్డి, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) క్రీడాకారులకు వసతిని కల్పించడానికి హైదరాబాదులోని గచ్చిబౌలిలో 2007 సంవత్సరంలో క్రీడా టవర్లు నిర్మించడమయిందన్న విషయం వాస్తవమేనా ;

ఆ) సదరు క్రీడా టవర్లు వినియోగించకుండా వృధాగా పడివున్నాయన్న విషయం, ఆంధ్రప్రదే క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) వాటి నిర్వహణ కోసం ఏటా రూ.12.00కోట్లు ఖర్చు చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ వడ్డీ నిమిత్తం వివిధ బ్యాంకులకు కోట్లాది రూపాయలు చెల్లిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రిగారు ( శ్రీ వట్టి వసంతకుమార్)

అ) అవునండీ. 2007, అక్టోబరు 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించిన ప్రపంచ సైనిక క్రీడోత్సవాలలో 750మంది అథ్లెట్లకు వసతిని కల్పించడానికి 2007 సంవత్సరంలో గచ్చిబౌలిలో క్రీడా టవర్లను నిర్మించడమయింది.

ఆ)లేదండీ. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.11.16 లక్షలు ఖర్చు చేస్తున్నది. (సెక్యూరిటీ సిబ్బంది కోసం రూ.5,04,000 /- లు హౌస్ కీపింగ్ సిబ్బంది కోసం రూ.6,12,000 /- లు)

ఇ) అవునండీ. ఒకే ఒక బ్యాంకు నుండి అంటే పంజాబ్ నేషనల్ బ్యాంకు నుండి మాత్రమే ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ రూ. 48.00 కోట్ల రుణం తీసుకుంది. ప్రతి త్రైమాసికానికి అసలు, వడ్డీ నిమిత్తం ప్రభుత్వం రూ. 2.24 కోట్లు చెల్లిస్తున్నది. ఇప్పటివరకు చెల్లించవలసి ఉన్న మొత్తం రూ.35.42 కోట్లు.

ఈ) రుణాన్ని తిరిగి చెల్లించి, రాబడులను సేకరించడానికి గాను, క్రీడాటవర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం కౌలుకు ఇవ్వాలని నిర్ణయించి, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ 2008లో ఒక కన్సల్టెంటు (మెసర్స్ క్రిసిల్)ను నియమించింది. వారు ఒక సవివరమైన ఆర్ఎఫ్పి (టెండరు పత్రం) ను రూపొందించారు. ఈ టెండరు పత్రం ప్రకారం, 2008,2009లో టెండర్లను ఆహ్వానించడమయింది.

మొదటి ఆహ్వానం సందర్భంగా, మెసర్స్ మినర్వా హోటల్స్ అండ్ హాస్పిటాలిటీ గ్రూపు నుండి ఒకే ఒక బిడ్ అందింది. సాంకేతిక ఆవశ్యకతలపై ఆ టెండరు అర్హత పొందలేదు. రెండవ టెండరు ఆహ్వానం సందర్భంగా, 2009లో టెండరుకు ప్రతిస్పందనగా 1. పారాడిమ్ ఇన్ఫోటెక్ ఐఎన్సి, స్టార్ హోటల్స్ ఎల్ఐసి, సెరోల్ ఇన్ఫోటెక్ ప్రైవేటు లిమిటెడుల కన్సార్టియం 2. మెసర్స్ సుజన యూనివర్సల్ ఇండస్ట్రీస్ లిమిటెడు అనే రెండు సంస్థల నుండి రెండు బిడ్లు అందాయి. పారాడిమ్ ఇన్ఫోటెక్ లిమిటెడ్ కన్సార్టియం సాంకేతిక కారణాలపై అర్హత పొందలేకపోయింది. ఒకే ఒక బిడ్ అందినందున, మెసర్స్ సుజన యూనివర్సల్ ఇండస్ట్రీస్ లిమిటెడు పై పన్ను ఎగవేత, సంస్థ సందిగ్ధ పద్ధతుల విషయంలో ఆరోపణలు ఉన్నందున టెండర్లు రద్దు చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది.

లోగడ టెండర్ల ఆహ్వానాలకు ఎలాంటి ప్రతిస్పందన లేనందున, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ హోటలు / హాస్పిటాలిటీ / హాస్పిటలు, సంబంధిత రంగాలలో ఉన్న ఏజెన్సీలు / సంస్థలతో ఒక పూర్వ –బిడ్ సమావేశాన్ని నిర్వహించి, వారి సూచనలు, ఫీడ్ బ్యాక్ను కోరింది. ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా, ఆర్ఎఫ్పి పత్రం (2009)లోని కొన్ని నిబంధనలను మార్పు చేసి, 2012, సెప్టెంబరులో తాజా టెండర్లను ఆహ్వానించడమయింది. ఈ టెండరుకు కూడా ఎటువంటి స్పందన రాలేదు.

శ్రీ ఎమ్. ఎస్. ప్రభాకర రావు (స్థానికసంస్థలు) ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు అంతర్జాతీయ ప్రమాణాలతో గచ్చిబౌలి లో రూ.78కోట్లతో క్రీడా ప్రాంగణం కట్టబడింది. రూ.48కోట్లు బ్యాంకు నుండి ఋణం తీసుకోవడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెట్టడం తప్ప వచ్చే ఒక్క పైసా కూడా లాభం లేదు. అంతేకాకుండా సంవత్సరానికి రూ.12లక్షలు నిర్వహణ క్రింద ఖర్చు పెడుతున్నారు. క్రీడలకోసం పెట్టిన ఆ ప్రాంగణంలో కల్చరల్ యాక్టివిటీస్‌ను చేయడం జరుగుతోంది. మిగతా సమయాలలో క్రీడా టవర్లను వృథాగా పెట్టడం కాకుండా, ఐ.టి. కంపెనీలకు లీజునివ్వడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా? అదే విధంగా క్రీడలకోసం సింథటిక్ ట్రాక్స్, ఉడెన్ ఫ్లోరింగ్ వంటివి వృ థాగా ఉన్నాయి. స్విమ్మింగ్‌కు సంబంధించి కూడా వేసవి కాలంలోనే యాక్టివిటీస్ చేస్తున్నారు గానీ, మిగతా సమయంలో వృథాగా ఉన్నది. స్పోర్ట్స్ స్కూలు కూడా నగరం నుండి దాదాపు 30కి. మీ. ఉన్నది. కాబట్టి దానిని మార్చే ఆలోచన ఉన్నదా అని మంత్రిగారిని అడుగుతున్నారు.

SRI S. INDRASAIN REDDY ( Assembly) : Sir, first of all I would like to sincerely thank the Hon'ble Minister for Youth Services, Sports and NCC Sri Vatti Vasant Kumar Garu for taking initiative and providing Membership facilities for Legislators in Fateh Maidan Club. అయితే, వాళ్లు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నారు. మేనేజింగ్ కమిటీ వారు నా దగ్గరకు వచ్చి తప్పకుండా కన్సిడర్ చేస్తామని చెప్పడం జరిగింది. I request the Hon'ble Minister to take appropriate initiative and also call *Mr. Prithvi Raj Reddy* who is holding the Committee on Sports and also one thing I would like to bring to the kind notice of the Hon'ble Minister with regard to Sports Complex, the Hon'ble Minister should take personal interest. I would once again like to thank and appreciate the Hon'ble Minister for Youth Services, Sports and NCC Sri Vatti Vasant Kumar Garu for taking responsibility and doing needful with regard to Housing Society for the Hon'ble Members of the State Legislature. అధ్యక్షా, దీని గురించి మంత్రిగారు ప్రత్యేకించి ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆ కాంప్లెక్స్‌ను ఏ విధంగా చేస్తే బాగుంటుందని ఆలోచించాలని కోరుతున్నాను. Sir, I request the Hon'ble Minister to shift the sports activities to Gachibowli Stadium in order to avoid pollution and the main office should be located at SAAP and other activities should be shifted to Gachibowli Stadium as such the things will move in a right direction. Thank you, Chairman Sir for giving me this opportunity.

శ్రీ వట్టి వసంతకుమార్ (ఉంగుటూరు) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినదాంట్లో వాస్తవం ఉంది. దాదాపుగా 14, 15 అంతస్తుల క్రీడా టవర్ ఉన్నది. అందులో పైన 3,4 అంతస్తులు నిర్మాణం ఇంకా పూర్తవలేదు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుండి దాదాపు రూ.48కోట్లు ఋణం తీసుకోవడం జరిగింది. ప్రతి క్వార్టర్‌కి రాష్ట్రప్రభుత్వం ఫైనాన్సర్లకు అసలు వడ్డీ నిమిత్తం రూ.2.2 ½ కోట్లు చెల్లించడం జరుగుతోంది. దీనిని సక్రమంగా ఉపయోగించాలని దీని ద్వారా ప్రభుత్వానికి రాబడి రావాలని 2009 నుండి కూడా స్పోర్ట్స్ టవర్‌ను లీజుకు ఇచ్చే నిమిత్తం టెండరు ప్రక్రియను మొదలు పెట్టడం జరుగుతోంది. రెండు మాసాల క్రితం కూడా టెండరును పిలవడం జరిగింది వివిధ సాంకేతిక కారణాల వల్ల అంటే టెండరులో ఎక్కువ రేటు పెట్టారని చెప్పి ఎవరూ పార్టిసిపేట్ చేయకపోతే అప్పుడు

కన్సల్టెంట్ అయిన క్రిసిల్ కంపెనీ నుండి నిత్యం కన్సల్టెంట్‌కు మార్చడం జరిగింది. నిత్యం కన్సల్టెంట్ ద్వారా మళ్ళీ టెండరు పిలిపించడానికి గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఈ ప్రాసెస్ అంతా అమలులో ఉన్నది.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర రావు ః రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బాక్సింగ్ అసోసియేషన్‌కు ఒక ఈవెంట్ నిర్వహించడానికి గాను రూ. 50లక్షలు ఇవ్వడం జరిగింది. అయితే, ఆ నిధులలో దాదాపు 50 శాతం నిధులు దుర్వినియోగం జరిగాయి. దానికేమైనా ఆడిటింగ్ నిర్వహించడం గానీ, మానిటరింగ్ చేయడం గానీ ఉన్నదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ విధంగా అసోసియేషన్లకు ఇవ్వడం వల్ల వారు ఆ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. ఈ విషయమై మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్ ః గౌరవ సభ్యులు శ్రీ ఎస్. ఇంద్రశయన్ రెడ్డి గారు గతంలో ఫతేమైదాన్ క్లబ్‌లో గౌరవ శాసన సభ, శాసన మండలి సభ్యులకు మెంబర్ ఇప్పించమని కోరడం జరిగింది. అయితే, ఆ క్లబ్‌కు సంబంధించిన యాజమాన్యం సక్రమంగా వ్యవహరించకపోవడం వల్ల వారిని తొలగించి శాప్ సంస్థే పరిపాలన వ్యవహారాన్ని చూడడం జరిగింది. ఆ సందర్భంగా గౌరవ సభ్యులకు మెంబర్ షిప్ ఇవ్వాలని తగు ఆదేశాలివ్వడం జరిగింది. అయితే, ఆ యాజమాన్యం వారు హైకోర్టును ఆశ్రయించి హైకోర్టునుండి ఇంటెరిమ్ ఆర్డర్స్ పొంది వారే కంటిన్యూ అయ్యే విధంగా తగు ఆదేశాలను పొందారు. అందు మూలంగా మేము ఇచ్చిన ఆదేశాలు పెండింగ్‌లో ఉన్నాయి. మేము ఆ యాజమాన్యం వారితో మాట్లాడి గౌరవ సభ్యులకు మెంబర్ షిప్ రావడానికి కృషి చేస్తామని తమ ద్వారా తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ ఎమ్. ఎస్. ప్రభాకర్ గారు అడిగినట్లు బాక్సింగ్ అసోసియేషన్ వారు జాతీయ స్థాయిలో ఒక ఈవెంట్ కండక్ట్ చేస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరగా, వారు క్రీడలను ప్రమోట్ చేసే ఉద్దేశ్యంతో అసోసియేషన్ వారిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. కానీ, గౌరవ సభ్యులు చేస్తున్న ఎలిగేషన్స్ మా దృష్టికి రాలేదు. వాటి వివరాలను నాకు లేఖ ద్వారా పంపిస్తే దానిమీద నేను ఎంక్వైరీ చేయిస్తాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః సార్, మాజీ మెంబర్లకు కూడా మెంబర్ షిప్ ఇస్తారా, లేదా అని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నా ను.

## PROVIDING MEDICAL FACILITEIS

LCQ No. 36 (6764) SRI SYED ALTAF HYDER RAZVI, MLC
SRI SYED AMINUL HASAN JAFRI, MLC

Will the Minister for Medical Education be pleased to state:

a) Whether it is a fact that Government Hospitals in the State are lacking in adequate number of doctors, equipment and infrastructure, more particularly, the Osmania, Gandhi and Niloufer Hospitals;

b) If so, the details of sanctioned filled up posts of doctors and other Medical and para-medical staff during the last three years and the number of them working therein; and

c) The details of criteria adopted for and the Doctor-patient ratio and the steps taken in this regard?

**A N S W E R**

MINISTER FOR MEDICAL EDUCATION (SRI KONDRU MURALI MOHAN):

a) No, Sir.

b) Statement showing the cadre strength and vacancy position of all the Doctors working in the State for the last three years :-

(i) Under the control of Director of Medical Education, A.P., Hyderabad

| S.No | Year | Cadre strength of Doctors | No. of Doctors filled | Vacancy position of Doctors |
|---|---|---|---|---|
| 1. | 2011 | 3466 | 2770 | 696 |
| 2. | 2012 | 3577 | 2904 | 673 |
| 3 | 2013 | 3780 | 3143 | 637 |

(ii) Under the control of A.P. Vaidya Vidhana Parishad, Hyderabad

| S.No | Year | Cadre strength of Doctors | No. of Doctors filled | Vacancy position of Doctors |
|---|---|---|---|---|
| 1. | 2012-2013 | 2495 | 1946 | 549 |

(iii) Under the control of Director of Public Health, Hyderabad

| S.No | Year | Cadre strength of Doctors | No. of Doctors filled | Vacancy position of Doctors |
|---|---|---|---|---|
| 1. | 2012-2013 | 2194495 | 1822 | 282 |

(iv) Statement showing the total cadre strength and vacancy position of other Medical and para medical Staff in the State during the last three years :-

(1) Under the control of Director of Medical Education, A.P., Hyderabad

| Year | Cadre strength | Filled | Vacancy position |
|---|---|---|---|
| 2012-2013 | 3231 | 3161 | 70 |

(2) Under the control of A.P. Vaidya Vidhana Parishad, Hyderabad

| Year | Cadre strength | Filled | Vacancy position |
|---|---|---|---|
| 2012-2013 | 10504 | 6945 | 3559 |

(3) Under the control of Director of Public Health, Hyderabad

| Year | Cadre strength | Filled | Vacancy position |
|---|---|---|---|
| 2012-2013 | 14274 | 4296 | 9978 |

(v) Statement showing the total cadre strength and vacancy position of Doctors in respect of (1) Osmania General Hospital, Hyderabad (2) Gandhi Hospital, Secunderabad and (3) Niloufer Hospital, Hyderabad :-

| S.No | Name of the Hospital | Year | Total cadre strength of Doctors | Vacancy position of Doctors |
|---|---|---|---|---|
| 1. | Osmania General Hospital, Hyderabad | 2011<br>2012<br>2013 | 798<br>798<br>798 | 77<br>97<br>103 |
| 2. | Gandhi Hospital, Secunderabad | 2011<br>2012<br>2013 | 339<br>339<br>339 | 35<br>35<br>31 |
| 3 | Niloufer Hospital, Hyderabad | 2011<br>2012<br>2013 | 88<br>88<br>88 | 10<br>NIL<br>NIL |

(vi) Statement showing the total cadre strength and vacancy position of other medical and para medical staff in respect of (1) Osmania General Hospital, Hyderabad (2) Gandhi Hospital, Secunderabad and (3) Niloufer Hospital, Hyderabad :-

| S.No | Name of the Hospital | Total Cadre strength | Filled | Vacancy position |
|---|---|---|---|---|
| 1. | Osmania General Hospital, Hyderabad | 116 | 67 | 49 |
| 2. | Gandhi Hospital, Secunderabad | 176 | 128 | 48 |
| 3 | Niloufer Hospital, Hyderabad | 85 | 45 | 40 |

(vii) The existing basic facilities and infrastructure like, out-patient Department/ Laboratory services / Diagnost/ blood bank/ stores and other basic Medical wings and manpower are provided based on the bed strength of Osmania General

Hospital (1168), Gandhi Hospital (1012) and Niloufer Hospital (500). Now, the admissions are 130% in Osmania General Hospital and Gandhi Hospital and 200% in Niloufer Hospital.

In addition to the basic facilities like, waiting area, adequate seats arrangements, water, sanitation and sufficient number of toilets with 'May I help you counters' for the common public are provided.

c) The existing doctor patient ratio is 1:1950 in all teaching hospitals and allied hospitals under the control of Director of Medical Education, A.P., Hyderabad. Steps are being taken to fill up all the existing vacancies of Associate Professors (201), Professors (114) in the next two months by promotion and to regularly notify all the Assistant Professors vacancies for Direct Recruitment to improve the ratio as per MCI norms.

11.10 AM

SRI SYED AMINUL HASAN JAFRI: Sir, the Hon'ble Minister has only partially replied to my question and he has not given the full-fledged details with regard to equipments and infrastructures which are available in Government Hospitals and he has indicated a very alarming situation about the shortage of doctors. Vis-à-vis vacancies of Doctors under the control of Director of Medical Education, A.P. Hyderabad are 17%, vacancies of Doctors under the control of A.P. Vaidya Vidhana Parishad, Hyderabad are 22% and vacancies of Doctors under the control of Director of Public Health, Hyderabad are 20%.

MR. CHAIRMAN: Are you reading the Answer which was given by the Hon'ble Minister or giving supplementary?

SRI SYED AMINUL HASAN JAFRI (Local authorities) : No Sir, I am putting my supplementary question. The Hon'ble Minister has indicated that the vacancies of para-medical staff and other staff is only 22%. But, the vacancies of Doctors under the control of A.P. Vaidya Vidhana Parishad, Hyderabad comes to 34% and the vacancies of the para-medical staff and other staff under Director of Public Health are 70%. With regard to Osmania General Hospital, Gandhi Hospital and Niloufer Hospital, the Hon'ble Minister himself has clearly admitted that the bed strength of Osmania General Hospital (1168), Gandhi Hospital (1012) and Niloufer Hospital (500)….

MR. CHAIRMAN: You are explaining the question what is this? Come to the point and put the supplementary.

SRI SYED AMINUL HASAN JAFRI: No Sir, the Hon'ble Minster is saying that the Doctor-Patient Ratio is alright. But, the Hon'ble Minister has not taken into consideration that the additional patients being treated in Niloufer Hospital as per the bed strength the total cadre strength of doctors are only 88.

MR. CHAIRMAN: I didn't get understood your point.

SRI SYED AMINUL HASAN JAFRI: Sir, in Niloufer Hospital the vacancies of para-medical staff are only 47%.

MR. CHAIRMAN: That point is alright.

SRI SYED AMINUL HASAN JAFRI: Sir, I want to know as to whether what steps are being taken by the Government to fill up the vacant posts and the Hon'ble Minister has not clearly answered to point with regard to lack of equipments and infrastructure in these hospitals. The Government has to allocate adequate Budget for all these hospitals in the Hyderabad City if they are in bad shape.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ఈ ప్రశ్నకు పూర్తి వివరాలతో సమాధానం చెప్పాలంటే కనీసం ఒక గంట సమయం పడుతుంది.

SRI SYED AMINUL HASAN JAFRI: Sir, short discussion would be better.

MR. CHAIRMAN: It's okay, you come with motion on short discussion then we will take up short discussion for half an hour.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, హెల్త్ డిపార్టుమెంటుకు సంబంధించిన అన్ని లఘు చర్చలను కలిపి పెట్టండి.

MR. CHAIRMAN: We will take up this issue in Business Advisory Committee at that time you can suggest.

తూర్పుగోదావరి జిల్లాలో పూలతోటల పరిశోధనా సంస్థ ఏర్పాటు

ప్రశ్న నెం. 6703 (37)

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఉద్యానవన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పుష్పాలు, అలంకారప్రాయమైన మొక్కలపై పరిశోధనను నిర్వహించడానికి తూర్పుగోదావరి జిల్లాను అనువైన ప్రాంతంగా గుర్తించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు ప్రాంతంలో ఒక పూలపెంపక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యల వివరాలు ఏమిటి?

**సమాధానం**

గౌరవనీయ ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖా మంత్రి (శ్రీ రాంరెడ్డి వెంకటరెడ్డి)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఈ ప్రశ్నకు మంత్రిగారు చెప్పిన సమాధానం చాలా అసంబద్ధంగా ఉంది. కారణమేమిటంటే, ఇప్పటికే మొక్కజొన్న పరిశోధనా కేంద్రాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో ఏర్పాటు చేయాలనేటటువంటి ప్రతిపాదనను మనం కేంద్రంపై సరైన ఒత్తిడి తీసుకురాకపోవం వల్ల ఆ కేంద్రం పంజాబు రాష్ట్రానికి వెళ్లిపోయిన విషయం, వాస్తవమా, కాదా?

ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చి సంస్థ తూర్పు గోదావరి జిల్లాలోని కడియం ప్రాంతంలో ఫ్లోరీకల్చర్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి న్యూఢిల్లీలో ఉన్నటువంటి వాతావరణం కంటే అంతర్జాతీయంగా కూడా అందరినీ ఆకర్షించే రాజమండ్రికి సమీపంలో ఉన్న కడియం నర్సరీల ప్రాంతం చాలా బాగుంటుందని లెటర్ వ్రాసిన మాట వాస్తవమా, కాదా? ఈ ప్రశ్న ఉత్పన్నం కాదనే మాట చెబితే ఎంతో ప్రాధాన్యత ఉండి దేశంలోనే అందరినీ ఆకర్షిస్తోన్నటువంటి కడియం నర్సరీల ప్రాంతం పూర్తిగా వెనుకబడిపోయే ప్రమాదముంది. అందుచేత, కడియం నర్సరీ ప్రాంతంలో ఫ్లోరీకల్చర్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మరియు ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చి మీద సరైన ఒత్తిడిని తీసుకురావలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకట్‌రెడ్డి (పాలేరు) : అధ్యక్షా, ఫ్లోరీకల్చర్ సెంటర్ కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదివరకే లెటర్ వ్రాయడం జరిగింది. దానికోసం సుమారు వంద ఎకరాల స్థలం కావాలని కేంద్రం కోరడం జరిగింది. గౌరవ సభ్యులు కూడా వారి వంతు కృషిచేస్తే, ఆ ప్రాంతంలో ఆ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏ మాత్రం అభ్యంతరం లేదు. కడియం ప్రాంతంలో ప్రభుత్వ నర్సరీలతో పాటు చాలా ప్రయివేటు నర్సరీలు కూడా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుతో మాట్లాడి భారతేదేశంలోనే ప్రసిద్ధి చెందిన కడియం ప్రాంతంలో ఒక పూలపెంపక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

## దేవాలయ భూముల హక్కు దస్తావేజులు

ప్రశ్న నెం. 40 - హెచ్ (38)

సర్వశ్రీ అరికెల నర్సారెడ్డి, శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన దేవదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని దేవాలయాల భూములన్నిటికి పాస్ పుస్తకాలు, హక్కు దస్తావేజులు జారీ చేయడమయిందా?

ఆ) ఆక్రమణలకు గురైన, ట్రిబ్యునళ్లు, వివిధ న్యాయస్థానాలలో వివాదాలలో ఉన్న భూమి విస్తీర్ణం ఎంత?

ఇ) అట్టి కేసులన్నింటిని పరిష్కరించి, భూములను పరిరక్షించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

### సమాధానం

గౌరవనీయ దేవదాయ శాఖ మంత్రి (శ్రీ సి.రామచంద్రయ్య)

అ) లేదండీ. పట్టాదారు పాస్ పుస్తకాలు/హక్కు దస్తావేజులను 168751.79 ఎకరాలకు మాత్రమే పొందడమయింది. మిగిలిన 284929.29 ఎకరాల విస్తీర్ణానికి పట్టాదారు పాస్ పుస్తకాలు/హక్కు దస్తావేజులు పొందవలసి ఉన్నది.

ఆ) ఆక్రమణలో ఉన్న భూమి విస్తీర్ణం 33070 ఎకరాల 52 సెంట్లు, 42,949.53 చదరపు గజాలు, 8507 చదరపు అడుగులు. ట్రిబ్యునళ్లు, వివిధ కోర్టులలో వివాదంలో ఉన్న భూమి విస్తీర్ణం 6501 ఎకరాల 05 సెంట్లు, 64,275.33 చదరపు గజాలు, 8507 చదరపు అడుగులు.

ఇ) దేవాదాయ శాఖ ప్రతినిధి సంస్థల ఎగ్జిక్యూటివ్ అధికార వర్గాల తరపున ఆంధ్రప్రదేశ్ దేవాలాయాల ట్రిబ్యునల్ సమక్షంలో హాజరవుతూ, కేసులను వాదిస్తూ, తొలగింపు ఫిర్యాదులను దాఖలు చేయడంలో ఎగ్జిక్యూటివ్ అధికారులకు లేఖలు వ్రాస్తున్నారు. దేవాలయాలకు చెందిన భూములను పరిరక్షించడానికి హైదరాబాదు, తిరుపతి, కాకినాడలలో భూమి పరిరక్షణ విభాగాలను కూడా ఏర్పాటు చేయడమయింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ): అధ్యక్షా, లేఖలు వ్రాస్తూ ఉన్నాము, పరిశీలనలో ఉన్నది, వీటి గురించి చర్యలు తీసుకుంటున్నామని చెబుతూ ఉన్నారు. సుమారు హైదరాబాదు నగరంలో దాదాపు 9 వేల ఎకరాల భూమి ఆక్రమణలో ఉన్నది. ఈ విషయం వాస్తవమా, కాదా అనేది చెప్పవలసిన అవసరముంది. చాలా భూములకు దస్తావేజులను జారీ చేయలేదు. పాస్ పుస్తకాలు కూడా ఎవరికి ఇచ్చారో సరైన లెక్క లేదు. మంత్రిగారు చెప్పిన లెక్కలు కూడా సరైనవి కావు. అన్యాక్రాంతంలో ఉన్న భూముల విలువ పెరిగిపోవడం వల్ల ముఖ్యంగా అధికార పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధులు ఆ భూములను ఆక్రమించుకుంటున్నారు. ఈ విషయం వాస్తవమా, కాదా అని నేను అడుగుతున్నాను. పేదలు మరియు దళితుల యొక్క భూములు, వక్ఫ్ భూములను కూడా వారు ఆక్రమించుకుంటున్నారు. వారికి పాపభీతి కూడా లేకుండా చివరకు దేముడి భూములను కూడా ఆక్రమించుకుంటున్నారు. సంవత్సరాల తరబడి లెటర్‌లు వ్రాయడం, పరిశీలనలు చేయడం కాదు. ఎంతవరకూ పరిశీలన చేశారు, ఇంతవరకూ ఎంతమందికి పాస్ పుస్తకాలను జారీ చేశారు? ఇంకా ఎప్పటిలోగా జారీ చేస్తారు? నోరులేని భగవంతుడికి చెందిన కొన్ని వేలకోట్ల రూపాయల భూమి అన్యాక్రాంతంలో ఉంటే, భూమిని పరిరక్షించవలసిన మనం, రాజకీయ నాయకుల జోక్యంతో, సిఫార్సులతో, మొహమాటంతో ఊరుకుంటూ ఉంటే ఇది అన్యాయం కాదా, పాపం కాదా, పై నుంచి భగవంతుడు చూడడం లేదా అని నేను అడుగుతున్నాను. దయచేసి ఎప్పటిలోగా దస్తావేజులను జారీ చేస్తారో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

11.20AM,

శ్రీ సి. రామచంద్రయ్య ( అసెంబ్లీ ) ః వేంకటేశ్వర స్వామి దేవుడు పైనుండి ఏమి చూస్తున్నారో మాకు తెలియదు కాని, మేము మాత్రం శాఖా పరంగా దేవుడి ప్రాపర్టీస్ ప్రొటెక్ట్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. కాకినాడ, తిరుపతి మరియు హైదారాబాద్‌లల్లో మూడు రీజనల్ ప్రొటెక్షన్ సెంటర్‌లు పెట్టాం. ఒక్కొక్క ప్రొటెక్షన్ సెల్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వేకి ఇచ్చాం. హైదారాబాద్ పట్టణంలో 1381 ఎకరాలు ఆక్రమణలో ఉన్నాయి. అవి అర్బన్ ప్రాపర్టీస్ కాబట్టి, ఎంక్రోచ్‌మెంట్‌లో ఉన్నమాట వాస్తవం. కాని ఇవి ఈరోజు నుంచి ఉన్నవి కావు, కొన్ని దశాబ్దాల నుండి ఉన్నాయి. కాని మేము తీసుకున్నటువంటి ఎఫెక్టీవ్ మెజర్స్ వల్ల, డిపార్ట్‌మెంట్ చిత్తశుద్ధి వల్ల

హైదారాబాద్ నడిబొడ్డులో ఉన్నటువంటి 681 ఎకరాల భూమిని డిపార్ట్‌మెంట్ ప్రాపర్టీగా డిక్లేర్ చేయించాం. ఎంక్రోచర్స్ చాలా డబ్బులు పెట్టి కోర్టులో వ్యాజ్యాలు నడుపుతున్నప్పటికీ, మేము న్యాయవాదులకు ఎక్కువ మొత్తం చెల్లించైనా వారిని ఎంగేజ్ చేసి, సంబంధిత ఇనిస్టిట్యూట్‌లో పైకం లేకున్నా, ఇతర ఇనిస్టిట్యూట్ నుండి లోన్ ఇప్పించి కోర్టులో వ్యాజ్యం నడుపుతున్నాం. ప్రభుత్వం తరపున ఏమేమి చర్యలు తీసుకోవాలో, అన్ని చర్యలు తీసుకుంటున్నాం. డిపార్ట్‌మెంట్‌కు ఉన్నటువంటి అధికారాలన్నీ తీసేసి 2010లో ప్రత్యేకంగా ఎండోమెంట్స్ ట్రిబునల్ అని ఒకటి పెట్టడం జరిగింది. డిప్యూటీ కమీషనర్‌కు మరియు కమీషనర్‌కు ఉన్నటువంటి అధికారాలన్నీ ఆటోమెటిక్‌గా ట్రిబునల్‌కు వెళ్లిపోయాయి. ఆ విధంగా సంబంధిత స్థలం, ప్రైవేటు స్థలమా? లేక ప్రభుత్వ స్థలమా? అనేది ట్రిబునల్ నిర్ణయిస్తుంది. ఆ మాగాని దేవుడిది మరియు ప్రభుత్వ భూమిగా ప్రతి ఒక్కరి భావనలో ఉండాలని ప్రతీసారీ చెబుతున్నాం. అది దేవుడి ప్రాపర్టీ అని చెప్పాను, పబ్లిక్ ప్రాపర్టీ మాత్రం కాదని ఇదే సభలో గతంలో కూడా రెండు సార్లు చెప్పడం జరిగింది. పబ్లిక్ ప్రాపర్టీ అనే డిమాండ్ దయచేసి పెట్టకండని కూడా చెప్పడం జరిగింది.

చైర్మన్ : దేవాదాయ భూములను గుర్తించి, ఆ భూములకు ఫెన్సింగ్ వేసి కమర్షియల్ భూములుగా అభివృద్ధి చేస్తే ఆక్రమణలో ఉండకుండా, రక్షణలో ఉంటూ, ఆదాయం కూడా పొందేటువంటి అవకాశముంటుందని గతంలో గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది.

శ్రీ సి. రామచంద్రయ్య : అర్బన్ ప్రాపర్టీస్ చాలా విలువైన ప్రాపర్టీస్ కాబట్టి, ఇప్పుడు అర్బన్ భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నాం. రిజిస్ట్రేషన్ యాక్ట్ సెక్షన్ 22లో అమెండ్‌మెంట్ వచ్చిన తరువాత దాదాపు మొత్తం నాలుగు లక్షల యాభై వేల పైచిలుకు ఎకరాలు దేవాదాయ భూములున్నాయని, వాటిని రిజిస్ట్రేషన్ చేయద్దని Inspector General of Registrationకి మరియు సబ్ రిజిస్ట్రార్స్‌కి కూడా తెలుపడం జరిగింది. Therefore, the temple lands can not be alienated without the permission of the Hon'ble High Court as well as from the State Government. మేము అటువంటి అనుమతులు ఇవ్వడం లేదు. కాబట్టి భూములన్నీ ఏవిధంగా రికవరీ చేయాలనే దానిపైనా Land Protection Cell అనేది హైదారాబాద్ అపెక్స్ బాడీలో రిటైర్ట్ సీనియర్ పోలీస్ అధికారి ఆధ్వర్యంలో చేయాలనే ఆలోచన కూడా ఒకటి చేస్తున్నాం. కృష్ణా జిల్లాలోని గొల్లపల్లి గ్రామంలో దాదాపుగా 3400 ఎకరాల భూమిని గౌరవ సుప్రీంకోర్టులో వ్యాజ్యం వేసి రాబట్టుకోవడం జరిగింది. మాకు కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి, వాటిని ఎలా ఎదుర్కోవాలే అనే దానికి ప్రయత్నం చేస్తున్నాము. Strengthening the Legal Cell and Strengthening the Protection Cell పెట్టాలని నిత్యముగా రివ్యూ చేస్తున్నాం. దేవాదాయ భూములు గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి ఒక ఇంచు కూడా పరాధీనం కాలేదు. మేమింకా రికవరిలోనే ఉన్నాం. కాబట్టి, దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ గుళ్లను, భూములను పరాధీనం కాకుండా అన్ని చర్యలు

తీసుకుంటుంది. ఈమధ్య ఒక చట్టం కూడా చేయడం జరిగింది. భూములు ఎవరు ఎప్పుడు కొన్ననూ, సర్వీస్ ప్రొవైడర్స్ పేరుతో ఉన్న భూములు ఆ సర్వీస్ ప్రొవైడ్ చేసేంత వరకే ఉంటుంది. తరువాత ఉండదు. అటువంటి ప్రాపర్టీస్ కొన్ననూ కూడా వారికి ప్రాపర్ టైటిల్ చేరదు. " No person can possessing the better title" అనే కాన్సెప్ట్ క్రింద చట్టం చేయడం జరిగింది. కాబట్టి ఇప్పుడు ఎవ్వరూ కూడా ముందుకు వచ్చే ప్రశక్తి లేదు.

ఛైర్మన్ః స్పెషల్ సెల్ లాంటిది ఒకటి పెట్టండి.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, ఇప్పుడు ఏర్పాటు చేస్తున్నాం.

శ్రీ టి. భాను ప్రసాద రావు ( స్థానికసంస్థలు )ః గురుకుల ట్రస్టుకు ఉన్నటువంటి 670 ఎకరాల స్థలాన్ని దేవాదాయ శాఖ భూమిగా నోటిఫై చేశామని గౌరవ మంత్రి వర్యులు చెప్పడం జరిగింది. అదే గురుకుల ట్రస్టుల యొక్క 670 ఎకరాలలో ఈరోజుకు కూడా కొంతమంది పెద్దలు కొన్ని కళ్యాణ మండపాలను నిర్మించడం జరుగుతోంది. అటువంటి వాటిలో ప్రభుత్వానికి సంబంధించిన సమావేశాలు జరుగడంతో, ప్రభుత్వమే ఆ యొక్క కళ్యాణ మండపాలకి డబ్బులు చెల్లించడం జరుగుతోంది. మామూలుగా ఎండోమెంట్ స్థలంలో వారు ఫంక్షన్ హాల్స్ నిర్మించడమే తప్పు. కాని, ప్రభుత్వమే వారికి పేమెంట్స్ అయ్యే విధంగా చేస్తుంది. ఈ విషయం మీద కూడా గౌరవ మంత్రి వర్యులు సమాధానమివ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి ః దేవాదాయ శాఖ అధికారుల సంతకం లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా పాస్ పుస్తకాలు ఇతరులకు ఎలా ఇస్తున్నారు? ఉదాహరణకు గురజాల నియోజక వర్గంలో నాలుగు దేవాలయాలకు సంబంధించినటువంటి భూముల పాస్ పుస్తకాలు వేరే వారికి ఇచ్చారు. కాని డిపార్ట్‌మెంట్ వారికి ఇవ్వడం లేదు. కోర్టులో రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తున్నట్టు గౌరవ మంత్రి వర్యులు చెప్పింది సమంజసమే. కాని క్రింద పని చేస్తున్నటువంటి అధికారులే ప్రోత్సహించి వారితో కుమ్మక్కు అయిపోయి, మళ్లీ పేచీలు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానిపైన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః గౌరవ హైకోర్టు ఇచ్చినటువంటి ఆదేశం ద్వారా ప్రభుత్వం ఒక అంగుళం భూమి అమ్మాలన్నా, కోర్టు అనుమతి పొందాలనే విషయం చెప్పిన దానికి అభినందనీయం. గౌరవ మంత్రి వర్యులు ఒక ఇంచు కూడా అన్యాక్రాంతం కాలేదని అన్నారు. What is the scale for an "Inch" తిరుపతిలోని దేవస్థానం భూములల్లో పెద్ద, పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. అది మంత్రి

గారికి కూడా తెలుసు, గురుకుల ట్రస్టుల్లో 650 ఎకరాల్లో పెద్ద, పెద్ద కళ్యాణ మండపాలు నిర్మించుకొని పంక్షన్లు జరుపుకుంటున్నారు. What is the scale for an inch? That is my direct question?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, గురుకుల ట్రస్టు భూముల్లో నిర్మాణాలు జరిగిందన్నది వాస్తవం. దానిని దృష్టిలో పెట్టుకొని even the Court has ceased the matter. That is why the Court has given judgment and they have not directed for demolishing the buildings. They have given direction by collecting appropriate value. Therefore, we have constituted a Committee and fixed the value. It is a stupendous task and we are going to regularize the buildings. That is the main spirit of the Judgment. ఈ జడ్జిమెంటును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఎంక్రోచ్‌మెంట్స్ ఉన్నాయో? అక్కడ చిన్న, చిన్న గుడిసెలు కట్టుకున్నటువంటి బీద వారి గురించి కూడా ఆలోచిస్తున్నామని గతంలో జరిగిన సభలో కూడా గౌరవ ప్రతిపక్ష నాయకులైన శ్రీ దాడి వీరభద్ర రావు గారికి కూడా సమధానమివ్వడం జరిగింది. ఏవైనా ప్రత్యేకమైన సంస్థలు ఆక్రమణలో ఉంటే మా దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా రికవరీ చేసే ప్రయత్నం చేస్తాం.

MR. CHAIRMAN : The remaining two Questions i.e. 39 and 40 (6836 & Starred LCQ.No.40-D) are postponed at the request of the Member.

Now, the House is adjourned for 15 minutes Tea Break.

(Then, the House adjourned at 11-29 a.m.)

మ 12.00

(THE HOUSE REASSEMBLED AT 12.01 P.M.)
(HON'BLE DEPUTY CHAIRMAN IN THE CHAIR)

MR. DEPUTY CHAIRMAN: Now, we will take-up 'Special Mentions' and then 'Petitions'.

(సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములును ప్రత్యేక ప్రస్తావన గురించి ప్రసంగించమని గౌరవ డిప్యూట్ ఛైర్మన్ తెలియజేయగా, వారు సభలో లేనందున ముందుగా పిటీషన్స్‌కు సంబంధించిన అంశాలను చర్చకు చేపట్టారు)

**3. PRSENTATION OF PETITIONS**

SRI B. CHENGAL RAYADU: Sir, I am very happy to present this Petition. One Sri Sama Ravishankar has given a representation to be presented in the august House with a request to submit the Petition to the Committee on Petitions. I request you Sir, to kindly take into consideration this Petition.

MR. DEPUTY CHAIRMAN: Now, we will take-up Item No. II of Agenda.

## 4. PAPERS LAID

A copy of Amendment to the Andhra Pradesh Land Grabbing (Prohibition) Rules, 1988 issued vide G.O. Ms. No. 539, Revenue (Acts & Rules) Department, Dt. 25-8-2012, as required under Sub-Section (2) of Section 16 of Andhra Pradesh land Grabbing (Prohibition) Act, 1982.

MR. DEPUTY CHAIRMAN: Now, we will take-up Item No. III of Agenda.

## 5. MOTION ON ADDRESS BY THE GOVERNOR

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం కల్పించినందుకు తమకి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇంచుమించుగా బడ్జెట్‌కూడా ప్రవేశపెట్టబడింది. బడ్జెట్‌కు సంబంధించిన చర్చ జరిగే సమయంలో గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగం చేయడం కాకతాళీయమే అయినా ఒక రకమైనటువంటి వైచిత్రికి లోనైటువంటి సందర్భమని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ ప్రభుత్వానికి సంబంధించి గవర్నర్‌గారు చేసిన ప్రసంగాన్ని మనం ఒకసారి అవలోకించినట్లయితే, ప్రధానంగా కిరణ్‌కుమార్‌రెడ్డిగారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభమయ్యేనాటికి రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతికూల పరిస్థితులను అనుకూల పరిస్థితులుగా మార్చుకోవడం, ఆత్మవిశ్వాసంతోటి అనితర సాధ్యమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 2009 సంవత్సరం సెప్టెంబర్ 2వ తేదీనాడు జరిగిన ఒక ప్రధానమైన సంఘటన తరువాత ఈ రాష్ట్రంలో సంభవించినటువంటి ఉద్యమాలు కానీ, ప్రకృతి వైపరీత్యాలు కానీ చూసినపుడు రాష్ట్రం మొత్తం కూడా ఒక విధమైన అభద్రతా భావానికి లోనైన పరిస్థితులలో ఈ రాష్ట్ర పగ్గాలను తిరిగి గాడిలో పెట్టడానికి రోశయ్యగారు కానీ, కిరణ్‌కుమార్ రెడ్డిగారు కానీ చేసిన ప్రయత్నాలను మనం శ్లాఘించకుండా ఉండలేము. ఎప్పుడైతే రాజకీయపరమైన స్థిరత్వం, రాజకీయ పరంగా చిత్తశుద్ధితోటి నిర్వహించే కార్యక్రమాలు రాష్ట్రంలో ఉంటాయో అప్పుడే అభివృద్ధి కానీ, సంక్షేమం కానీ ప్రధానంగా ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉంటుంది. రాజకీయ పరమైన స్థిరత్వం లేనపుడు, రాష్ట్రం అల్లకల్లోలంగా ఉన్నపుడు, ప్రకృతి కూడా సహకరించనపుడు దిశా నిర్దేశంతోటి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్ళే అవకాశం కనిపించని పరిస్థితులలో సైతం పూర్తి ఆత్మవిశ్వాసంతో పనిచేశారు. ఏ స్థాయిలో కూడా ఆత్మ విశ్వాసాన్ని వదలకుండా ప్రజలు ఇచ్చిన మద్దతును ప్రజల సంక్షేమం కోసం, ప్రజల అభివృద్ధి కోసం మాత్రమే ముందుకు తీసుకువెళ్ళాలనే ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ఒకసారి చూసినపుడు కచ్చితంగా ప్రతిపక్షాలు సైతం ఈ రాష్ట్రంలో ఒక రాజకీయ స్థిరత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చేసినటువంటి. . . . .

(సభ్యులు శ్రీ చేరుపలి సీతారాములు సభకు హాజరైనందున ప్రత్యేక ప్రస్తావన గురించి ప్రసంగించమని గౌరవ డిప్యూటీ ఛైర్మన్ సూచించారు)

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ చేరుపల్లి సీతారాములు ః గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కొత్తపేట రైతుబజార్ దగ్గర చాలా కాలం నుండి మత్స్యకార్మికులు చేపలు అమ్ముకుని బ్రతుకుతున్నారు. వాళ్ళ వృత్తే చేపల వృత్తి. కొన్ని వందల కుటుంబాలు అక్కడ ఉన్నాయి. కానీ ఇటీవలి కాలంలో దిల్‌షుక్‌నగర్ వద్ద జరిగిన బాంబు పేలుళ్ళ తరువాత మెట్రో రైలు అభివృద్ధి చేస్తున్నారనే పేరుతో మునిసిపల్ కార్యాలయం, పోలీసులు వచ్చి మొత్తం అక్కడున్న మత్స్యకారుల చేపలన్నీ వేసుకుని పోయి వాళ్ళని నడిబజారులో వదిలిపెట్టిన పరిస్థితి ఉంది. వందల కుటుంబాలకు సంబంధించిన మత్స్య కార్మికులు సంవత్సరాల తరబడి అక్కడ చేపలు అమ్ముకుని జీవిస్తున్న వాళ్ళు ఉన్నారు. కానీ అదే సందర్భంలో చాలామంది ఇతరులకి కూడా అక్కడ వ్యాపారాలకు అవకాశాలు ఇచ్చారు. వాళ్ళంతా వ్యాపారాలు చేసుకుంటున్నారు. అలాగే శాశ్వత నిర్మాణాలను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కానీ మత్స్యకారులను మాత్రం బజారున పడేసిన పరిస్థితి ఉంది. అక్కడ రెండు ఎకరాల ఖాళీ స్థలం ఉంది. ఆ ఖాళీ స్థలంలో ఈ చేపలు అమ్ముకునే వారికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది. ఒక చేపల బజార్ ఏర్పాటు చేసి ఆ వందల కుటుంబాలు చేపలు అమ్ముకుని బ్రతకడానికి అవకాశం కల్పించాలని ఆ ప్రాంత మత్స్యకార్మికులంతా తమరికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా హోం మంత్రిగారి నియోజకవర్గం కాబట్టి వాళ్ళంతా వెళ్ళి హోం మంత్రిగారికి కూడా విజ్ఞాపన పత్రం ఇచ్చారు. వారు పరిశీలిస్తామని చెప్పారు. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మత్స్యకారులను బజారుకు వేసిన పరిస్థితి నుండి బయటపడేయాల్సిన అవసరం ఉంది. వాళ్ళకు జీవనభృతి కల్పించాల్సిన అవసరం ఉంది. దయచేసి రైతు బజార్‌లో ఉన్నటువంటి రెండు ఎకరాల ఖాళీ స్థలంలో చేపల బజార్ నిర్మించి మత్స్యకారుల ఉపాధి, భద్రత కల్పించేందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

మ.12.10

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు ః అధ్యక్షా, నిన్న మన ఆంధ్రప్రదేశ్‌లోని డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగస్తులు అందరూ కూడా ఈ బ్యాంకులను పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యొక్క

నిధులు, కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులు పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ గానీ, ప్రభుత్వ నిధులు ఏవైతే ఉన్నాయో, వీటిల్లో కనీసం 25 శాతం డిసిసిబి బ్యాంకులలో డిపాజిట్ చేసేటట్లుగానూ, వాటిని నిల్వ ఉంచేందుకు దాదాపు 1975వ సంవత్సరం నుంచి 2002వ సంవత్సరం వరకు ఆ విధానాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అమలవుతూ వచ్చింది. దురదృష్ట వశాత్తూ 2002లో ఆ సౌకర్యాన్ని రద్దు చేసినటువంటి కారణంగా డిసిసిబి బ్యాంకులు క్షేత్రస్థాయిలో వ్యవసాయదారులకు కావలసిన ఋణాలు, ఇతర మద్దతును ఇచ్చే దానిలో తీవ్రమైన అసౌకర్యం ఏర్పడుతోంది. స్వామినాథన్ కమీషన్ యొక్క నివేదికను అమలుచేస్తున్నటువంటి ప్రభుత్వం ఈ యొక్క వెసులుబాటును కూడా కల్పించినట్లయితే, రైతులకు, రైతు ప్రభుత్వానికి రైతులకు సహకరించే ఆవశ్యకతను గుర్తించినటువంటి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి, గతంలో ఉన్నటువంటి సౌకర్యాన్ని తిరిగి పునరుద్ధరించినందువల్ల 25 శాతం కనీస నిధులను డిసిసిబి బ్యాంకులలో నిల్వచేసుకునేందుకు వీలుగా ఆయా జీవోలను రాష్ట్రప్రభుత్వం వెంటనే తయారుచేసి, ఆ రకమైనటువంటి సౌకర్యం కల్పించాలి. మన ప్రక్క రాష్ట్రాలు అయిన ఒరిస్సా మొదలైన ఇతర రాష్ట్రాలలో కూడా ఇటువంటి విధానం అమలుజరుగుతోంది. మొత్తం డిసిసిబి బ్యాంకుల యొక్క నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఉదాహరణ రూపంలో ఉన్నటువంటి నేపథ్యంలో ఈ సౌకర్యాన్ని కోరుతూ, వారందరూ తీవ్రమైన మనోవేదనతో పెద్ద ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి మీ ద్వారా ఈ విజ్ఞప్తిని చేయవలసిందిగా స్పెషల్‌మెన్షన్‌ను కోరుతున్నాను. దీనితోపాటు, వాణిజ్య బ్యాంకులలో ఉన్నటువంటి ఉద్యోగులతో సరిసమానంగా, ఈ డిసిసిబి బ్యాంకులలో పనిచేసే ఉద్యోగస్తులకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా రాష్ట్రప్రభుత్వాన్ని ఆలోచించవలసిందిగా ఈ స్పెషల్‌మెన్షన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, నేను ఇప్పుడు ప్రస్తావించిన అంశాలు సంకుచితమైనటువంటి రాజకీయ ప్రయోజనాలను ఉద్దేశించి మాట్లాడినది మాత్రం కాదు. ప్రధానంగా రెండు, మూడు సంవత్సరాల క్రితం మనం అప్పుడు ఉన్న రాజకీయ పరిస్థితులను ఒకసారి చూసుకున్నట్లయితే, ఈ రాష్ట్రంలో అభివృద్ధి కానీ, సంక్షేమం కానీ మళ్లీ ఇలాగే కొనసాగే పరిస్థితి ఉందా? రాజకీయ పరిస్థితులన్నీ సజావుగా సాగే పరిస్థితి ఉందా అనే మాట మనందరం కూడా ఇందులో ఏ రకమైనటువంటి తారతమ్యాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ అనుకున్న మాట అధ్యక్షా ఇది. అయితే, 125 సంవత్సరాల పైబడి పార్టీ నిర్మాణ క్రియలు కానివ్వండి, అనంతర కాలంలో ప్రభుత్వ కార్యక్రమాలు కానీ, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, వాటిని సునాయాసంగా అధిగమించగలిగేటటువంటి శక్తి సామర్థ్యాలు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రంలో కానివ్వండి, ఈ రాష్ట్రంలో పరిస్థితులను సామాన్య స్థితికి తీసుకురావడానికి మళ్ళీ ప్రజలందరూ కూడా ఒక విశ్వాసంతో ముందుకు వెళ్ళడానికీ, ముఖ్యంగా ఈ రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వాన్ని ఏర్పరచడానికి చేసిన కృషిని మనందరం తప్పనిసరిగా శ్లాఘించాలనే మాటను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా శ్రీ

ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత 2004వ సంవత్సరం నుంచి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏవైతే కొనసాగాయో, వాటన్నింటినీ కొనసాగిస్తూనే, సమాజంలో ఇప్పటివరకూ సరైనటువంటి అవకాశాలు పొందనటువంటి వర్గాల వారు ఎవరైతే ఉన్నారో, ముఖ్యంగా దళిత వర్గాల వారు ఎవరైతే ఉన్నారో, వారికి న్యాయబద్ధంగా రావలసినటువంటి అంశాల మీద దృష్టి సారించి, ముఖ్యమంత్రిగారు కానీ, రాష్ట్ర మంత్రిమండలి కానీ, వారికి సంక్షేమం కలిగించాలనీ, వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఆలోచనతో చేసిన ప్రయత్నాలను మనందరం కూడా పార్టీలకు అతీతంగా అభినందించవలసిన అవసరం ఉందనే మాటను తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఖచ్చితంగా అందరం ఒక మాట నమ్మాలి, అది ఏ రాజకీయపక్షానికి అయినా సరే, అది ప్రభుత్వంలో ఉంటే, ప్రభుత్వ పరమైనటువంటి ప్రయోజనాలు, ప్రతిపక్షంలో ఉంటే ప్రతిపక్ష పరమైన రాజకీయ ప్రయోజనాలు ఉంటాయి. వీటిమేరకు ప్రతి ఒక్కరూ నడుచుకునేటటువంటి నేపథ్యం మనందరికీ తెలుసు. ప్రభుత్వం చేసేటటువంటి కార్యక్రమాలను విమర్శించడం, లేకపోతే, ప్రభుత్వాన్ని గాడిలో పెట్టాలనే ప్రయత్నం చేయడం ఇవి విపక్షాల యొక్క ఆలోచనా ధోరణి అయితే, ప్రభుత్వాన్ని అన్ని వర్గాల వారికి సంబంధించిన ప్రభుత్వంగా, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు వెళ్ళవలసిన బాధ్యతను అధికారంలో ఉన్న పార్టీ తప్పనిసరిగా పాటిస్తుందనే మాట కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేకసార్లు జరిగింది. నాకు తెలిసీ, ముఖ్యంగా నేను మాట్లాడే ప్రతి మాట ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు ఈ రోజు ఏవైతే సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో ప్రారంభించబడ్డాయో, అంతకు వేరే ప్రభుత్వాలు ప్రారంభించినవి కావవి. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ప్రారంభించినటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించి, వాటితోపాటు సామాన్య, దళిత రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను ఇందిరా జలప్రభ ద్వారా ప్రారంభించడం, అదేవిధంగా కౌలు రైతులకు అభయహస్తం కార్యక్రమాన్ని ప్రారంభించడం, మహిళలకు, రైతులకు కూడా వడ్డీలేని ఋణాలను ఏర్పాటు చేయడం, వీటన్నింటికంటే మించి ప్రధానమైన కార్యక్రమం దళిత వర్గాల వారికి ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్ అనే కార్యక్రమాన్ని చాలామంది చాలా సందర్భాలలో చెప్పారు. ఏ పక్షం కూడా దీనిని కోరలేదు అనడానికి లేదు. దీనిని ప్రతి పక్షం వారు కోరిన మాట వాస్తవమే. అయితే, దానిని కార్యరూపంలోకి తీసుకురావడానికి, దానికి అవసరమైన విధి, విధానాలను ఏర్పాటు చేసుకోవడానికి, అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి, సమకూర్చడం మాత్రమే కాకుండా, వాటిని కేటాయించడానికి, కేటాయించడం మాత్రమే కాకుండా వాటిని ఖర్చుచేయడానికి ఒక ప్రత్యేకమైన కార్యాచరణ పథకాన్ని ఏర్పాటుచేసుకోవడానికి గుండె ధైర్యం కావాలి. అది మెండుగా ఉన్న పార్టీ ఏదైనా ఉంటే, అది మా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్న మాటను ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఎవరు దీనిని మాట్లాడారు, ఎవరు దీనిని ప్రజలలోకి తీసుకువెళ్ళారు అనే మాటను ప్రక్కన పెడితే, ఎవరు దీనిని కార్యాచరణలోకి తీసుకువచ్చారనేది చరిత్రలో నిలిచిపోయేటటువంటి మాటగా మనం చెప్పుకోవాలి. ఆ రకంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత, ఆదివాసీ వర్గాల వారికి సమున్నతమైన స్థానాన్ని కల్పించిన

ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో ఉన్న మన కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందనే మాటను మరొక్కసారి తమ ద్వారా మనవిచేస్తున్నాను. అయితే, ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు సాధారణంగా, ఏ ప్రభుత్వం అయినా సరే, అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించాలనే ప్రయత్నిస్తుంది. అయితే, ఆచరణలోకి వచ్చేసరికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాల్టి వరకూ కూడా 90 సంక్షేమ కార్యక్రమాలను లేక అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఒక 10 కార్యక్రమాలను మాత్రం ఆదాయ వనరులను పెంచుకునే కార్యక్రమం ఏర్పాటు చేశారు. అది కూడా ఎందుకంటే, ప్రభుత్వం నడపడానికి ఆదాయం కావాలి. ఎందుకంటే, నేను విపక్షాలని కూడా తప్పు పట్టలేదు. కాకపోతే, ఆ ఒక్క 10 కార్యక్రమాలను పట్టుకుని, ప్రభుత్వాన్ని తూర్పారబట్టాలనే విధానం ఏదైతే ఉందో, అది మాత్రం సమర్ధనీయమైనటువంటిది కాదని నేను ఈ సందర్భంగా మీ ద్వారా మనవి చేస్తున్నాను.

12.20pm

ముఖ్యంగా ఈ రాష్ట్రంలో చేస్తున్నటువంటి కార్యక్రమాలను ఒకసారి గతంతో పోల్చుకుంటే – ఏ పక్షాన్ని, ఏ పార్టీని, ఏ ప్రభుత్వాన్ని విమర్శించడం నా ధ్యేయం కాదు, కాకపోతే మనం ఒకసారి బేరీజు వేసుకుంటే, కొన్నేళ్ల క్రితం ప్రభుత్వంలో ఉండే నాయకుల ధోరణి వేరు, ఈరోజు ప్రభుత్వంలో ఉండే నాయకుల ధోరణి వేరు. దానికి కేవలం నాయకుల ఆలోచన విధానంలో వస్తున్న మార్పు మాత్రమే కారణం కాదు, ప్రజల్లో వస్తున్న చైతన్యం కూడా కారణమే. ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే రాజకీయం తప్పితే, రాజకీయ నాయకుల స్వార్ధ ప్రయోజనాల కోసం రాజకీయాలు కాదనే మాట స్పష్టంగా వినబడుతున్న నేపథ్యంలో, ప్రతి విషయంలో కూడా ప్రజలు తమకు ఏమి కావాలి, తమకి ప్రభుత్వం ఏమి చేయాలో వాళ్లే నిర్ధేశించే స్థాయిలో ప్రజల చైతన్యం ఈరోజు పెరిగింది. ఎవరైతే, ఏ ప్రభుత్వమైతే, ఏ రాజకీయ నాయకుడైతే ప్రజలకు ఏమేరకైతే చైతన్యం పెరిగిందో ఆ మేరకు తన స్థాయిని పెంచుకుంటేనే , తమ కార్యక్రమాలను విస్తరింప చేసుకోగలుగుతేనే, ఆ పార్టీకి ఆ ప్రభుత్వానికి పది కాలాల పాటు నిలబడే అవకాశం ఉంటుందనే మాటను మనం నమ్ముతాం . ప్రజల్లో వచ్చిన చైతన్యాన్ని ఆసరాగా చేసుకుని, ప్రోది చేసుకుని, ఆ చైతన్యం ఆధారంగా అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువగా వెళ్లినటువంటి ప్రభుత్వం కిరణ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దానికి ఉదాహరణగా చెప్పాలంటే, ఈ రాష్ట్రంలో జరిగినటువంటి అనేక కార్యక్రమాలను మనం చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో నేను ప్రత్యక్షంగా పాల్గొన్న, పది మంది దళితులకు ఉపయోగపడిన కార్యక్రమం ఏదంటే అది జలప్రభ కార్యక్రమం . సాగులో లేని భూములు ఏవైతే ఉన్నాయో, వాటిల్లో ఎప్పటి నుంచో చిన్నా చితకా కార్యక్రమాలు చేసుకుని, రెండు పూటలా తినే అవకాశం లేకపోయినా, ఏదో ఒక పూట తినే పరిస్థితుల్లో, కడుపు మాడ్చుకుని ఉంటున్న దళితులు ఎవరైతే ఉన్నారో, వాళ్లు భూమిని సాగు చేసుకునే వాతావరణం కల్పించడం, ప్రధానంగా బోర్ల ద్వారా నీటి సౌకర్యం కల్పించడంతో వాళ్లు కూడా ఇతర వర్గాల రైతులతో సమానంగా సాగు చేస్తూ, మేము

కూడా దిగుబడి పెంచుకోగలం అనే ఆత్మవిశ్వాసం దళిత రైతుల్లో ఈ ఇందిరా జలప్రభ కార్యక్రమం ద్వారా కలిగించడం జరిగింది. మా ప్రాంతంలో వెంకట్‌నగర్‌లో అనేక మంది దళిత రైతులు, దళిత కౌలుదారులు అనేక వందల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చి, వాళ్లంతా ఆత్మవిశ్వాసంతో ఉన్న పరిస్థితిని చూసి – యస్, ఇది కరెక్ట్, ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో ఈ కార్యక్రమం పేద ప్రజలకు ఉపయోగపడుతోందనే మాట మేమందరమూ కూడా నమ్మాం . రైతాంగం పట్ల ఈ ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో చిత్తశుద్ధి ఉందనే మాట 2004 నుంచీ చూస్తూనే ఉన్నాం . 2004 లో రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం, ఉన్న బకాయిలను రద్దు చేయడం జరిగింది . కిరణ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం , ఇందిరా జలప్రభ తీసుకొచ్చింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులు కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో ఉన్నారు. వారిని ఆదుకోవాలనే ఆలోచనతో ఎన్నడూ లేని విధంగా ఇన్‌పుట్ సబ్సిడీని పెంచడం జరిగింది. ఆరువేల రూపాయలున్నది మహా అయితే 8వేలు అవుతుందని అనుకుంటాం గానీ, ఎకాఎకిన పది వేల రూపాయలకు పెంచిన రైతు పక్షపాత ప్రభుత్వం ఏదైనా ఈ దేశంలో ఉందంటే అది ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని మనవి చేస్తున్నాను.

గవర్నర్ ప్రసంగంలో అనేక అంశాలు స్పృశించారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నం చేసినా, ఎంతమేరకు సఫలీకృతం అయినప్పటికీ కూడా, ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమాలు ఇంకా కొన్ని మిగిలే ఉంటాయి. ప్రభుత్వమన్నది ఒక పెద్ద వ్యవస్థ. అపారమైన కోర్కెలున్న వ్యవస్థలో, పరిమితమైన వనరులతో వాటిని సమన్వయం చేసుకుంటూ, పరిమితమైన వనరులతో అపారమైన కోర్కెలను తీర్చే విధంగా ప్రభుత్వం ఎప్పుడు బాగా చేయగలుగుతుందో అప్పుడు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈరోజు ఖచ్చితంగా చెప్పగలను, రాజకీయపరమైన అంశాలను పక్కన పెడితే, ఈరోజు ప్రజల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొన్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

గవర్నర్ గారి ప్రసంగం ఈరోజున్న పరిస్థితిని కళ్లకు కట్టినట్లుగా చూపించింది. ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాలు గానీ, రాబోవు రోజుల్లో చేసే కార్యక్రమాలు గానీ, వాటన్నింటినీ ఒకసారి స్పృశించినపుడు, ఈ రాష్ట్ర భవిష్యత్తు ఏవిధంగా ఉండబోతోందో తన ప్రసంగంలో గవర్నర్‌గారు చెప్పడం జరిగింది. బడ్జెటులో అనేక రాయితీలను ప్రకటించిన విషయాన్ని మనం చూడడం జరిగింది. ఈ రకంగా రాష్ట్ర ప్రభుత్వం అందరి సంక్షేమం, అభివృద్ధి చూడడానికి చేస్తున్న ప్రయత్నాన్ని తప్పకుండా కొనియాడాలి. అయితే ఇంకా కొన్ని కార్యక్రమాలను పదునుగా చేయవలసిన అవసరం వుంది. రాజకీయపరమైన ఆలోచనతో, రాజకీయ చిత్తశుద్ధితో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టవచ్చు, కానీ వాటిని అమలు చేసే విషయంలో కొన్ని లోపాలున్నాయి. ఏ ఉద్దేశ్యంతో, ఏ లక్ష్యంతోనైతే మనం ఒక కార్యక్రమాన్ని మనం

ఏర్పాటు చేసుకున్నామో, ఆ కార్యక్రమ ఫలితాలు చివరి వ్యక్తి వరకు అందేలా ఈ లోపాలను సవరించుకుంటూ వెళ్లవలసిన అవసరాన్ని మనం గుర్తించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల ఫలితాలను ఇప్పటి వరకు అవకాశాలు పొందని దళిత వర్గాలు, వెనుకబడిన వర్గాలకు అందించడం ద్వారా ఈ ప్రభుత్వం పూర్తిగా దళిత వర్గాలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు, రైతులు, యువకుల పక్షపాత ప్రభుత్వం అనే విధంగా ముందుకు వెళ్లాల్సిన అవసరాన్ని మరొకసారి ఈ సభ ద్వారా గుర్తు చేస్తూ , గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చిందుకు మీకు నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను, నమస్కారం .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లీ) ః అధ్యక్షా, రాజ్యాంగ ప్రతినిధి, రాష్ట్ర గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు మొట్టమొదటగా మీకు, సభకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను విషయాలపై క్లుప్తంగా మాట్లాడుతాను. ఒక లెజిస్లేటర్‌గా నా భావాలు చెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ అవకాశాన్ని తీసుకుంటున్నాను. ఎవరు ఆ ఛైర్‌లో ఉన్నా, రాజ్యాంగ ప్రతినిధిని గౌరవించుకోవలసిన బాధ్యత మనందరి మీద వుంది. స్పీకర్ మరియు ఛైర్మన్ పదవులు రాజ్యాంగపరమైన పదవులు . లెజిస్లేచర్ అన్నది constitutional institution. లెజిస్లేటర్స్‌గా, శాసనాలు చేసే వ్యక్తులుగా మనం బాధ్యతతో, గౌరవంగా వ్యవహరించాలి. బడ్జెటు సమావేశాలలో బడ్జెట్ ప్రజెంటేషన్‌కు ముందు, సమకాలీన కాలంలో ఏ ప్రభుత్వం ఉన్నా, గవర్నర్‌గారు చేసే ప్రసంగం రాష్ట్రానికి దశ, దిశా నిర్ధేశించే ఒక దిక్సూచి లాంటిది. నా ప్రభుత్వ తీరు ఇలా వుందనే ఉద్దేశ్యంతో ప్రసంగం చేస్తారు. ఎవరికి ఏ ఎజెండాలున్నా, రహస్య ఎంజెండాలున్నా, పొలిటికల్ ఎజెండాలున్నా, వారికి ఇష్టమున్నా లేకపోయినా, with in the frame లో పని చేయవలసి ఉంటుంది. తమ హక్కులకు భంగం కలిగిందని లెజిస్లేటర్స్ భావిస్తే నిరసనలు తెలియజేయడానికి అనేక రకాలైన ఫోరమ్స్ ఉన్నాయి. కానీ రాజ్యాంగ ప్రతినిధి అయిన గవర్నర్ గారు సభలో ప్రసంగిస్తున్నపుడు కొన్ని పార్టీలు, కొంత మంది వ్యవహరించినటువంటి తీరు చాలా బాధాకరం . దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పేపర్లు విసిరేయడం, రకరకాలుగా గవర్నర్ మీదకు రావడం, ఇది మంచి సాంప్రదాయం కాదు. దేశంలో ఎక్కడ జరిగినా, ఎవరి హయాంలో జరిగినా అటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదు. జరిగిన సంఘటనపై మీ సమక్షంలో చర్యలు తీసుకోవాలి, రికార్డులను స్ట్రెయిట్ చేయాలి. ఇష్యూస్ ఏమున్నప్పటికీ కూడా, రాజ్యాంగ ప్రతినిధిని మనం గౌరవించకపోతే ఈ వ్యవస్థను మనం కించపరిచినట్లవుతుంది. మొట్టమొదటగా నా ప్రయత్నం – ఒక లెజిస్లేటర్‌గా నిరసన వ్యక్తం చేస్తూ బాధతో చెబుతున్నటువంటి అంశం ఇది. ఎవరికి ఏదైనా ఉండవచ్చు కానీ చెప్పే విధానం ఒకటి ఉంటుంది. మనల్ని మనం గౌరవించుకోవాలి, రాజ్యాంగ వ్యవస్థను గౌరవించుకోవాలి. రాజ్యాంగ ప్రతినిధులను గౌరవించుకోవాలి. లెజిస్లేటివ్ సిస్టంను గౌరవించుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆరోజు జరిగినటువంటి సంఘటన ఎప్పుడూ పునరావృతం గాకుండా, , ఛైర్మన్ గారు

మరియు స్పీకర్ గారు – ఆరోజు ఎవరైతే లెజిస్లేటర్స్ ఆవిధంగా వ్యవహరించారో వారి నుంచి అవసరమైతే on record explanation call for చేసి, చిన్నగా, డిగ్నిఫైడ్‌గా మందలిస్తే బాగుంటుందని నా సూచన. ఆ రకంగా చేస్తే అది ఆరోగ్యకరమని నేను తెలియజేస్తున్నాను.

12.30pm

ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా యువకుడైన శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి సారధ్యంలో అనేక మైలురాళ్లను దాటిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను తీసుకురావడం, దానికి చట్టబద్ధత కల్పించడం ఈ రాష్ట్రప్రభుత్వం యొక్క ఘనత అని చెబుతున్నాను. ఇది ముదావహమైన చర్య. అదే విధంగా స్వయం సహాయక బృందాల విషయానికి వస్తే – జైపూర్ డిక్లరేషన్‌లో కోట్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత పెద్ద ఎత్తున చేస్తున్న కార్యక్రమం ఇది. దాదాపు 13.62 లక్షల గ్రూపులను, కోటి నలభై ఆరు లక్షలమంది సభ్యులతో నడిపిస్తున్న కార్యక్రమంలో ఇందిరమ్మ క్రాంతి పథం ద్వారా వచ్చే జూలై నుండి వడ్డీ లేని ఋణాలను ఇచ్చే విధంగా ఈ రాష్ట్రప్రభుత్వం చేస్తున్నది. ఇది నిజంగా మహిళా సాధికారతకు తీసుకున్న అడుగుగా నేను శ్లాఘిస్తున్నాను. అదే విధంగా రైతులకు పంట మీద వడ్డీ లేని ఋణాలను అందించి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని ఫోకస్ చేస్తూ తీసుకున్న చర్యలు అనేకం ఉన్నాయి. అందువల్లనే నిన్నటి చర్చను ఎవరు ఏ విధంగా అనుకున్నా గ్రామంలో ఉన్న వ్యవసాయదారుడు మాత్రం నా గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదనేది ఎస్టాబ్లిష్ అయిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రతిపక్షాలు కూడా నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలి. ప్రతి దానికి విమర్శించడమే పనిగా పెట్టుకోకుండా ఉండాలని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ ప్రభుత్వం రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ పెంచింది. అందుకు సహకరించిన కేంద్రప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. చిత్తూరులో మాన్యుఫాక్చరింగ్ ఎకనమిక్ జోన్స్‌ను ఏర్పాటు చేయడమయింది. (National Investment and Manufacturing Zone) N.I.M.Z చిత్తూరు మెదక్ జిల్లాలలో వీటిని ఏర్పాటు చేసినందుకు యు.పి.ఏ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ప్రధానమంత్రి శ్రీ మన్‌మోహన్ సింగ్ గారికి ఈ సభ ద్వారా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. This is first of its kind దాదాపు 30 వేల కోట్ల రూపాయలతో 6 లక్షలమందికి కొత్త ఉద్యోగాలను ఇచ్చే (National Investment and Manufacturing Zone) N.I.M.Z స్కీము కింద రెండు మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు వస్తున్నందుకు మనస్ఫూర్తిగా

అభినందనలు తెలియచేస్తున్నాను. హాండ్‌లూమ్స్ సెక్టారుకు Revival Reform Restructure (RRR) పేరుతో రూ.104కోట్లు మొట్టమొదటిసారిగా ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఇరిగేషన్‌కు, స్వయం సహాయక బృందాలకు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమానికి, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, రైతులకు ఉచిత విద్యుత్తునందించడంతో సహా మొత్తం మీద అన్ని రంగాలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెడుతున్నది. అనేక ప్రకృతి వైపరీత్యాలవల్ల విద్యుత్తు రంగంలో సంక్షోభం వచ్చినప్పటికీ దానిని కూడా అధిగమిస్తామనే దృఢ సంకల్పంతో ఉన్నటువంటి ఈ ప్రభుత్వానికి అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ సభ ద్వారా విద్యుత్తు కొరతను అధిగమించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేవలం విమర్శకొరకే విమర్శ చేయడం కాకుండా సహృదయంతో ప్రతిపక్షాలు అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇటీవల ఇండిస్ట్రియల్ సమ్మిట్ జరిగినప్పుడు మన రాష్ట్రంలో అనేక పరిశ్రమలను స్థాపించుటకు ఔత్సాహికులు ముందుకు రావడం జరిగింది. రాష్ట్రంలో వృద్ధి రేటు కూడా ఆశావహంగా, సహేతుకంగా ఉన్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇటీవల బాంబ్ బ్లాస్ట్ కారణంగా జరిగిన దుర్ఘటన గురించి అందరం బాధపడ్డాము. టెర్రరిజమ్ అనే భూతం మీద ఉమ్మడిగా పోరాడవలసిన అవసరమున్నది. మతతత్వం, టెర్రరిజం ఈ దేశానికి పట్టినటువంటి పీడ అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇందిర జల ప్రభ వంటి అనేక మంచి కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టడం జరిగింది. గవర్నరు గారు మన రాష్ట్రానికి దిక్సూచి వంటి వారు. ప్రతిపక్షాలవారు కూడా నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తూ, ఈ రాష్ట్ర ప్రగతిలో, రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగస్వాములై ప్రజలకు జవాబుదారీగా ఉండాలి తప్పితే కేవలం క్రిటిసిజమ్ కొరకే క్రిటిసిజమ్ చేయకుండా ఉండాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మెట్రో రైలు లాంటి అంశాలు, "మార్పు " అనే కొత్త స్కీము వంటివి, హెల్త్ సెక్టారులో తీసుకువచ్చిన కార్యక్రమాలు ఆదర్శవంతమైనవని పేర్కొడంలో అతిశయోక్తి లేదు. అదే విధంగా, స్వావలంబన పేరుతో, రాజీవ్ విద్యా జీవన్ పేరుతో నాలుగున్నర లక్షల ఎస్సీ విద్యార్థులు, 75 వేల ఎస్టీ విద్యార్థులకు మేలు జరుగుతున్నది. విద్యకు పెద్ద పీట వేసి విద్యా హక్కు చట్టం తీసుకు రావడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమైంది. ఆధార్ కార్డుల విషయంలో గానీ, మీ సేవ కార్యక్రమంలో first of its kind మన రాష్ట్రం మొదలుపెట్టడం జరిగింది. బయో డైవర్శిటీ ఇంటర్నేషనల్ సెమినార్, ప్రపంచ తెలుగు మహాసభలను జరుపుకోవడం శుభ పరిణామం. దృఢ సంకల్పంతో, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారి సమర్ధవంతమైన నాయకత్వంలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తూ అందరూ సహకరించవలసిందిగా కోరుతూ, గవర్నరు గారు సమర్పించిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నరు గారిని గౌరవించుకుంటే మనల్ని మనం

గౌరవించుకున్నట్లు, మన వ్యవస్థను గౌరమించుకున్నట్లు అని ఈ సందర్భంగా మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ముగిస్తున్నాను. జైహింద్.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (మెదక్, నిజామబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రోజు గౌరవ సభ్యులు శ్రీ సుధాకర రెడ్డి గారు మాట్లాడుతూ, గవర్నరు గారి ప్రసంగం సందర్భంలో జరిగినటువంటి తీరును తప్పు పడుతూ ఇది మంచి సాంప్రదాయం కాదని మాట్లాడడం జరిగింది. ఈ రోజు తెలంగాణాలో పరిస్థితి చూస్తే రైతులు ఆత్మహత్యలతో, బ్రతుకు తెరువుకోసం వలసలతో, పసిపిల్లల అమ్మకాలతో, ఫ్లోరైడ్ నీటి త్రాగి రోగాలతో, ఎడతెగని అప్పులతో తెలంగాణా ప్రజలు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. గవర్నరు గారి ప్రసంగంలో చివరిగా గవర్నరు గారు మాట్లాడుతూ – "ప్రజా ప్రతినిధులందరూ ప్రభుత్వ పథకాలలో భాగస్వాములు కావాలని మనసారా కోరుకుంటున్నాను, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అందరి సహకారం ఆశిస్తున్నాను, మనమందరం సమష్టిగా కృషి చేద్దామని" విజ్ఞప్తి చేయడం జరిగింది.

12.40 PM

నేను ఒకే విషయాన్ని అడుగుతున్నాను. తెలంగాణలో సుపరిపాలన, సమన్యాయ పరిపాలన కొనసాగుతోందా అని ఈ ప్రభుత్వాన్ని తమరి ద్వారా అడుగుతున్నాను. తెలంగాణ కోసం 56 సంవత్సరాల నుంచి ఉద్యమం జరుగుతోంది. పుట్టిన నేల, కన్నతల్లి కన్నా గొప్పది. ఈ భూప్రంపంచం మీద, ఈ విశ్వంలో అన్నింటికంటే తెలంగాణ అంశం మాకు అత్యంత ప్రీతిపాత్రమైన అంశం. మా తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ప్రజల జన్మహక్కు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనేది చట్టబద్ధమైన, న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్ష. దానికోసం ఇప్పటివరకూ దాదాపు వెయ్యిమంది విద్యార్థులు ఆత్మత్యాగాలు చేశారు. మొత్తం ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక రకాల పోరాటాలను కూడా చేయడం జరిగింది. సకల జనుల సమ్మె జరిగన సమయంలో రాష్ట్రంలో మొత్తం పరిపాలన స్తంభించిపోయి ముఖ్యమంత్రిగారికి కూడా జీతం ఇవ్వనటువంటి పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ కోసం ఇంత పెద్ద ఎత్తున గొప్ప పోరాటాలు జరుగుతూ ఉంటే, తెలంగాణ అంశం అనేది గవర్నరు గారి ప్రసంగంలో చోటు చేసుకోకపోవ డం ఏ రకంగా దానిని సమర్థించవచ్చని మేము ప్రశ్నిస్తున్నాము. నేడు తెలంగాణ ప్రాంతంలో జీవన విధ్వంసం, అణచివేత, వివక్ష కొనసాగుతున్నాయి.

వోల్టేర్ అనే సామాజిక తత్వవేత్త యిచ్చిన ఒక కొటేషన్‌ను ఈ సందర్భంగా నేను ఉదహరిస్తున్నాను. "అధికారం మంచి కోసం నిలవనపుడు, అవిశ్వాసం అంకురిస్తుంది. అది పెరిగి పెద్దదై అధికారాన్ని కూలదోస్తుంది." తెలంగాణ ప్రాంతంలో నేడు అణచివేత, వివక్ష చాలా అధికమయ్యాయి. అందుచేతనే విడిపోదామనే ఆలోచనలు అంకురించాయి. తెలంగాణలో సమపరిపాలన, సుపరిపాలన లేకపోవడం వల్ల, గవర్నరు గారి ప్రసంగంలో తెలంగాణ అంశం చోటుచేసుకోకపోవడం వల్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి శాసనసభ్యులుగా మాయొక్క ఆవేదనను, ఆకాంక్షను మేము ప్రజాస్వామ్య పద్ధతిలో ఆనాడు మేము వినిపించడం జరిగింది. అంతేగానీ, గవర్నరు గారిని అవమానించడమో, గవర్నరు గారి నిర్ణయాన్ని చిన్నచూపు చూడడమనే ఉద్దేశ్యమో మాకు ఏనాడూ లేదు. అందుచేతనే మాకు ఈ చట్టసభలమీద, రాజ్యాంగం మీద, సంప్రదాయాలమీద మాకు అత్యంత విశ్వాసం, గౌరవం ఉన్నాయి. మేము కోరుతున్నది తెలంగాణ రాష్ట్రం. అది కొత్తగా కోరుకున్నటువంటి అంశం కాదు. ఇది చిన్న రాష్ట్రం సమస్య కాదు. ఇదివరకే చరిత్రలో ఉన్న రాష్ట్రం యొక్క సమస్య. వెనుకబాటుతనం కాక, ఆత్మ గౌరవం కోసం, స్వయం పాలన కోసం పోరాటం ఇది. వివక్ష కొనసాగి అణచివేత జరుగుతోన్న పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం ప్రారంభమయింది.

ఆనాడు శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆత్మార్పణం చేసుకుంటే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ త్యాగమూర్తి స్ఫూర్తితో, ఆయనను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నేడు మేము పోరాడడం జరుగుతోంది. ఒక శ్రీ పొట్టి శ్రీరాములుగారు చనిపోతే ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినపుడు, భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే కాబోయే జాతిరత్నాలైన వెయ్యిమంది విద్యార్థులు చనిపోతే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకపోవడానికి గల ఆంతర్యం ఏమిటని మేము ఆవేదన చెంది ఆ రకంగా మేము గవర్నర్ గారిని ప్రశ్నించడం జరిగింది. సమైక్య రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ ప్రజలు ఆంధ్రప్రాంత ప్రజలతోపాటు సమానంగా లేకపోయినా, సంతోషంగా మాత్రం లేరు. వారు ఉన్నత స్థాయికి చేరుకోకపోయినా ఉన్న స్థాయిని కోల్పోవడం జరిగింది. తెలంగాణ ప్రాంత వ్యవసాయమంతా విద్యుత్‌పై ఆధారపడి ఉంది. తెలంగాణ ప్రాంతంలో కరెంటు కోతలు కొనసాగుతున్నాయి. గోదావరి నీరు, గోదావరిఖని బొగ్గు తెలంగాణ ప్రాంతానికి చెందినవి. గోదావరి నీటితో, గోదావరిఖని బొగ్గుతో తయారయ్యే విద్యుత్‌కోసం నేడు తెలంగాణ ప్రజలు బిచ్చగాళ్లలా ఎదురుచూడ వలసి వస్తోంది. ఇదేనా సమన్యాయ పాలన.

నేడు విద్యాపరంగా చూసినట్లయితే, నాలుగు జిల్లాలున్న రాయలసీమ ప్రాంతంలో నాలుగు మెడికల్ కళాశాలలుంటే, పది జిల్లాలున్న తెలంగాణ ప్రాంతంలో నాలుగు మెడికల్ కళాశాలలు ఈ మధ్యనే ఏర్పాటు చేయబడ్డాయి. నాలుగు జిల్లాలున్న రాయలసీమ ప్రాంతంలో మూడు జె.యన్.టి.యు.లు ఉంటే పది జిల్లాలున్న తెలంగాణ ప్రాంతంలో రెండు జె.యన్.టి.యు.లను తెలంగాణ ఉద్యమం వచ్చిన

తరువాత ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్క క్రిష్ణా జిల్లాలో ఉన్న ఎయిడెడ్ పాఠశాలల సంఖ్య మొత్తం తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాల్లో కలిపినా లేదు. ఒక్క గుంటూరు జిల్లాలో ఉన్న జూనియర్ కళాశాలల సంఖ్య మొత్తం తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాల్లో కలిపినా లేదు. అందుకోసమే తెలంగాణ కోసం పోరాటం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సమస్య అనేది ఏ వ్యక్తికో, ఏ పార్టీకో, ఏ సామాజిక వర్గానికో సంబంధించిన సమస్య కాదు. 56 సంవత్సరాలనుండి కోస్తాంధ్ర భూస్వాముల పెట్టుబడుదారుల, సంపన్న వర్గాల చేతిలో దోపిడీకి గురవుతూ, మోసపోతున్న సమస్య ఇది.

ఒక ప్రాంతం మరొక్కసారి స్వాతంత్ర్యాన్ని కోల్పోయినటువంటి సందర్భం. తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రలో కలిపిన తరువాత పరాయిపాలన కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగుతోన్న పరిస్థితులున్నాయి. తెలంగాణ ప్రాంతంలో సుసంపన్నమైన భాషా సంస్కృతులున్నాయి. గలగలపారే క్రిష్ణా, గోదావరి నదులున్నాయి. వేలాది ఎకరాల సారవంతమైన భూములున్నాయి. వేలాది కిలోమీటర్ల నదీతీరప్రాంతమున్నది. ఈ ప్రాంతంలో బ్రహ్మాండమైన అటవీ సంపద, ఖనిజ సంపదలున్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మంచి పంటలు పండడానికి కావలసిన సమశీతోష్ణ స్థితిని ఈ ప్రాంతం కలిగి ఉన్నది. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనేటటువంటి తెలంగాణ నేడు ముక్కోటి గాయాల నేల అయిపోయింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించి ఇంతవరకూ ఏర్పాటు చేయలేకపోయిన ప్రభుత్వ వైఫల్యాన్ని మేము నిరసన రూపంలో ఆనాడు తెలియజేశాము. అందుకోసమే ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు ఎంత మాత్రం న్యాయం జరుగదు గాక జరుగదు అనే భావన కలిగిన తర్వాతనే పూర్వపు రాష్ట్రాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ఉద్యమాన్ని మేము చేస్తున్నాము. వందల సంవత్సరాలు చరిత్రలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడదీసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయమని కోరడం లేదు. వందల సంవత్సరాలు వేరువేరుగా ఉన్నటువంటి తెలంగాణను, ఆంధ్రలో కలిపి ఏర్పాటు చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించి పూర్వపు రాష్ట్రాన్ని పునరుద్ధరించాలని మేము కోరుతున్నాము. నిజాం పరిపాలన నుండి విముక్తి పొంది, 1948 నుండి హైదరాబాద్ రాష్ట్రంగా అభివృద్ధి కొనసాగుతూ నడుస్తున్నటువంటి క్రమంలోపల తెలంగాణపై కన్నేసి ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని భావించి గారడి విద్యలతో, మాయమాటలతో, పెద్ద మనుషుల ఒప్పందంతో తెలంగాణను ఆంధ్రలో కలుపుకున్న పరిస్థితి. ఆస్తులు ఆంధ్రలో కలుపుకుంటే నేడు తెలంగాణకు పస్తులు దిక్కవుతున్నాయి. "తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రలో కలిపితే అది దోడిడీకి గురవుతుందని, ఆంధ్రులకు అది వలసగా మారిపోతుందని ఆనాడు స్వర్గీయ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పారు.

12.50PM.

ఆంధ్రుల విశాలాంధ్ర నినాదం వెనుక వారి దురాక్రమణల ఉద్దేశ పూర్వక సామ్రాజ్య వాద కాంక్ష ఇమిడి ఉన్నదని ఆరోజే చెప్పారు. అదే ఈరోజు జరుగుతున్నది. తెలంగాణాను ఆంధ్రలో కలిపినప్పుడు దోపిడికి గురి అవుతామని చెప్పి అనుమానాలుండేవి కాని 56 సంవత్సరాల తరువాత ఈరోజు అనుభవ పూర్వకంగా తేలిపోయింది. దీని కోసం ఆమరణ నిరాహార దీక్షలు జరిగాయి, ప్రాణ త్యాగాలు కొనసాగుతున్నాయి, పరిపాలన అంతా స్థంభించి పోయింది, రాష్ట్ర క్యాబినెట్‌లో గాని పరిపాలన రంగంలో గాని ప్రత్యేకమైన దారులు ఏర్పడి, ప్రత్యేకమైన శిబిరాలుగా ఏర్పడిన పరిస్థితిని గతంలో మనం చూడడం జరిగింది. తెలంగాణా కోసం ఉద్యమం జరుగుతున్న సమయంలో తెలంగాణా అంశం గవర్నర్ గారి ప్రసంగంలో లేకపోవడాన్ని నేను తీవ్రంగా ఆక్షేపించడం జరిగింది. తెలంగాణా అంశం కేంద్ర పరిశీలనలో ఉన్నదని, కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన అంశమని చెప్పి ఒక్క వాక్యం చేర్చే అవకాశం లేకుండా పోయిందా? అలా ఒక్క మాట చెప్పించలేరా? అధ్యక్షా. గవర్నర్ గారి ప్రసంగం మొత్తం జాగ్రత్తగా చదివినప్పుడు తెలంగాణా అనే నాలుగు పదాలు ఎక్కడ కూడా రాకుండా గవర్నర్ గారి ప్రసంగాన్ని జాగ్రత్తగా తయారు చేసినట్లుంది. "తెలంగాణా" అనే పదం నిషేదించబడిన పదమా? అధ్యక్షా. ప్రభుత్వం ఆ పదాన్ని ("తెలంగాణా") నిషేధించిందా? అనే అనుమానం కలుగుతోంది. 9 డిసెంబర్, 2009 నాడు శ్రీ కె. చంద్రశేఖర రావు గారి ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతున్న సమయంలో ఏదైతే తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని చెప్పడం జరిగిందో, ఆ ప్రకటనను మళ్లీ 23 డిసెంబరున వెనక్కి తీసుకోవడంతో ఈ ప్రభుత్వం తెలంగాణాకి ద్రోహం చేసింది. అందుగురించే తెలంగాణ ఏర్పాటే, తెలంగాణా ప్రజలకు "సమ న్యాయపాలన, సుపరిపాలన" అందిస్తుందని భావిస్తూ, గవర్నర్ గారి ప్రసంగం సందర్భంగా ఏ రకమైనటువంటి అప్రజాస్వామికంగాను ఆరోజు సభ్యులు వ్యవహరించలేదని తెలియజేస్తూ, గవర్నర్ గారి ప్రసంగంలో తెలంగాణా అంశం పట్ల ఏ రకమైన చర్య తీసుకోబోతున్నారనేది తెలపాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగం ఒక నిష్ఫల ప్రసంగం, బయటి వాస్తవాలకి సంబంధం లేనటువంటి ప్రసంగం కాబట్టి, గవర్నర్ గారి ప్రసంగానికి మాత్రం ధన్యవాదాలు తెలియజేయలేకపోతున్నాం.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు (స్థానికసంస్థలు) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపేటువంటి అవకాశాన్ని ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ ప్రభుత్వం చేయదలచుకున్నటువంటి అన్ని కార్యక్రమాలను గవర్నర్ ద్వారా తీయటి పలుకులు మాకు వినిపించారు. ఈ పలుకులు ఆనవాయితీగా జరుగుతున్నటువంటి దానిగానే ఉంది తప్ప, పెద్ద ప్రత్యేకత, కొత్త దనం ఏమి కనిపించలేదు. లెక్కలు మారి ఉంటాయి, వ్యక్తులు మారి ఉంటారు. అనేక సంవత్సరాలుగా పోరాడినటువంటి అణగారిన వర్గాల కోసం తీసుకువచ్చినటువంటి పథకాన్ని, ఎన్నికలు రాబోతున్నాయి కాబట్టి, ఒక కొత్త పథకంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని చెప్పి ఈ ప్రభుత్వం భావించింది.

తొమ్మిది సంవత్సరాల తరువాత 10వ సంవత్సరంలో ఎన్నికలకు పోతున్నామనే ఆలోచనతో ఎస్సీ/ఎస్టీలకు సంబంధించిన ఉప ప్రణాళికను  తెరమీదకు తీసుకువచ్చే, దృఢ సంకల్పంతో ఉన్నట్టుగా గవర్నర్ గారి ప్రసంగం కనిపించింది.    నిజంగా ఆరు దశాబ్దాలకు పైగా జరుగుతున్నటువంటి అన్యాయాన్ని కేవలం ఈ ప్రభుత్వం తీర్చేస్తుందనే దృక్పథంతో గవర్నర్ గారితో మాట్లాడించారు. ఇప్పటి వరకు ఎస్సీ/ఎస్టీలకు సంబంధించినటువంటి నిధులు సుమారుగా రూ.22,000.00 కోట్లు దుర్వినియోగమై దారి మళ్లినా, ఎస్సీ/ఎస్టీలకు సంబంధించిన నిధులు అవుటర్ రింగ్ రోడ్డుకు దారి మళ్లినా, హుస్సేన్ సాగర్‌ను శుద్ధి చేయించినా, అటువంటి నిధుల గురించి గవర్నర్ గారితో ఎక్కడా ఈ ప్రభుత్వం మాట్లాడించలేదు.    వాస్తవానికి ఈ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, దాని గురించి కూడా మాట్లాడించలేదు.  ప్రభుత్వంలో ఈరోజు వరకు చూస్తే, రూ.1,73,000.00 కోట్లు అప్పులు తీసుకొచ్చి పెట్టారు.  2004లో ఈ ప్రభుత్వం వచ్చే రోజుకి రూ.50,000.00 కోట్లు అప్పులుంటే, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి అప్పులు తీసుకొచ్చి పెట్టారని మాట్లాడిన పెద్ద మనుషులందరూ, ఈ పది సంవత్సరాలలో రూ.1,20,000.00 కోట్లు అప్పులు తీసుకువచ్చి ఒక్కొక్క కుటుంబానికి రూ.93,000.00 అప్పులు పంచి పెడుతున్నారు.  అది కూడా గవర్నర్ గారి ద్వారా చెప్పిస్తూ, ఎంత రాజ్యాంగ బద్ధంగా మీరు, మామీద అప్పులు తీసుకువచ్చి పెడుతున్నారంటే, ఈ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాలలో ఆర్థిక వృద్ధి రేటు కుంటుపడిందన్న మాట ఎక్కడా చూపించలేదు.

శ్రీ సి. రామచంద్రయ్య ః కరెక్టుగా క్యాలుక్యులేట్ చేసి చెప్పారా?

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ః  సబ్జెక్ట్ టు కరెక్షన్ రూ.93 వేలు అన్న దగ్గర, రూ.91 వేలు చేసుకోండి. దానికి నేను వెనక్కి పోతానని అనుకోవడం లేదు.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి  (ఆత్మకూరు ) ః  గౌరవ సభ్యులు తలసరి అప్పు గురించి మాట్లాడారు.  బడ్జెట్ గురించి మాట్లాడినప్పుడు మళ్లీ కూడా దాని గురించి పూర్తి వివరాలు చెప్పడం జరుగుతుంది. అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి చేసేదేమిటంటే, 2004 సంవత్సరానికి ముందు శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.50,000.00 కోట్లు తెచ్చారు, తరువాత వీరు రూ.1,20,000.00 కోట్లు అప్పు తెచ్చారని కంపారిజన్ చేస్తూ చెప్పారు.  గౌరవ సభ్యులకు తెలిపేది ఏమిటంటే, బడ్జెట్ మీద మాట్లాడినప్పుడు చెప్పివుంటే  సమాధానం కూడా కరెక్ట్‌గా వచ్చేది.  ఇప్పుడు కూడా గౌరవ సభ్యులకు మనవి చేసేదేమిటంటే, శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి సమయంలో తీసుకున్న అప్పు విషయం గాని అలాగే ఆరోజున్న ఆస్తుల, అప్పుల నిష్పత్తి ఒక్కసారి బేరీజు వేస్తే బాగుంటుంది.  గత తొమ్మిది సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఆస్తుల, అప్పుల నిష్పత్తి కూడా బేరీజు వేసి వారు చెప్పగలిగితే మనకి గాని బయటి ప్రపంచానికి కూడా ఇంకా బాగా అర్థమయ్యేదని మీ

ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దయచేసి పూర్తి సవివరాలతో మాట్లాడాలని గౌరవ సభ్యులకు సూచిస్తున్నాను. లేదా బడ్జెట్ మీద ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినప్పుడు నన్ను వివరణ ఇవ్వమన్నా ఇస్తాను.

మ 1.00

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ః అధ్యక్షా, గౌరవించదగ్గ వ్యక్తి అయిన గౌరవ మంత్రి సి.రామచంద్రయ్యగారు ఇందాక మాట్లాడుతూ, రు.82 వేల కోట్ల రూపాయల అప్పు ఉందన్నారు. ఈ సంవత్సరం కొత్తగా మీరు చేయబోయే రు.23 వేల కోట్ల అప్పుతో కలిపి సుమారు లక్ష కోట్ల రూపాయలకు చేరుతుందన్న మాట. అధ్యక్షా, రామనారాయణ రెడ్డిగారు బలరామనారాయణరెడ్డిగారు. బడ్జెట్ పెట్టే ముందు మాత్రం చాలా బలంగా కనిపిస్తున్నారు. తరువాత కేటాయింపులు ఇచ్చి ఖర్చులు పెట్టించే దగ్గర అ 'కరి మింగిన వెలగపండులా' అవుతోంది. వెలగపండులో ఏమీ ఉండడంలేదు కానీ ఏనుగు ఉందేమో అని చూడాల్సిన పరిస్థితి వస్తోంది. ఈ ప్రభుత్వం గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారనీ, ప్రజలకు కావలసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ తొంభై పథకాలో, వంద పథకాలుగానో చేస్తున్నామని చెప్పారు. పథకాలన్నీ బాగానే ఉన్నాయి. కానీ ఒక కుటుంబానికి రు.26,000 వ్యాట్ మీదనే వసూలు చేస్తున్నారు. ఏ ఒక్క వస్తువును చివరికి ఉప్పు, పప్పును కూడా వదిలిపెట్టకుండా 300 నుండి 500 వస్తువుల వరకు వ్యాట్ పరిధిలోకి చేర్చి, ప్రజలు సుఖంగా ఉన్నారని మాట్లాడుతున్నారు. గవర్నర్‌గారి ద్వారా మాట్లాడిస్తున్నారు. ఈ వ్యాట్ పరిస్థితి పరిశీలిస్తే, దేశంలో ఎక్కడా కూడా వస్త్ర వ్యాపారుల మీద, వస్త్రాల మీద వ్యాట్ లేదు. ఈ రాష్ట్రం వస్త్ర వ్యాపారుల మీద వ్యాట్ తీసుకువచ్చి దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచిపోయిందని చెప్పదలచుకున్నాను. రాష్ట్రం అందులో ప్రథమ స్థానం, ఇందులో ప్రథమ స్థానమని చాలా సందర్భాలలో ప్రభుత్వ ప్రతినిధులు మాట్లాడుతున్నారు. చాలా వాటిలో ప్రథమ స్థానంలోనే ఉంది. నాకు అది, నీకు ఇది అనేదానిలో క్విడ్-ప్రో-కో లో కూడా ఈ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. ఎందుకంటే అనేకమంది ఐ.ఏ.యస్ అధికారులు, మంత్రులు జైళ్ళకు పోయిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కదానికే దక్కిందని చెప్పదలచుకున్నాను. ఈ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆ కీర్తి దక్కింది. దానిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పడానికి నేనేమీ వెనుకాడడం లేదు.

ఇక ఉచిత విద్యుత్ గురించి. రైతులకు తొమ్మిది గంటలు ఉచితంగా విద్యుత్ ఇస్తామని రాజశేఖర్ రెడ్డిగారు ఎన్నికలలో హామీ ఇచ్చారు. తొమ్మిది గంటలు, ఏడు గంటలు, ఐదు గంటలు పోయింది. మూడు గంటలకు వచ్చింది. ఇవాళ దానిని కాదనే శక్తి ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం పల్లెటూళ్ళను అంధకారంలో ముంచేసింది. పగటిపూట ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు ఏ గ్రామంలో కూడా విద్యుత్ ఉండడంలేదు. రాత్రిపూట భోజనం చేసేటప్పుడు కూడా మళ్ళీ విద్యుత్ తీసేస్తారు. తొమ్మిదిన్నరకు పడుకునే సమయానికి మళ్ళీ విద్యుత్ తీసేస్తారు. మీ విద్యుత్ తీగలకు బట్టలు ఆరేసుకోవడానికి పనికివస్తుందని ఆ రోజునే మేము చెప్పాము. దానికి ఇవాళ కూడా కట్టుబడి ఉన్నాము.

శ్రీ సి.రామచంద్రయ్య ః ఒకసారి బట్టలు వేసి చూడండి.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ః అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఉంటే గ్రామాలలోకి వెళ్ళి మాట్లాడదాము. బట్టలు ఆరేయ వచ్చో, లేదో గ్రామానికి వెళ్ళి మీ కళ్ళారా చూడచ్చు. ప్రజలు కూడా మీకు ఏమి సమాధానం చెప్తారో అక్కడే తెలుస్తుంది.

శ్రీ సి.రామచంద్రయ్య ః అంటే ఉచిత విద్యుత్ ఇవ్వద్దని చెప్తున్నారా?

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ః ఉచిత విద్యుత్ ఇవ్వద్దని చెప్పడంలేదు. మీరు అన్నమాటకు కట్టుబడి ఇవ్వమని చెప్తున్నాము. మీరు తొమ్మిది గంటలు అనేమాట నిలబెట్టుకోవాలని చెప్తున్నాము. మీది చాలా శక్తి ఉన్న ప్రభుత్వం అని చెప్పారు. అన్నమాట నిలబెట్టుకోవాలని చెప్తున్నాము తప్ప మిమ్మల్ని అవమానపరచి ఏదో చేయాలని కాదు. ఈ పరిస్థితులలో గ్రామాలలో, మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో విపరీతమైన విద్యుత్ కోతలు విధిస్తున్నారు. అదే విధంగా మీరు విద్యుత్ ఛార్జీల మీద ఉద్యమాలు చేశారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన ఛార్జీలను తగ్గిస్తామని మీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అలాగే 2014 సంవత్సరం ఎన్నికలు వచ్చేంతవరకు విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చారు. అది నిజమా, కాదా చెప్పమనండి. రు.31,000 కోట్లు ఈ ప్రజల మీద భారంవేసి ముక్కు పిండి వసూలు చేశారు. అదే విధంగా ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. వ్యవసాయ వృద్ధిరేటు పడిపోయిందనే మాట ఒకసారి వాళ్ళు గమనించాల్సిన అవసరం ఉంది. ఇవాళ వ్యవసాయ పెట్టుబడులు ముప్ఫై నుండి నలభై అయిదు శాతానికి పెరిగిపోయాయి. కానీ వ్యవసాయ ఉత్పత్తులకు లభించే గిట్టుబాటు ధరలో పది శాతం కూడా మార్పు రాలేదు. వ్యవసాయానికి నీళ్ళు, విద్యుత్ ఇవ్వలేకపోవడం వల్ల, విద్యుత్ మోటారు ద్వారా నేను స్వయంగా వరిసాగు చేస్తే అరవై శాతం పంటనే పండించుకోగలిగాను. వరిపంటను సాగుచేసి

నష్టపోయామని, గిట్టుబాటు కాలేదని చెప్పి ఎంతమంది రైతాంగం బాధపడుతున్నారో ఈ ప్రభుత్వానికి తెలియాల్సిన అవసరం ఉంది. ఈ తొమ్మిది సంవత్సరాలలో 22,500 మంది ఆత్మహత్య చేసుకుంటే ఈ ప్రభుత్వానికి కనీసం కంటతడి పెట్టే ఓపిక, సమయం కూడా లేదు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం, గోదావరి జిల్లాలలో కూడా క్రాప్ హాలిడే ప్రకటిస్తే దాని గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావన తేలేకపోయారు. కనీసం విచారం వ్యక్తం చేసే తీరిక ఈ ప్రభుత్వానికి లేకపోగా, మేము రైతు ప్రభుత్వం అని చెప్పేటటువంటి శక్తి, ధైర్యం ఉన్న ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు. ఇదేనా మీ ధైర్యం. రు.400 ఉన్న డి.ఏ.పి బస్తాను రు.1300కు కొని వ్యవసాయం చేస్తుంటే మీ ధైర్యం ఇదేనా? ఇరవై సార్లు డీజిల్ రేట్లు పెంచితే ధైర్యం ఉన్న ప్రభుత్వమని మిమ్మల్ని అనాలా? దేనికి మిమ్మల్ని ధైర్యం ఉందని అనాలి? ఈ ప్రభుత్వం రైతుల విషయంలో, రైతుకు సరఫరా చేసే విద్యుత్ కానీ, ఎరువులు కానీ, లైన్‌లో నిలబడి విత్తనాలు కొనుక్కునే విధానం ఈ ప్రభుత్వంలోనే వచ్చింది. లాఠీ ఛార్జీ దెబ్బలు తిన్న రైతులను కూడా ఈ ప్రభుత్వంలోనే మొట్టమొదటిసారి చూశామని చెప్పవచ్చు. అదే విధంగా గత సంవత్సరం ఈ ప్రభుత్వం 800 మండలాలను, ఈ సంవత్సరం 400 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది.

మ. 1.10

ఈ సంవత్సరం 400 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించబడితే, గత సంవత్సరం నవంబరు నెలలోలో ప్రకటించవలసినటువంటి కరవు మండలాల జాబితాను, జనవరి నెల దాకా ప్రకటించలేదు. కరవు సాయం అందాలంటే, మీరు గత సంవత్సరం నవంబరు నెలలోనే ప్రకటించవలసిన అవసరం ఉంది. అలాంటి ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయలేదు.

అలాగే, నీటిపారుదల, జలయజ్ఞానికి సంబంధించి వారు చెప్పుకునే దానిలో ఈ ప్రభుత్వం కీర్తి కిరీటంలో ఇది ఒక కలికితురాయి. గత సంవత్సరం సుమారు రూ.15,000 కోట్లు ఇచ్చి, రూ.7,000కోట్ల రూపాయలు ఖర్చుపెట్టించి జలయజ్ఞం ద్వారా బ్రహ్మాండంగా నీళ్లు ఇస్తున్నామని చెపుతున్నారు. అధ్యక్షా, సూర్యాపేట దగ్గర త్రవ్వినటువంటి కాలువలో కంప చెట్లు మొలిచిన సంఘటనకు మీరే సాక్ష్యులు అని చెప్పదలచుకున్నాను. ఆ కాలువలో నీళ్లు మనం బ్రతికుండగా చూడలేమని కూడా బాధపడుతున్నాను. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు మరియు బాబ్లీ ప్రాజెక్టుకు సంబంధించి నిర్మాణం చేస్తే, ఇప్పుడు శ్రీరాంసాగర్ నుంచి ఒక పంటకు కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఇప్పుడు ఉంది. ఆ పేరుతోనే ఫ్లడ్ ఫ్లో కెనాల్ క్రింద శ్రీరాంసాగర్‌కు త్రవ్వినటువంటి కాలువలో మరొక 50 సంవత్సరాలకు కూడా మనం అందులో నీళ్లు చూడలేము. గౌరవ మంత్రిగారు కూడా నిన్న, మొన్నీమధ్య మూసీ కాలువను కూడా చూసి ఉంటారు. విజయవాడకు వెళ్ళే దారిలో మూసి కాలువ ఉంది.

శ్రీ కె. పార్థసారధి ః  అందులో నీళ్లు కూడా ఉన్నాయి.  అబద్ధాలు చెపితే ఎలా?

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః  మా అధ్యక్షుల వారి నియోజకవర్గంలో ఉన్నటువంటి...

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః  మధ్యలో మంత్రిగారు మాట్లాడితే ఎలా?

శ్రీ కె. పార్థసారధి ః  అధ్యక్షా, వారి ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో ఉండి, ధాన్యానికి పెంచిన ధర రూ.60.00లు.  మేము ఈ 7 సంవత్సరాలలో రూ.592 ఉన్న దానిని రూ.1500లకు తీసుకువెళ్ళాము.  ఎరువుల గురించి చెపుతున్నాము.  రూ.400లది రూ.1300లకు పెరిగింది దీనిని మేము కాదనడం లేదు....

(అంతరాయం)

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః  మూసీ కాలువను చూసి శ్రీరాంసాగర్ అనుకుంటున్నారు.  అందుకని అధ్యక్షా, నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు కానీ, మా దగ్గర ఉన్నటువంటి కరవు మండలాలలో కూడా శ్రీరాంసాగర్ క్రింద కాలువలు త్రవ్వారు కానీ, అవన్నీ పూడిపోయాయి.  అందులో ఎక్కువగా కంపచెట్లు మొలిచాయి.  అక్కడ కొంతమంది సేద్యం చేసుకుంటున్నారు.  మనమందరం చూస్తున్న పరిస్థితి.  ఈ ప్రభుత్వం మొదలుపెట్టిన 86 ప్రాజెక్టులను సుమారు రూ.2 లక్షల కోట్లతో పూర్తి చేయాలనుకున్న ప్రాజెక్టులు.  ఎందుకంటే, పెరుగుతున్న రేట్లు,  వారు ప్రతిపాదించిన రేట్లు సమయానికి ఇప్పుడు వచ్చిన రేట్లలో మార్పులకు రెండు లక్షలు కాదు, నాకు తెలిసి ఐదు లక్షల కోట్ల రూపాయలకు కూడా పూర్తవ్వవని మా అభిప్రాయం.  అంతేగాకుండా,  ఈ ప్రభుత్వం సంవత్సరానికి సుమారు రూ.7,000కోట్లు ఖర్చు పెడితే, ఎన్ని సంవత్సరాలకు ఆ ప్రాజెక్టులు పూర్తి కావాలి?  అనుమానం.  ఈ ప్రభుత్వం 20 లక్షల ఎకరాలకు అదనంగా 9 సంవత్సరాలలో నీళ్లు ఇచ్చామని అన్నారు.  ఏ ప్రాజెక్టు క్రింద ఎన్ని ఎకరాలకు నీరు అందించారని చెప్పి మేము ఎం.ఎల్.సి.గా ఎన్నికయిన దగ్గరనుండి సభలో అడుగుతున్నాము. ఇంతవరకూ ఒక్క రోజు కూడా మాకు ఈ ప్రభుత్వం వివరణ ఇవ్వలేకపోయింది.  ఎందుకంటే, ఎక్కడా ఇవ్వలేదు కాబట్టి.  ఖమ్మం మొదలైన ప్రాంతాలలో దుమ్ముగూడెం, రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ రెండూ మొదలు పెట్టారు.  అక్కడ పైపులు పడేసి ఉన్నాయి.  దొంగలు వాటిని కట్ చేసుకుని, దొంగిలించుకుపోతున్నారు.  ఆ ప్రాజెక్టు పరిస్థితి చాలా దయనీయంగా ఉంది.  ఇప్పటికి అక్కడ సుమారు రూ.2,500 కోట్లు ఖర్చు పెట్టారు.  వాటికి హెడ్‌వర్క్స్ ఎక్కడా లేవు.  కేవలం కాలువలు త్రవ్వుతున్నారు, పైపులు వేస్తున్నారు.  అధ్యక్షా, ఎంత దుర్మార్గమైనటువంటి ప్రభుత్వం ఇది.  అసలు ఒక పేదరైతు మినిమమ్ కామన్‌సెన్స్‌తో చిన్న చెరువు కట్ట పోసుకున్నా, నీళ్ళు పోవడానికి కనీసం ఒక తూమును పెట్టుకుంటాడు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా, దయచేసి దుర్మార్గం అన్న పదాలను తీసెయ్యమనండి. ఎందుకంటే, ఇది సభ. ఇందులో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడకూడదు. ఇది సభా సాంప్రదాయం కాదు. దుర్మార్గమైన ప్రభుత్వం కాకుండా, ప్రజా వ్యతిరేకంగానో, మరొక పదాన్ని దేన్నైనా ఉపయోగించమనండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఇన్ని రకాల ఇబ్బందుల్లో ఉన్నటువంటి ఈ ప్రభుత్వానికి మేము ఏ రకంగా ధన్యవాదాలు తెలుపమంటారు? నిత్యావసర వస్తువులకు సంబంధించిన అంశంలో రూ.11.00 రూపాయలు ఉన్నటువంటి బెల్లం ధర రూ.50.00లు అయింది. రూ.12.00 ఉన్న పంచదార రూ.45.00లు అయింది. రూపాయికి మన బియ్యం అని మనిషికి కేవలం నాలుగు కేజీలే ఇస్తున్నారు. ఆ మనిషి ఆ బియ్యాన్ని ఎన్ని రోజులు తినాలి? మీరు కేవలం నాలుగు కేజీలు ఇచ్చి, పండగ చేసుకోండి అన్నట్లుగా చెపుతున్న ఈ ప్రభుత్వం ఒక పేదవాడికి చేసే మేలు ఏమిటో ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ఇన్‌పుట్ సబ్సిడీ ఎవరికి ఇచ్చారు? కాగ్ ఆదర్శ రైతులు అని చెప్పిన వాళ్ళకి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. ఈ అంశాలనే కాగ్ నివేదిక చెప్పింది. 22,000 ఖాతాలలో...

(అంతరాయం)

శ్రీ కన్నాలక్ష్మీనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యుల మాటల్లో చెప్పాలంటే చాలా దుర్మార్గంగా మాట్లాడుతున్నారని లేచాను, అంతకంటే వేరే ఏమీ లేదు. చాలా దుర్మార్గంగా మాట్లాడుతున్నారు....

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ ః అధక్షా, మంత్రిగారు ఆ పదాలు ఉపయోగించవచ్చా ...

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః నేను ఆయన భాషలో చెప్పాలంటే – అని చెప్పాను, ఇది నా భాష కాదు. అధ్యక్షా, తొమ్మిదిన్నర సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వంలో సుమారు ఆరు సంవత్సరాల కరవు ఉంది. ఆ కరవు ఉంటే, మేమందరం ఎర్రటి ఎండలో నడిరోడ్డు మీద మాకు ఇన్‌పుట్ సబ్సిడీ కావాలని కూర్చున్నాము, ధర్నాలు కూడా చేశాము. మాతోబాటు కమ్యూనిస్టు సోదరులు కూడా కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేశాము. సుమారు రూ.1500లకు కనీసం 15 పైసలు కూడా ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో పెంచిన సందర్భం లేదు. కానీ, మేము వచ్చిన తరువాత 2005,07,09, 10, 12 సంవత్సరాలలో సబ్సిడీని పెంచాము. ఆ సబ్సిడీని రూ.1500 ల నుంచి రూ.10,000లకు తీసుకువెళ్ళాము. ఎక్కడైనా మిస్‌యూజ్ జరుగుతుందనే ఉద్దేశంతో సుమారు 53 లక్షల మంది రైతులకు కూడా మీకు డైరెక్టుగా జీరో అకౌంటు ద్వారా బ్యాంకుల చేత అకౌంటును ఓపెన్ చేయించి, డైరెక్టుగా బ్యాంకులకు ట్రాన్స్‌ఫర్ చేశాము. ఎవరికీ కూడా మేము చెక్కులు ఇచ్చిన సందర్భం లేదు. అంతకు ముందు చెక్కుల

ద్వారా పంపిణీ జరుగుతుంటే, మిస్ యూజ్ జరుగుతుందనేటటువంటి ఉద్దేశ్యంతోనే... అధ్యక్షా, పాసింగ్ రిమార్క్స్ వద్దండి. ఎక్కడైతే నాన్ అఫెక్టెడ్ పీపుల్‌కు ఇచ్చినటువంటి లిస్టు కనుక మీ దగ్గర ఉంటే, మీకు ధైర్యం ఉంటే ఆ లిస్టు ఇవ్వండి. ఖచ్చితంగా వాటికి సంబంధించి ఎంక్వైరీ చేసి, చర్యలు తీసుకుంటాము. ఇటువంటివి జరగకూడదనే వారికి బ్యాంకు అకౌంట్లు ఓపెన్ చేసి, డైరెక్టుగా బ్యాంకులకే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము. ఆ విధంగా సభ్యులు పాసింగ్ రిమార్క్స్ చేయవద్దు. అధ్యక్షా, రైతులు కూడా లైన్లో నుంచోకుండా ఒక్కసారి మీద పడి తీసుకుంటే ఎలా అవుతుంది... ఎక్కడికి వెళ్ళినా లైన్లో నుంచుని తీసుకోవడం అనేది ఒక సాంప్రదాయం, పద్ధతి. అది ఎప్పటినుంచో తరతరాల నుండి లైన్లో నుంచుని తీసుకోవడం అనేది ప్రాక్టీసు. లైన్లో నుంచుని తీసుకోవడం కూడా తప్పు అని చెప్పి ఆయన చెపితే ఇంక అంతకన్నా చెప్పేదేముంది అధ్యక్షా.

శ్రీ కె. పార్థసారథి ః షేమ్, షేమ్...

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఒక సభ్యులు మాట్లాడేటప్పుడు ఇలా మంత్రులు ప్రతి పదానికి అడ్డు తగిలి మాట్లాడడం పద్ధతేనా .... వాస్తవాలు చెప్పండి.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ప్రతి పదానికి రిప్లై ఇస్తే ఎలా?

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఇది మాత్రం గౌరవంగా లేదు...

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానికసంస్థలు) ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి రిప్లై ఉందని అన్నారు. గౌరవ సభ్యులకు ఇచ్చిన సమయం కనీసం అరగంట సేపు. ప్రతి వాక్యానికి మంత్రులు లేచి అంతరాయం కలిగించి, సమాధానం ఇవ్వాలంటే, ఇది జరిగే పని కాదు. మొదట సభ్యులను తమ ప్రసంగాన్ని కొనసాగించమనండి. తరువాత ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతారు.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం రూ.14.00లు ఉన్న ఒక కే.జి. బియ్యాన్ని సుమారు రూ.45లకు తీసుకు వచ్చారు. ఈ ప్రభుత్వం నాలుగు కేజీల బియ్యాన్ని ఇచ్చి, మిగతాది రూ.45.00లు పెట్టి కొనుక్కోమనే పరిస్థితి మీరు తీసుకువచ్చాక ఇక మన బియ్యానికి అర్థం ఏం ఉంది? అంటే, ఈ ప్రభుత్వం మన బియ్యం ద్వారా కేవలం నాలుగు కేజీలు మాత్రమే ఇచ్చి అవే తినండి, దానితో పండగచేసుకోమని ఈ రాష్ట్ర ప్రజలకు ఈ ప్రభుత్వం చెపుతుందా? ఉదాగి పండగ నుంచి ఈరాష్ట్ర

ప్రభుత్వం ఒక క్రొత్త పథకాన్ని ఏర్పాటు చేస్తామని చెపుతోంది. మంచిదే, దానిని స్వాగతిస్తాము. కానీ, జరిగినటువంటి ఈ వీరబాదుళ్ళన్నీ ఉన్నాయిగా, వీటిని మేము ఎలా మొయ్యాలి? కరంటులో సర్ ఛార్జీలను, పెరిగిన ధరలను, అసలు ఒకటి పెంచి, మరొకటి పెంచలేదనకుండా ఈ ప్రభుత్వం సామాన్యుని నడ్డి విరగ్గొట్టేసింది. ఈ ప్రభుత్వం చేసినటువంటి నిర్వాకాలలో, ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో సంక్షేమానికి చూపించిన శ్రద్ధ, బాదుడు పైన అంతకంటే ఎక్కువ చూపించింది. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు శాంతి లేకుండా చేసింది. ఏ రకంగానూ, నిద్రపోలేని పరిస్థితి తీసుకువచ్చింది. ఒక ప్రక్క ఉగ్రవాదం, మరొక ప్రక్క మహిళలకు భద్రత లేకపోవడం, ఒక ప్రక్క ఈ రాష్ట్రంలో పాఠశాలకు వెళ్ళినటువంటి పిల్లలు తిరిగి ఇంటికి వస్తారనే విశ్వాసం లేదు. కాలేజీకి వెళ్ళినటువంటి విద్యార్థిని తిరిగి ఇంటికి వస్తుందనే నమ్మకం, విశ్వాసం లేకుండా పోయింది.

***మ.1.20& 1.30***

మార్కెట్‌కు వెళ్ళినటువంటి మహిళ ఇంటికి చేరుతుందన్న విశ్వాసంలేదు. ఈ రకంగా రాష్ట్రంలో ఉగ్రవాద దాడులు, బాంబు పేలుళ్ళు జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం నుంచి మాకు బాంబుల మోత, కరెంటు కోత పన్నుల వాత తప్పడం లేదు. మా చిన్నతనంలో ఖమ్మం బస్టాండు ముందట, రోజూ ఒక గారడివాడు పాము, ముంగీసను పెట్టేవాడు. పాము, ముంగీస పోట్లాడుకుంటాయని చెప్పేవాడు. కానీ ఏ రోజూ కూడా పోట్లాడుకునేవి కావు. అరగంట అయ్యాక పాముకు పాలు పోయాలని అతను డబ్బులు వసూలు చేసుకుని వెళ్ళిపోయేవాడు. ఆ రకమైన గారడిలా, ఈ ప్రభుత్వం చెప్పే మాటలు కోటలు దాటి పోతున్నాయి. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని చెప్పడానికి చాలా ఉదాహరణలు ఉన్నాయి. హైదరాబాదు నగరంలో బాంబు పేలుళ్ళలో 75 మంది చనిపోయారు. 2004వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని పేలుళ్ళలో 900 మంది చనిపోయారు. శాంతి, భద్రతల విషయంలో ప్రజలకు మీ ప్రభుత్వం మీద ఉన్న నమ్మకం, విశ్వాసం ఏపాటిదో మీరే అర్థం చేసుకోండి. ఈ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాల విషయానికి వస్తే 2006వ సంవత్సరంలో 1320, 2007లో 1578, 2008లో 1392, 2009లో 1622 కేసులు ఉన్నాయి. ఇందులోనూ మీకొచ్చిన మొదటి ర్యాంకు. 2010వ సంవత్సరం నుంచి రెండవ ర్యాంకుకు చేరుకుంది. మహిళలకు, చేనేత వర్గాలకు, చేతి వృత్తుల వారికి ఎటువంటి సహాయం అందించలేని నిస్సహాయ స్థితిలో ఈ రాష్ట్రప్రభుత్వం ఉంది. మరమగ్గాలు పని చేయడం లేదు. సిరిసిల్లలో ఉన్న చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఒక్కసారి సమీక్ష చేయాలని కోరుతున్నాను.

ప్రపంచ పటంలో హైదరాబాదు పరిస్థితిని ఒక్కసారి గమనిస్తే, ఎవరైనా హైదరాబాదుకు వెళుతున్నారంటే, వారిని అప్రమత్తంగా ఉండమని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. హైదరాబాదు వెళితే జాగ్రత్తగా ఉండమని అమెరికా, ఆస్ట్రేలియా, స్విర్జల్యాండు, నార్వే లాంటి దేశాలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. అవుట్‌లుక్ అనే పత్రిక క్రైం కాపిటల్ ఆఫ్ ఇండియా అని హైదరాబాదు నగరాన్ని

నిర్వచించిన సంగతి అబద్ధం కాదు. గత తొమ్మిది సంవత్సరాలుగా, ముందు స్కాంలు వచ్చిన తరువాతనే స్కీంలు వస్తున్నాయి. ఆ స్కీములో స్కాం ఎలా చేయాలో, ఆ పథకాన్ని రూపొందించుకున్న తరువాతనే స్కీంలను ప్రవేశ పెడుతున్నారు. ఈ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తీసువచ్చారు. కానీ అవి అవాంఛతనీయమైనటువంటి వ్యక్తులకు లబ్ది చేకూర్చాయని చెప్పదలచాను. హౌసింగ్ స్కీంను తీసుకుంటే, ప్రతి గ్రామంలో సుమారు 40 ఇళ్ళు కనిపించకుండానే, అసలు నిర్మించకుండానే బిల్లులు తీసుకున్నారనే సంఘటనను ఈ ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. రైతులు కానటువంటి వారికి మీరు ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ, వారికి అందజేసిన చెక్కుల విషయాన్ని మా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చాను.

అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో అవినీతి విధానంలో ఒక ప్రత్యేక పాలసీని తీసుకువచ్చి, ఈ రాష్ట్ర ప్రజలకు Quid Pro Quo అనేటువంటి పదాన్ని పరిచయం చేసింది. ఉపాధి కల్పనకు రూ.23,000 కోట్లు ఖర్చుపెట్టారు. అంత ఖర్చు పెట్టి ఒక్క ఆస్థిని కూడా సృష్టించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం సఫలీకృతం కాలేదని తెలియజేస్తున్నాను. చెట్లను నరకడానికి, రాళ్ళను ఎత్తిపోయడానికి, ఎండాకాలంలో పంట కాలువలను బాగుచేయడానికి అవి ఖర్చు చేశారు. నిజానికి వర్షాకాలంలో కాలువలు బాగుచేయాలి. వర్షాకాలంలో చేయాల్సిన పనిని ఎండాకాలంలో చేస్తే నీళ్ళు రాకుండా ఆ పంటకాలువలు మూసుకుపోయిన సంగతి నేను కళ్ళకు కట్టినట్టుగా ఈ ప్రభుత్వానికి చూపించదలచుకున్నాను.

ఈరోజు విద్యారంగం కుంటుపడిపోయింది. మధ్యాహ్న భోజన పథకం ద్వారా కొంత వరకు డ్రాప్ అవుట్లను అరికట్టగలిగారు. కానీ ఐదవ తరగతి తరువాత వచ్చే డ్రాప్ అవుట్ల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపలేకపోయింది. ఐదు నుంచి పది తరగతులు చదివే విద్యార్థుల డ్రాప్ అవుట్‌లలో ఈ ప్రభుత్వం ఏ మేరకు సఫలం అయిందో ఒక్కసారి పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య చూడండి. దానిమీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అలాగే ఆరోగ్యశ్రీ పథకానికి ఇచ్చిన నిధులలోని మిగులు రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి రాలేదు. మీరు ఆరోగ్యశ్రీ పథకం మీద చూపించే శ్రద్ధ పేదవారికి అందుబాటులో ఉండే పి.హెచ్.సిల మీద కూడా చూపించాలని, పి.హెచ్.సిలలో మందులను పేదవారికి అందుబాటులో ఉంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను. హైదరాబాదు నగరంలో మంచినీటి సరఫరా సరిగా లేదు. కృష్ణా మూడవ దశ, గోదావరి జలాలని చెపుతున్నా, అవి ఎప్పటికి వస్తాయో, సరియైన ప్రణాళిక లేదు. హైదరాబాదు ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నారు. అలాగే, వివాదాస్పద 26 జి.ఓల విషయంలో బాధ్యులైన వారి మీద చర్యలు తీసుకోవడానికి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని కోరుతున్నాను. గవర్నరు గారి ప్రసంగానికి, మా పార్టీ ద్వారా చేయవలసిన మార్పులు, సవరణలు ఈ విధంగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR CHAIRMAN: Now, the reply by the Hon'ble Chief Minister to the discussion on motion of thanks on Governor's address.

శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ( పీలేరు ) ః అధ్యక్షా! గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంలో వివిధ నాయకులు మాట్లాడడం జరిగింది. తీర్మానంతో పాటు, బడ్జెట్‌ను కూడా ప్రవేశ పెట్టాము కాబట్టి, అందులోని కొన్ని అంశాలను కూడా గవర్నరు ప్రసంగంలో ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తాను. ప్రభుత్వంలో చేస్తున్న పాలసీ డెసిషన్లను, ఎక్కడ ఏ రంగానికి చేస్తున్నారో అలాగే రైతులకు, రైతు కూలీలకు, ఎస్.సి., ఎస్.టి, మైనారిటీ, బి.సి, మహిళలకు, యువకులకు, అన్ని రంగాలలో చదువులో గానీ, ఆరోగ్యంలో కానీ, స్కాలర్‌షిప్‌ల విషయంలో కానీ ఏ రకంగా ప్రణాళిక వేస్తున్నామో స్పష్టంగా మీ ముందుకు తీసుకురావలసిన అవసరం వుంది. బడ్జెట్‌లో ఏ ఏ రంగానికి ఏ ఏ ప్రతిపాదనలు పొందుపరిచాము అనేది స్పష్టంగా ఉంటుంది. ఇందులో ప్రధానంగా ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్‌కి మొట్టమొదటిసారి చట్టబద్ధత కల్పించిన ఘనత మన రాష్ట్రానిది. చదువులో, ఉద్యోగాలలో, ఇతర రంగాలలో అందరూ సమానంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ సబ్‌ప్లాన్‌ని తీసుకువచ్చాము. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు అయ్యే విధంగా, ఒక ట్రాన్స్‌పరెంట్ విధానం ఉండాలనే ప్రయత్నం చేస్తున్నాము. చాలా ఇతర రాష్ట్రాలు సబ్‌ప్లాన్ విషయంలో మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని, ఆ రాష్ట్రాలు కూడా సబ్‌ప్లాన్‌కి చట్టబద్ధతను తీసుకురావాలనే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉభయ సభల్లో సభ్యుల యొక్క సూచనలను తీసుకొని, దానిని క్రమమైన మార్గంలో పెట్టే ప్రయత్నం చేయడం జరుగుతుంది. వారికి ఆరోగ్యం, చదువు, ఉద్యోగాలలో ఎక్కువగా నిధులను కేటాయించే ప్రయత్నం చేస్తున్నాము. అలాగే బడ్జెట్ కేటాయింపులను తీసుకుంటే, 2004వ సంవత్సరంలో బడ్జెట్‌కు రూ.45,000 కోట్లు కేటాయించారు. ఇప్పుడు బడ్జెట్‌ను రూ.1 కోటి 61 లక్షలకు తీసుకురావడం జరిగింది. అంటే దగ్గరదగ్గర రూ.1లక్ష 61వేల 368 కోట్లు ఈసారి బడ్జెట్‌కు కేటాయించాము. అంటే మూడున్నర రెట్లు మన బడ్జెటు పెరిగింది. కేటాయింపులను మాత్రం ఏ ఏ రంగాలకు అవసరం ఉన్నాయో, ఆ రంగాలకు మాత్రమే పెంచాము. సబ్‌ప్లాన్ కాక, బడ్జెట్‌లో ఎస్.సి.లకు రూ.4000 కోట్లు పైన కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం మైనారిటీలకు రూ.1027 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాము.

1.40pm

ఎందుకంటే వారికి అవసరాలున్నాయి, వాళ్లు చదువులో, వైద్యంలో వెనుకబడి వున్నారు, ఉద్యోగావకాశాలలో వెనుకబడి ఉన్నారు, వారికి అవసరం ఉందని పెద్ద ఎత్తున బడ్జెటు పెంచడం జరిగింది . అదే విధంగా బిసి లకు సంబంధించి 2004-05 లో యావరేజ్‌గా రూ.230కోట్లు ఉండేది. దానికంటే ముందు రూ. 150కోట్ల నుండి రూ.160కోట్లు ఉండేది. అటువంటిది ఈ బడ్జెటులో దగ్గర దగ్గర రూ. 4027కోట్లు పెంచడం జరిగింది. అంటే 15 నుంచి 16 రెట్లు ఎక్కువ పెంచాం . వీళ్లను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున బిసిలకు సంబంధించిన బడ్జెటును పెంచాం . దాన్ని

సక్రమంగా వినియోగించుకోవడానికి మేము ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం జవాబుదారీతనంతో పని చేయాలనే ఉద్దేశ్యంతో అన్ని అంశాలలో ట్రాన్స్‌పరెన్సీ తీసుకరావడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం సరిగా పని చేయడం లేదని, ప్రభుత్వ మార్గం సక్రమంగా లేదని పదే పదే చెబుతున్నారు. 2004-05లో పర్ కేపిటా ఇన్‌కమ్ రూ.25321లుండేది. అటువంటిది ఇప్పుడు దగ్గర దగ్గర రూ. 77277లు అయింది. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం సుమారుగా 2004-05లో రూ.24వేలు ఉండేది. అది ఇప్పుడు రూ.68వేలు అయింది. ఆంధ్రప్రదేశ్‌లో రూ.25వేలుంటే రూ.77వేల పై చిలుకు అయింది. పర్ కేపిటా ఇన్‌కమ్‌లో కేంద్ర ప్రభుత్వం రేటు కంటే మన గ్రోత్ రేటు ఎక్కువగా వుందని మనవి చేస్తున్నాను.

మనం ఎక్కువ శాతం ఆధారపడేది వ్యవసాయం మీద. వ్యవసాయంలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకురావాలని ఆలోచిస్తున్నాం . వ్యవసాయ అనుబంధ రంగాలైన మత్స్య, కోళ్లు, ఉద్యానవన, పాలు తదితర రంగాలను అభివృద్ధి చేసినపుడే మనం వ్యవసాయానికి మేలు చేసిన వాళ్లం అవుతామనే ఉద్దేశ్యంతో వాటిని కూడా పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. కొన్ని ఇబ్బందులు వచ్చినా మనం వ్యవసాయానికి మొట్టమొదటిసారిగా యాక్షన్ ప్లాన్ తెచ్చాం . సెపరేటుగా అగ్రికల్చర్ బడ్జెటు అవసరం వుంది, హౌస్ అడాప్ట్ చేయాలి కాబట్టి వచ్చే సంవత్సరం కూడా అదే దిశలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వెళుతుంది. ఇక్కడ వున్న ప్రొసీజరులో కొంత లోపం ఉండడం వల్ల దాన్ని లాస్ట్‌లో మార్చి Agriculture Action Plan గా తీసుకురావడం జరిగింది. రైతులకు ఉపయోగకరంగా ఉండాలి, రైతులకు మేలు జరగాలి, ప్రభుత్వం చేపట్టే పథకాలకు రైతులను సింక్రనైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో దీన్ని తీసుకొచ్చాం . దీన్ని పెద్ద ఎత్తున ఉపయోగకరంగా చేయడానికి ప్రయత్నం చేస్తాం . రైతులకు సంబంధించి ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చాం . రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గే విధంగా, వాళ్లు బ్యాంకుల నుంచి తీసుకున్న లక్ష రూపాయల లోను మొత్తాన్ని తిరిగి చెల్లిస్తే, వాళ్ల తరపున వడ్డీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఆరేడు సంవత్సరాలకు ముందు 11 నుండి 12శాతం వడ్డీ ఉండేది. క్రమక్రమంగా దాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించడం జరిగింది. దాన్ని ఇప్పుడు 7శాతానికి తీసుకొచ్చింది. సరైన సమయంలో రైతులు లోను చెల్లిస్తే, ఆ ఏడు శాతంలో మూడు శాతం వడ్డీని కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది. మిగతా నాలుగు శాతాన్ని రైతుల తరపున మనం చెల్లించడం జరుగుతోంది. Institutional loans అంటే బ్యాంకుల నుంచి తీసుకున్న లోన్లు కొద్దిగా ఉంటాయి . మీకు గుర్తుంటుంది, కేంద్ర ప్రభుత్వం రైతు రుణాలను మాఫీ చేసినపుడు మనకు కేవలం రూ.13వేల కోట్ల పైచిలుకు రుణ మాఫీ మాత్రమే వచ్చింది. దేశమంతటా దగ్గర దగ్గర రూ. 63వేల కోట్లు వచ్చింది. కానీ ఈరోజు పరిస్థితి అది కాదు. రెండు సంవత్సరాలలో దేశంలో రూ.4.75లక్షల కోట్ల రుణాలను బ్యాంకుల నుంచి రైతులకు

ఇచ్చారు. పోయిన సంవత్సరం రూ.5.75లక్షల కోట్లు రైతులకు ఇచ్చారు. ఈ సంవత్సరం రూ.7లక్షల కోట్లు ఇచ్చారు. ఇప్పుడు మన రాష్ట్రానికి వస్తే, పోయిన సంవత్సరం మొత్తం రూ.52వేల కోట్లుంటే, పంట రుణాలు రూ.42వేల కోట్లున్నాయి. దేశంలో పది శాతం వ్యవసాయ రుణాలు మన రాష్ట్రానికి తీసుకరావడం జరిగింది. ఈ సంవత్సరం రూ.70వేల కోట్ల పై చిలుకు తీసుకరాగలమని ఆశిస్తున్నాం . దురదృష్టవశాత్తు రాష్ట్రంలో ఒక పక్క కరువు, మరొక పక్క వరదలు . దీని వల్ల నష్టం వస్తోంది. ఈ నష్టాన్ని పూడ్చడానికి రీషెడ్యూల్‌మెంట్ ఆఫ్ లోన్స్ ఇవ్వడం జరుగుతోంది. ఆర్‌బిఐ పర్మిషన్ తీసుకున్న తర్వాత, లోన్స్ రీషెడ్యూల్‌మెంటు చేస్తే వడ్డీ 12 -13 శాతం కట్టవలసిన పరిస్థితి ఉండేది. అందుకుని అప్పుడున్న ఫైనాన్స్ మినిష్టర్‌తో మాట్లాడి తగ్గించడం జరిగింది. రీషెడ్యూల్‌మెంటు ఆఫ్ లోను జరిగిన తర్వాత ఒక సంవత్సరం లోపు తిరిగి కట్టిన రైతులకు ఏడు శాతం వడ్డీ వర్తింపజేసేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనలు పెట్టింది. దాని వల్ల రైతులకు మేలు జరిగే ఆస్కారం ఉందని స్పష్టంగా తెలియజేస్తున్నాను. డెయిరీ, హార్టికల్చర్, ఫిషరీస్ తదితర వ్యవసాయ అనుబంధ రంగాలలో చాలా మార్పులు తీసుకుని వచ్చాం . ఈ అనుబంధ రంగాలను డెవలప్ చేస్తే రైతుకు స్టెబిలిటీ ఇవ్వగలం, వాళ్లకు మేలు చేయగలం, ఈ రంగాలలో కూడా ప్రోత్సహిస్తే ప్రతి మూడు సంవత్సరాలకు టర్నోవర్ రెట్టింపు చేయవచ్చనే ఆశతో ఈ అనుబంధ రంగాల మీద కూడా ఫోకస్ చేయడం జరుగుతోంది. చేపలకు సంబంధించి నాలా ఛార్జెస్ ఉండేవి. దాదాపుగా రూ.46కోట్లుండేది. ప్రభుత్వానికి కట్టవలసిన మొత్తాన్ని రద్దు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం రూ.120కోట్లు వీళ్లు ప్రభుత్వానికి చెల్లించవలసిన పరిస్థితి ఉండేది. దాన్ని రద్దు చేయడం జరిగింది. ఫిషరీస్‌కు ఇంతకు ముందు రూ.20కోట్లు, రూ.30కోట్లు మాత్రమే ఉండేది బడ్జెట్. ఇప్పుడు దాని బడ్జెటు పెంచడం జరిగింది. ప్రభుత్వ సహకారం లేకుండానే వాళ్లు రూ.11వేల కోట్ల విలువైన ఉత్పత్తిని చేస్తున్నారు. పెద్ద ఎత్తున రైతులను ఈ విషయంలో ప్రోత్సహిస్తే ఇంకా మెరుగ్గా చేయగలుగుతారని సహకారం అందించడం జరగుతోంది. అదే విధంగా డెయిరీకి సంబంధించి - వారికి సరైన ప్రోత్సాహం ఇవ్వగలిగితే పాల ఉత్పత్తి రెట్టింపు చేయగలరు, వాళ్లకు లాభదాయకంగా ఉంటుంది, ఉద్యోగికి నెలా నెలా జీతం వచ్చినట్లుగా , వీళ్లకు కూడా నెలా నెలా ఒక confirmed income వచ్చే ఆస్కారం వుంది కాబట్టి దీన్ని కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరుగుతోంది. బడ్జెటులోనే గాకుండా బ్యాంకుల ద్వారా సింక్రనైజ్ చేసి దీనికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతోంది.

1.50 PM

అధ్యక్షా, వ్యవసాయ రంగాన్ని, హార్టీకల్చర్‌ను కూడా మనం పెద్ద ఎత్తున పెంచుతున్నాం. వ్యవసాయ రంగంలో వాల్యు ఎడిషన్ కోట్లలో పెరుగుతోంది. 2004 ప్రాంతంలో వ్యవసాయ రంగంలో మన ఉత్పత్తి షుమారుగా రూ.20,500కోట్లు ఉంటే 2012 వ సంవత్సరంలో దగ్గదగ్గర రూ.55,000కోట్లకు పెరిగింది. అదే విధంగా, హార్టికల్చర్‌లో మన ఉత్పత్తి 2004 వ సంవత్సరంలో రూ.11,000కోట్లు ఉంటే, 2012 వ సంవత్సరంలో దాదాపు రూ.38,000కోట్లకు పెరిగింది. అదే విధంగా, లైవ్‌స్టాక్ విషయానికి వస్తే.. 2004

వ సంవత్సరంలో రూ.14,000కోట్ల ఉత్పత్తి ఉంటే 2012 వ సంవత్సరానికి రూ.44,000కోట్లు అయింది. చేపల ఉత్పత్తి గురించి నేను ఇంతకు ముందే చెప్పాను. ఇవ్వన్నీ కూడా సైన్టిఫిక్‌గా చేయాలని, ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున పెంచుతున్నాం.

కౌలు రైతుల విషయానికి వస్తే.. బ్యాంకుల ద్వారా ఇచ్చే ఋణాలు కాని, ఇన్‌పుట్ సబ్సిడీ కాని, విత్తనాల మీద ఇచ్చే రాయితీలు కాని , వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం కల్పించే ఇతర రాయితీలన్నింటిని కౌలు రైతులకు నేరుగా ఇవ్వాలనే ఉద్దేశ్యం మా ప్రభుత్వానికి ఉంది. కాని మనకున్న పద్దతులలో.. నీవు నా భూమిని కౌలుకు కావాలంటే చేసుకో అంతే కాని నీకు వ్రాసి ఇవ్వను, బ్యాంకు నుండి అప్పు మాత్రం నేను తీసుకుంటాననే పద్దతిలో రైతు పోతున్నాడు. రూ.2000కోట్ల వరకు ఋణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించుకొని ఎంత ప్రయత్నం చేసినా కూడా కేవలం రూ.250కోట్ల వరకు మాత్రమే ఇవ్వగలిగాం. ఈ పద్దతి చిన్నగా మారాలి. ఒక సంవత్సరానికి మాత్రమే మనం లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది. టెనెన్సీ యాక్ట్ వల్ల ఒక సంవత్సరానికి మించి లైసెన్స్ ఇవ్వలేని పరిస్థితి ఉంది. చట్టబద్దంగా కౌలు రైతులకు ఋణాలు ఇవ్వాలంటే కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నాం. మార్పు అనేది అంత సులభంగా రాదు. ఒకేసారి మార్పు అనేది రాదు. నిదానంగా రావాలి. రాష్ట్రంలో దాదాపు 20 లక్షలకు పైగా కౌలు రైతులున్నారని నాకు కూడా తెలుసు. వీరందరికీ మనం ఒకేసారి ఋణాలు ఇవ్వలేం. అయినా ప్రభుత్వం వైపు నుండి ప్రయత్నం చేయడం జరుగుతోంది. దీనిపై వ్యవసాయ అధికారులతో, బ్యాంకర్లతో ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేసి తగిన చర్యలను వేగవంతంగా తీసుకోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కూడా చెప్పడం జరిగింది. దీనితోపాటు మనం తీసుకువచ్చిన ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక క్రింద దాదాపు రూ.12251కోట్లు వస్తుంది. వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికలో దాదాపు రూ.26,000కోట్లు రావడం జరుగుతుంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

రాష్ట్రంలో బియ్యం కిలో ఒక రూపాయికే దాదాపు 7.5లక్షల మందికి ఇస్తున్నాం. బియ్యం ఒకటే ఇస్తే సరిపోతుందా, ఇతర నిత్యావసరం వస్తువుల ధరలు మార్కెట్‌లో చాలా ఎక్కువగా ఉన్నాయి కాబట్టి దీనిలో కూడా ఏమైనా చేయండని ఇందిరమ్మ బాట ప్రోగ్రాంలో పదే, పదే విజ్ఞప్తులు రావడంతో ఉగాది నుండి ఒక క్రొత్త ప్రోగ్రాం మొదలు పెట్టడం జరుగుతుంది. దీని కోసం బడ్జెట్‌లో రూ.660కోట్లతో ఒక క్రొత్త ప్రోగ్రాంను పెట్టడం జరిగింది. దీనిలో దగ్గదగ్గర 9 నిత్యావసర వస్తువులు సరఫరా చేయడానికి ప్రతి కుటుంబానికి షుమారు రూ.107లు ప్రతి నెలా రాయితీ వచ్చే విధంగా మార్కెట్ ధర కంటే తక్కువ ఉండే విధంగా, నెలకు రూ.125లు వారికి ఖర్చు అయ్యే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. వారు ఈ రకాల 9 నిత్యావసర వస్తువులను తీసుకుంటే నెలకు రూ.107లు అంటే సంవత్సరానికి రూ.1284లు రాయితీ లభిస్తుంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

వీటితోపాటు, అన్ని రంగాల్లో పెద్దఎత్తున పారదర్శకతను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో క్రింది స్థాయిలో మధ్యవర్తులను తొలగించి సామాన్యులకు ఉపయోగకరంగా ఉండే విధంగా '**మీ సేవ**' అనే కార్యక్రమాన్ని మొదలు పెట్టి అమలులోకి తీసుకురావడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

మీ సేవా ద్వారా ఇప్పటికి దాదాపు 1.30 కోట్ల ట్రాన్సాక్షన్లు రాష్ట్రంలో జరిగాయి. రోజుకు దాదాపు 70 వేల ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఇప్పటికే దాదాపు 70 అంశాలను మీ సేవా కార్యక్రమం క్రిందకు తీసుకువచ్చాము. ప్రభుత్వం జారీ చేసే అన్ని రకాల సర్టిఫికేట్లు అంటే భూమికి సంబంధించిన రికార్డులు, ఎన్‌కంబరెన్స్, ఎసెన్షియాలిటీ మొదలైన 70 రకాల సేవలను మీ సేవా ద్వారా అందించడం జరుగుతోంది. మరో నాలుగైదు మాసాలలో దాదాపు 170 రకాల సర్వీసులను **మీ సేవ** కార్యక్రమంలోకి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాం. **మీ సేవ** ప్రాముఖ్యం ఏమిటంటే.. ప్రభుత్వ కార్యాలయం కాని చోట ఒకే ఆఫీసుకు వెళ్లి ప్రభుత్వం జారీ చేసే వివిధ రకాలైన సర్టిఫికేట్లలో వాళ్లకు కావలసిన సర్టిఫికేట్ గురించి దరఖాస్తు చేసుకుంటే మధ్యవర్తులు లేకుండా, ఆలస్యం కాకుండా డిజిటలైజ్ సిగ్నేచర్‌తో మీ సేవా ద్వారా జారీ చేయడం జరుగుతోంది. ఇది చాలా బాగా జరుగుతోంది. ఇప్పటివరకు జరిగిన 1.30కోట్ల ట్రాన్సాక్షన్లలో విధించన గడువు కంటే ఎక్కువ సమయం తీసుకున్న దరఖాస్తులు కేవలం 32 వేలు మాత్రమే. ఆ ఆలస్యం కూడా లేకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాం. వీలుంటే.. దీని గురించి ఈ సమావేశాలలోనే చట్ట సభలలో ఒక బిల్లును కూడా తీసుకురావాలని కూడా ఆలోచన చేస్తున్నాం. ఎసెన్షియల్ సర్వీసులు ఏవైతే ఉన్నాయో వాటిని సరైన సమయంలో అందించడానికి సిటిజన్ ఛార్టర్‌ను ప్రవేశ పెట్టడం జరుగుతోంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

సరైన సమయంలో సర్వీసులను అందించని వారిపై అపరాధ రుసుంను విధించే విధంగా రూలును తీసుకురావాలని అనుకుంటున్నాము. రాష్ట్రంలో ఉన్న ప్రజల హక్కులకు భంగం కలుగకుండా, వేగవంతంగా చేసే ప్రయత్నం జరుగుతోంది. మీ సేవలో ఏముంది? ఈ సేవ కార్యక్రమాన్ని మేము ఇంతకు ముందే ప్రారంభించాం కదా అని కొంతమంది సభ్యులు అనవచ్చు. దానికి, దీనికి తేడా ఉంది. ఈ సేవ అంటే బిల్లు. ఈ సేవ ద్వారా విద్యుత్తు బిల్లులు, నీళ్ల బిల్లులు వంటివి చెల్లించే వాళ్లు. మీ సేవ అది కాదు. ప్రభుత్వం జారీ చేసే అన్ని రకాల సర్టిఫికేట్లు అంటే.. భూమికి సంబంధించిన రికార్డులు కాని,

ఆదాయ ధృవీకరణ సర్టిఫికేట్లు కాని, కుల ధృవీకరణ సర్టిఫికేట్లు కాని, ల్యాండ్ సర్వే కాని, నేటివిటీ సర్టిఫికేట్ కాని, ఎన్‌కంబరెన్స్ వంటి 70 రకాల సర్వీసులలో ఏది కావాలన్నా ప్రాసెసింగ్ జరిపి అక్కడే జారీ చేయడం జరుగుతోంది. ఇంకా అదనంగా 100 రకాల సర్వీసులను కూడా మీసేవ కార్యక్రమం క్రిందకు తీసుకురావడానికి ప్రయత్నం జరుగుతోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఒక చిన్న సర్టిఫికేట్ కావాలంటే ఒక వ్యకి కనీసం ఐదారు సార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి గతంలో ఉండేది. ఆ పరిస్థితిని పూర్తిగా తొలగించడానికి భారతదేశంలో మొట్టమొదటి సారి ఇంత పెద్ద ఎత్తున అమలులోకి తీసుకువచ్చిన రాష్ట్రం మనదే అవుతుందని సగర్వంగా చెపుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

ఒక వ్యక్తి తన స్వంత ఖర్చులతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చేయడమే కాక, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, లంచగొండితనం లేకుండా ఉండడానికి ఈ పద్ధతిని అమలులోకి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో కలవడమనేది ఉండదు. ఒక లక్ష పిటీషన్లు ప్రతి రోజు అడ్రస్ అయ్యే పరిస్థితి ఈ సంవత్సరంలోపు వస్తుందని మేము అంచనా వేస్తున్నాం.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

అంటే.. సామాన్యునికి దాదాపు రూ.4000 వేల కోట్ల నుండి రూ.5,000కోట్ల వరకు ఖర్చు అయ్యే దానిని లేకుండా పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమమని తెలియజేస్తున్నాను. ఇప్పటికే దాదాపు 70,000 ట్రాన్సాక్షన్లు ప్రతిరోజు జరుగుతున్నాయి. ఇంకా వేగవంతంగా, పారదర్శకంగా చేసే ప్రయత్నం జరుగుతోంది.

ప్రభుత్వ ఉద్యోగాల కల్పన విషయానికి వస్తే.. దాదాపు 1.53లక్షల ఉద్యోగాలకు సంబంధించి గత రెండు సంవత్సరాలలో నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది. వీటిల్లో దాదాపు 1.25లక్షల ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేయడం జరిగింది.

2.00pm

వీటితోపాటు 1, 53,000 ప్రభుత్వోద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అందులో 1,20,000 ఉద్యోగాలు ఇప్పటికే భర్తీ చేయడం జరిగింది. ఈ సంవత్సరం మరో 60,000 ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుంది. ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా కొత్తగా 85,000పోస్టులను క్రియేట్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులకు మేలు చేయడానికి సిద్ధంగా ఉన్నది. 610 జి.వో.కు సంబంధించి దాదాపు 14, 15వేల దరఖాస్తులను అడ్రస్ చేయడం జరుగుతోంది. మరో 3,500 ద రఖాస్తులు కోర్టులో పెండింగ్

ఉన్నాయి. దానికోసం ప్రత్యేకంగా వేరే రాష్ట్రం నుండి జడ్జిని నియమించడం జరిగింది. ఈ విధంగా 610 జి.వో.కు సంబంధించి ఉద్యోగస్తులకు ఏ విధమైన ఇబ్బంది కలుగకూడదని ఏర్పాటు చేయడం జరిగింది. మొట్టమొదటిసారి దేశంలో సమయానికంటే 3,4 నెలల ముందరే వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పుడూ రెండు సంవత్సరాల తరువాత జరిగేది.

(సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజలలోకి సక్రమంగా తీసుకువెళ్లవలసిన బాధ్యత ఉద్యోగస్తులది. ఉద్యోగస్తులు మాలో భాగస్వామ్యం. వారికున్న అవసరాలను తీర్చగలిగితేనే వారు సక్రమంగా పనిచేయగలుగుతారని నమ్మే ప్రభుత్వం కాబట్టి ఈ విధంగా చేయడం జరుగుతోందని ఈ సందర్భంగా స్పష్టంగా తెలియచేస్తున్నాను. వీటితోపాటు, వ్యవసాయానికి సంబంధించి వడ్డీ లేని ఋణాలు, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ధాన్యం విషయానికి వస్తే గత సంవత్సరం ఉత్పత్తి ఎక్కువై ధర తగ్గిపోయింది. కేంద్రప్రభుత్వంతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ఎగుమతులకు అనుమతి తీసుకుని చేయడం జరిగింది. దాదాపు 25లక్షల టన్నులు మన రైతులే ఎగుమతి చేయడం జరిగింది. దీనితోపాటు మొట్టమొదటిసారి ఈ సంవత్సరం నుండి రైతు పండించిన పంటను అదే జిల్లాలో నిల్వచేసి, సరఫరా చేయడం ద్వారా రైతులకు లాభం చేకూరుతుందని మన బియ్యం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనిద్వారా రైతులకు గిట్టుబాటు ధర రావడం జరుగుతోంది అలాగే, ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు కూడా తగ్గడం జరిగింది. ఏ జిల్లాలో పండించిన పంటను అక్కడనుండే సరఫరా చేయడమనే కార్యక్రమం వల్ల రైతుకు ఎంతో మేలు చేకూరుతున్నది. అదే విధంగా ఎంత ఖర్చు అయినప్పటికీ ఒక్క రూపాయికే కిలో బియ్యం పథకాన్ని మా ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చి 7కోట్ల 50లక్షలమందికి ప్రయోజనం చేకూర్చడం జరుగుతోంది. ఇదే కాకుండా సన్నబియ్యం ప్రొక్యూర్ చేయడం విషయమై 2004వ సంవత్సరం వరకూ రూ.590లు ఉన్నది. అంతకుముందు 5 సంవత్సరాల నుండి 2004వ సంవత్సరం వరకూ వరకూ కేవలం రూ.70లు పెరిగింది. తరువాత 2004నుండి ఈ రోజు వరకు రూ.1280లు ఉన్నది. ఇన్‌పుట్ కాస్ట్ పెరిగింది, రైతుకు గిట్టుబాటు కాదు, ధర పెంచాలనే ఉద్దేశ్యంతో క్వింటాలు రూ.1500లకు కొంటామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ, అదృష్టవశాత్తు అంతకంటే ఎక్కువ రేటు – అంటే రూ.1600, 1800లు రైతుకు వస్తున్నది. కాబట్టి రైతు మనకు అమ్మడానికి సిద్ధంగా లేడు ఎందుకంటే రూ.1500లకంటే రెండువందలు ఎక్కువ ధర బయట మార్కెట్‌లో వస్తున్నది. అందుకని పండించిన రైతుకు గిట్టుబాటు వచ్చే విధంగా అలాగే, వినియోగదారునికి కూడా తక్కువ ధర ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నామని స్పష్టంగా తెలియచేస్తున్నాను.

విద్యకు సంబంధించి విద్యా వార్షికోత్సవాలకు రూ.3వేల కోట్లు అదనంగా ఖర్చు చేయడం జరిగింది. వీటితోపాటు పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను పెంచడం జరిగింది. ఆదర్శ పాఠశాలలతో పాటు, బాలురకు, బాలికలకు ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేసి కాంప్రహెన్సివ్‌గా ఇప్పుడు ఉన్న విధానాన్ని మార్చుతూ ఎన్నో కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోంది. వీటిల్లో భాగంగా ఇందిరమ్మ బాట మొదలైన తరువాత పాఠశాలలను తప్పకుండా సందర్శించాలని, ప్రతి జిల్లాలో ఉన్నటువంటి వసతి గృహంలో ఒక పూట భోజనం చేయాలని, వారితో పాటు కలసి గడపాలని, వారి ఆశలు, ఆశయాలను నేరుగా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో వసతి గృహాలను సందర్శించడం జరుగుతోంది. దానితో పాటు డైట్ ఛార్ట్‌ను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతోంది. బడ్జెట్‌లో పెద్ద ఎత్తున మెస్ ఛార్జీలు, డైట్ ఛార్జీలను సగటున 72శాతం పెంచడం జరిగింది. నేను ముఖ్యమంత్రి అయినప్పుడు ఒక విచిత్రమైన పరిస్థితి ఉండేది. బి.సి. విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు మెస్ ఛార్జీలు వేరు వేరుగా ఉండేవి. పిల్లలంతా ఒకటే వారి మెస్ ఛార్జీలకు ఈ విధమైన తేడా ఎందుకని ఒక కమిటీ వేసి అంతా ఒకటే రేటు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. దానివల్ల కొద్దిగా బడ్జెట్ పెరిగినప్పటికీ పిల్లలకు సరైన భోజనం లేనిదే పెరుగుదల, చదువు సక్రమంగా రాదనే ఉద్దేశ్యంతో డైట్ ఛార్జెస్‌ను పెంచడం జరిగింది దీనివల్ల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నాను.

డా. ఎం. గేయానంద్ ః (మైక్ లేదు) మీరు విద్యార్థులకు బడ్జెట్ బాగానే కేటాయించారు, చాలా సంతోషం. డిప్యూటీ ఎమ్.ఈ.వో పోస్టులు ఖాళీగా ఉండిపోతున్నాయి, వాటిని భర్తీ చేయాలి, అదే విధంగా పాత ప్రభుత్వ భవనాలను కూడా కాస్త పట్టించుకోవలసిన అవసరం ఉన్నది సార్.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః ఒకరోజు మీతో కలిసి మాట్లాడి తప్పకుండా చేద్దాము.

2.10 PM

ఇందిర జలప్రభ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతోంది. ఎస్.సి., ఎస్.టి.లకు ఇచ్చిన భూములలో, పది లక్షల ఎకరాలకు సాగునీరును అందించాలని, ప్రతి ఎకరాకు రూ. 1.80 లక్షలను ఖర్చు చేయడం జరుగుతోంది. ఒక ప్రాజెక్టును మొదలుపెట్టిన తరువాత అది పూర్తి చేయాలంటే పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం పడుతోంది. ఎస్.సి., ఎస్.టి.లకు ఇచ్చిన భూములకు నీరందివ్వగలిగితే వారికి ఉపయోగకరంగా ఉంటుందని ఇందిర జలప్రభ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతోంది. పది లక్షల ఎకరాలకు నీరందించడంలో భాగంగా, 5.81 లక్షల కుటుంబాలకు మేలు జరిగే విధంగా మూడు సంవత్సరాల ప్రణాళికతో ఇప్పటికి సుమారు మూడు లక్షల ఎకరాలలో బోర్లను త్రవ్వడం జరిగింది. విద్యుత్ కనెక్షన్లను కూడా ఇవ్వడం జరుగుతోంది. దానికి సంబంధించిన పనులు వివిధ దశలలో ఉన్నాయి. ఆ పనులను వేగవంతంగా పూర్తి చేసి వారి భూములకు నీరును

అందివ్వగలిగితే రైతు కూలి నుంచి వారు రైతుగా మారే పరిస్థితి ఉంటుంది, పంటలు బాగా పండి, వారు వివిధ రకాలుగా అభివృద్ధి చెందుతారనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ఉపాధి హామీ పథకం అమలులో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమస్థానంలో ఉంది. గతంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలు సొమ్ము సరిగా అందక నష్టపోయిన సందర్భాలున్నాయి. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఎంత ఒత్తిడి వచ్చినా లొంగకుండా, మధ్యవర్తులకు సొమ్ము అందకుండా, ఎవరైతే కూలిపని చేస్తున్నారో వారికే ఉపాధి హామీ పథకం సొమ్ము అందే విధంగా , ట్రాన్స్‌పెరెంట్‌గా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది. ఈ కార్యక్రమం కోసం సుమారు రూ. 7 వేల కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతోంది.

స్థిరాస్థులను కల్పించడంలేదు, వాటిని కల్పిస్తే బాగుంటుందని ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. ఈ విషయంలో కేవలం కొన్ని నిధులే మన రాష్ట్రానికి సంబంధించినవి. కేంద్రంలో పార్లమెంటు చేసిన చట్టం ఇది. ఆ పార్లమెంటు చట్టం ప్రకారమే మనం చేయాలి. మనం మార్చుకోవడానికి లేదు. అయినప్పటికీ, గత సంవత్సరం బడ్జెటులో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకంలో చేసిన వాటిని స్థిరాస్థులను కల్పించడం కోసం సుమారు రూ. 600 కోట్లను కేటాయించాము. లేబర్ కాంపోనెంట్ అయిన తరువాత, మెటీరియల్ కాంపోనెంట్ 40 శాతం కంటే ఎక్కువ ఉన్న చోట రూ. 600 కోట్లు కేటాయించి స్థిరాస్థులను కల్పించడం కోసం ప్రయత్నించడం జరుగుతోంది. ఈ విధంగా పెద్ద ఎత్తున మార్పులను తీసుకుంటూ వస్తున్నాము.

మన రాష్ట్రం పాటిస్తున్న విధానాలు, నిబంధనలు దేశమంతా పాటించడం మనకు గర్వకారణం. మన రాష్ట్రంలో పనిచేసిన అధికారులే అక్కడ కూడా కీలకమైన పోస్టులలో పని చేస్తున్నారు. ఆ విధంగా దేశానికి కూడా దిశ, దశను మనం చూపిస్తున్న వాళ్లం అయ్యామనేది స్పష్టంగా తెలియజేస్తున్నాను.

అర్హులైన ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ మరియు ఒ.సి. విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్పులను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీనికి సంబంధించిన బడ్జెటు కేటాయింపు అంచెలంచలుగా పెరుగుతూ వచ్చింది. 2004-05 వ సంవత్సరంలో సుమారు 8 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను ఇవ్వడం జరిగింది. నేడు ఆ సంఖ్య సుమారు 27 లక్షలకు పెరిగింది. స్కాలర్‌షిప్పులకోసం సుమారు రూ. 300 కోట్లను గతంలో ఖర్చు చేయడం జరిగింది. నేడు స్కాలర్‌షిప్పుల కోసం సుమారు రూ. 4 వేల కోట్లకు పైగా ఖర్చవుతోంది. అయినప్పటికీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు.

నేను ముఖ్యమంత్రి అయిన తరువాత 2008-09, 2009-10, 2010-11 సంవత్సరాలలోఉన్న బకాయిలు ఒకటే సంవత్సరం సుమారు రూ. 4,645 కోట్ల పాత బకాయిలను కూడా చెల్లించడం జరిగింది. ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నప్పుడు, కొంచెం నిదానంగా అయినాసరే వారికి సొమ్మును చెల్లించి వారికి ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. గత రెండు సంవత్సరాలలో కూడా సుమారు రూ. 3,900 కోట్లకు పైగా స్కాలర్‌షిప్పుల రూపంలో చెల్లించడం జరిగింది. గత రెండున్నర సంవత్సరాలలో సుమారు రూ. 11 వేల కోట్లు స్కాలర్‌షిప్పుల రూపంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం జరిగింది. కమిట్‌మెంట్‌తో, చదువుకునే వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహాన్ని అందివ్వాలనే ఉద్దేశ్యంతోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతోంది.

మైనారిటీ లకు 4 శాతం రిజర్వేషన్లను కల్పించడం వల్ల సుమారు 30 వేల మంది మైనారిటీలు అదనంగా ఇంజనీరింగు సీట్లను, సుమారు వెయ్యి మంది మెడిసన్ సీట్లను పొందడం జరిగింది. మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లను మొట్టమొదట ఐదు సంవత్సరాలకు ఇవ్వడం జరిగింది. ఆ రిజర్వేషన్లను రాబోయే పది సంవత్సరాలకు పొడిగించిన ఘనత ఈ ప్రభుత్వానికే ఉన్నదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఈ రిజర్వేషన్ల వల్లనే ఈ మధ్యనే జరిగిన ఎస్.ఐ.నియామకాల్లో 60 మంది ముస్లిం అభ్యర్థులు ఎస్.ఐ.లుగా ఉద్యోగాలను పొందడం జరిగిందని స్పష్టంగా చెబుతున్నాను.

ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రయివేటు ఉద్యోగాలు కావాలంటే వారికి శిక్షణ అవసరం. టూరిజంలో కూడా అనేక ఉద్యోగావకాశాలు ఉన్నాయి. అనేక పరిశ్రమలు వస్తున్నాయి. శిక్షణ లేక చాలామందికి ఉద్యోగాలు రాని పరిస్థితి ఉంది. వారి నైపుణ్యతను పెంచి, నైపుణ్యతతో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా మానవ వనరులను అభివృద్ధి చేసినట్లయితే వారికి పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు వస్తాయని రాజీవ్ యువకిరణాలు అనే పథకాన్ని ప్రారంభించి సుమారు 700 కోట్లకు పైగా సొమ్మును ఖర్చు చేసి శిక్షణనిచ్చే ప్రయత్నం చేయడం జరుగుతోంది. ఒక లక్ష్యాన్ని పెట్టుకుని, ఇంకా వేగవంతంగా పనిచేసి యువకులకు దశ, దిశను నిర్దేశించే ప్రయత్నాన్ని ఈ సంవత్సరంలోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరుగుతోంది.

శ్రీ యండపల్లి శ్రీనువాసులు రెడ్డి : (మైకు లేకుండా) సర్, ఉద్యోగాలు పొందడానికి నిరుద్యోగులకు వయోపరిమితిని కూడా పెంచాలి.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : తప్పకుండా.

ఇవికాక, ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపట్టే అదృష్టం మన రాష్ట్ర ప్రభుత్వానికి కలిగింది. ప్రపంచంలోని ప్రతిఒక్కరూ మెచ్చుకునే విధంగా 175 దే శాలనుంచి సుమారు 8000 మంది ప్రతినిధులతో జీవవైవిధ్య సదస్సును మన హైదరాబాదులో ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయంగా కూడా మన రాష్ట్రానికి మంచి పేరు వచ్చిందని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

2.20PM.

ఇప్పుడే మిత్రుడు మాట్లాడినట్టు, ప్రతి దేశం కూడా ఆంధ్రప్రదేశ్‌లో అప్రమత్తంగా ఉండాలని అంటున్నారని అన్నారు. ఆ అలర్ట్స్ చూసేదిగా ఉంటే, 175 దేశాల నుండి ఎనిమిది వేల మందితో 19 రోజుల కాన్ఫరెన్స్ ఎలా చేయగలుగుతాం. ప్రపంచంలో ఎక్కడా చూసిన ఫలానా దేశానికి పోయే వారు జాగ్రత్తగా ఉండాలని అలర్ట్స్ ఉంటాయి. ఒక ప్రక్క ఉద్యమం, సకల జనుల సమ్మె జరుగుతున్నా కూడా విద్యార్థులకు పరీక్షలు, పోటీ పరీక్షలు పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. ప్రపంచంలో "TOP-11" పదకొండు సమావేశాలు జరిగాయి, కొరియా దేశంలోనిది 12వది. మన దగ్గర జరిగినటువంటి సమావేశానికి హాజరైన వారు తరువాత, కొరియా దేశానికి వెళ్లారు. అక్కడికి పోయిన తరువాత, ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సమావేశం కంటే మీరు ఘనంగా చేయలేదని, తరువాత కూడా ఘనంగా చేయలేరని ఒక ఛాలెంజ్ మాదిరిగా కొరియాలో వారు చెప్పడం జరిగింది. అందరం కలిసికట్టుగా చేశాం కాబట్టి అది మనకు గర్వ కారణమని తెలియజేస్తూ, ఇదే సంవత్సరం నవంబరులో "ప్రపంచ వ్యవసాయ ఫోరం" మొట్టమొదటి సారిగా మన రాష్ట్రానికి వస్తుంది. రీసెంట్‌గా మన దగ్గర "World Allergy Conference" జరిగింది. దానికి ప్రపంచ నలు మూలల నుండి దగ్గర, దగ్గరగా నాలుగువేల మంది డాక్టర్లు రావడం జరిగింది. భారతదేశంలో ఏ కాన్ఫరెన్స్ పెట్టుకోవాలన్నా హైదారాబాద్‌ని ఒక డెస్టినేషన్‌గా తయారు చేశాం. దానిని ఇంకా ముందుకు తీసుకుపోతామని స్పష్టంగా తెలియజేస్తున్నాం. "నాలుగవ ప్రపంచ తెలుగు మహా సభలు" నిర్వహించాం. దానికి కూడా దగ్గర, దగ్గర నాలుగున్నర లక్షల మంది హాజరయ్యారు. తెలుగు భాషను, సంస్కృతిని, సంప్రదాయాలను గౌరవిస్తూ మన తరువాతి తరాల వారికి తెలుగు గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యతతో ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

డా. ఎం. గేయానంద్ ః తెలుగు భాషను జిల్లా స్థాయి వరకు అభివృద్ధి చెందేట్లు చేయండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః పదవ తరగతి వరకు ప్రతి ఒక్క విద్యార్థి తెలుగులో చదువుకునే విధంగా చేయడం జరిగింది. జిల్లా స్థాయి వరకు అభివృద్ధి ఒక్క రోజులో అయ్యే పని కాదు. గత నలభై, యాభై సంవత్సరాల నుండి తెలుగు భాష నిర్లక్ష్యం చేయబడుతూ వచ్చింది. కనీసం 4, 5 సంవత్సరాలు ఒక విధానం ప్రకారం మనకున్న విలువల గురించి, సాంప్రదాయాల గురించి, కుటుంబంలోని మానవతా

విలువలు పిల్లల నుంచే పెంపొందించే విధంగా కంకణం కట్టుకొని ముందుకు పోతే బాగుంటుందని బడ్జెట్‌లో రూ.25.00 కోట్లు కేటాయించడం జరిగింది. సంవత్సరం పొడుగునా ఎలా చేయాలనే దాని మీద "తెలుగు బాట" అనే ఒక క్రొత్త కార్యక్రమాన్ని తీసుకొని వస్తున్నాం.

"ఆరోగ్యశ్రీ" లో చాలా వేగవంతంగా ఎక్కువ ఆపరేషన్లు ప్రభుత్వ ఆసుపత్రులల్లో చేసే విధంగా మార్పులు తీసుకువస్తున్నాం. "ఆరోగ్యశ్రీ"కి వచ్చిన రూ.65.00 కోట్ల నిధులను ప్రభుత్వ ఆసుపత్రులలో పరికరాలు సమకూర్చడానికి ఖర్చు పెడుతున్నాం. ఇప్పుడున్నటువంటి 25-27 శాతాన్ని, దాదాపుగా 40 శాతం వరకు ఆసుపత్రుల్లోని పరికరాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఉద్యోగులకు కూడా "Health Cards" త్వరలో ఇవ్వడం జరుగుతుంది. ఇది కూడా ఫైనల్ స్టేజికి వచ్చిందని తెలియజేస్తున్నాను. అలాగే "జల యజ్ఞం" కార్యక్రమంలో దాదాపు 86 ప్రాజెక్టులు తీసుకోవడం జరిగింది. వీటిలో 21 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు స్థిరీకరణ చేయగలిగాం. ఇంకొక 30 లక్షల పైచిలుకు ఆయకట్టుకు వచ్చే ఏప్రిల్, మే మాసానికి నీరిచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇది అంతా సులభమైన పని కాదు. మామూలుగా మనము చిన్న గృహం నిర్మించుకుంటేనే ఎన్నో లొసుగులుంటాయి. అందుగురించి పెద్ద, పెద్ద ప్రాజెక్టులు నిర్మించడానికి సాధ్యమైనంత తొందరలో అనుకున్న సమయంలో అన్ని సమస్యలను అధిగమించి పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత దగ్గర, దగ్గర 12 ప్రాజెక్టులకు నీరివ్వడమయింది. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి రైతులకు నీరిచ్చినప్పుడే పూర్తి ప్రతిఫలం వస్తుందని నమ్మే ప్రభుత్వం మాది. ఖచ్చితంగా జల యజ్ఞాన్ని వేగంగా చేసే ప్రయత్నం చేస్తాం. కొందరు రెండు, మూడు సంవత్సరాల క్రితమే పూర్తి చేస్తామన్నారని అంటున్నారు, అది వాస్తవమే. ఎందుకంటే ఆ సమస్య ఎంత పెద్దదంటే, "నాగార్జున సాగర్ ప్రాజెక్ట్" యాభై సంవత్సరాల ముందు నిర్మించింది, ఇంకా పూర్తి కాలేదు. ఎస్సారెస్పీలో ఇంకా పని జరుగుతోంది. అలాఅని, అన్ని సంవత్సరాలు మేము తీసుకోము. అనుకున్న దాని కంటే రెండు, మూడు సంవత్సరాలు ఎక్కువ అయినా గాని దానిని పూర్తి చేసే దానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటాము. ప్రాజెక్టులను గ్రౌండ్ లెవల్‌లో చేసేప్పుడు రాక్ గాని, స్ట్రక్చర్స్ గాని, కంట్రోల్ బ్లాస్టింగ్ గాని, మట్టి గాని, ఏవైనా గ్రామాలు, అటవీ క్లియరెన్స్‌లు గాని వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి, అటువంటి సమస్యలను వేగవంతంగా తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలుపుతున్నాను. "పోలవరం మరియు ప్రాణహిత-చేవెళ్ల" వంటి రెండు ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించేందుకు ప్రయత్నం చేయడం జరుగుతోంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు ప్రధానమంత్రి ప్యాకేజ్ క్రింద వచ్చేటువంటి నిధులల్లో దాదాపు 57 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. కాని ఈ రెండు ప్రాజెక్టులకు జాతీయ హోదా గనుక వస్తే దాదాపు 90 శాతం నిధులు కేంద్రం నుండి మనకు వస్తాయి. గౌరవ సభ్యులు ఎంత మంది నోటీసు చేశారో నాకు తెలియదు గాని, అందుకనే ఈ రెండు ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలని మరియు ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళికకు కొంత నిధులు కావాలనే కారణంతో "జల యజ్ఞం" నుండి వెయ్యి నుండి

పదకొండు వందల కోట్ల రూపాయలను తగ్గించాము. ఈ రెండు ప్రాజెక్టులకి జాతీయ హోదా సాధిస్తామని నాకు పూర్తి నమ్మకం ఉంది. ఎక్కడే గాని మన రాష్ట్రంలో అభివృద్ధి జరిగేటప్పుడు దయచేసి ఆటంకం కలిగించద్దు. కలిసికట్టుగా ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలి. అన్ని ప్రాంతాల్లో ఎక్కడెక్కడ అవసరాలు ఉన్నాయో వాటిని పూర్తి చేసేందుకు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి. వేరే రాష్ట్రాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా కూడా అందరూ కలిసిపోయి పని చేస్తారు. మన రాష్ట్రంలోనే దురదృష్టవశాత్తు మనం కలిసిపోయి, ముందుకు పోలేకపోతున్నాం. రాష్ట్ర సమస్యలు వచ్చినప్పుడు మనమంతా కలిసికట్టుగా ముందుకు పోవాల్సిన అవసరముందని ఖచ్చితంగా అందరికీ తెలియజేస్తున్నాను. దానిలో పొరపాట్లు ఉంటే మనలో మనం మాట్లాడుకొని సరిచేసుకుందాం. కాని ఇతరులతో కలిసిపోయి మన రాష్ట్ర ప్రాజెక్టులను నిలుపుదల చేసే ప్రయత్నం దయచేసి చేయద్దని, అది మన రాష్ట్రానికి కూడా మంచిది కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు గురించి కొందరికి అనుమానాలున్నాయి. కానీ, పోలవరం గురించి ఎటువంటి అనుమానాలు అక్కరలేదండి.

మ 2.30

పోలవరం ప్రాజెక్టు ఈ రోజుది కాదు. 1942వ సంవత్సరంలో చేసిన ప్రాజెక్టు. సుమారు రు.127 కోట్లు ఖర్చు పెడితే ఇది దేశంలోనే రైతులకు మేలుచేసే ప్రాజెక్టు అని 1947 సంవత్సరంలోనే అమెరికా, ఇంగ్లండ్ దేశాలకు సంబంధించిన ఇంజనీర్స్ నివేదిక ఇచ్చారు. శ్రీ జలగం వెంగళరావుగారి హయాములో గోదావరి ఒప్పందానికి సిద్ధమయ్యాము. తదనుగుణంగానే ఈరోజు జరుగుతోంది. సర్వోన్నత న్యాయస్థానం కూడా ఒక టీమ్‌ను పంపించింది. ఒక నివేదికను కూడా వారికి సమర్పించాము వాళ్ళు ఇంకా తీసుకున్నట్లు లేదు. ఎక్కడా కూడా అతిక్రమణలు జరగలేదని ఒప్పందం ప్రకారమే జరుగుతోందని స్పష్టంగా వారు కూడా ఇవ్వడం జరుగుతోంది. వీటన్నిటికీ కూడా అనుమతులు తీసుకుని వేగవంతంగా పూర్తిచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

డెల్టా ఆధునికీకరణను కూడా త్వరగా పూర్తిచేయాల్సిన అవసరం ఉన్నది. అది వేగవంతంగా ఒక పద్ధతి ప్రకారం చేస్తామని తెలియజేస్తున్నాము. ఇక కంతెనపల్లిని కూడా త్వరగా మొదలుపెట్టాలి. టెండర్స్ పిలిచినా కూడా రాలేదు. ఇది తెలంగాణా ప్రాంతానికి చాలా ఉపయోగకరమైన ప్రాజెక్టు. అదే విధంగా ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టును కూడా పూర్తి చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాము. ఇక బాబ్లీ ప్రాజెక్టుకు సంబంధించి ఇటీవల వచ్చిన కోర్టు తీర్పు ప్రకారం ఈ నెల 26వ తేదీన అఖిలపక్షాన్ని పిలిచాము. ఎటువంటి సమస్య వచ్చినా, లేక రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరుగుతుందని తెలిసినా మనమందరమూ కూడా కలిసికట్టుగా పోరాడే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు : రివిజన్ పిటీషన్ వేస్తున్నామా?

శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ః అఖిలపక్షం సమావేశం తరువాత నిర్ణయిద్దాము.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్ ః దాని మీద కూడా మనం కేసు వేయాలి.

శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ః మనం అఖిలపక్షంలో మాట్లాడతాము. ఇక్కడ మీకు ఒక విషయం చెప్పాలి. 60 టి.యం.సిల నీళ్ళు వాడుకోవడానికి హక్కు వాళ్ళకు ఉంది అందులో. అది గోదావరి ట్రిబ్యునల్‌లో వారికి వచ్చిన అవార్డు. ఆ 60 టి.యం.సిలోనే బాబ్లీగానీ, వారు చేపట్టే ఏ ప్రాజెక్టు అయినా ఉండాలి. 60 టి.యం.సిల కన్నా అదనంగా వాడుకునేదానికి లేదు. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులలో సి.డబ్ల్యు.సి నుండి ఒక ఇంజనీర్, మన దగ్గర నుండి ఒక ఇంజనీర్, వాళ్ళ దగ్గర నుండి ఒక ఇంజనీర్ వచ్చి పరిశీలించమని చెప్పారు. అయితే వారు వాడుకునే నీరంతా ఈ 60 టి.యం.సిలోనే ఉండాలి. దానిని ఎవరూ మరిచిపోవద్దు. వంద ప్రాజెక్టులు కట్టుకున్నా కూడా ఈ 60 టి.యం.సి లోపలే కట్టుకోవాలి. ఈ విషయంలో రాష్ట్రానికి నష్టం జరుగుతుందన్న అభిప్రాయం ఉన్నా కానీ దయచేసి న్యాయస్థానం ఉత్తర్వులను పరిశీలించి రాతపూర్వకంగా మీరు సూచనలు ఇస్తే ఆ సమావేశంలో మనం మాట్లాడుకుందాం. ఒక్క చుక్క నీరు కూడా నష్టం వచ్చేటట్లుగా ఉంటే కచ్చితంగా దానికోసం పోరాడదాము.

(అధికారపక్ష సభ్యుల చప్పట్లు)

మీతో మేము ఉన్నాము. ఎట్టి పరిస్థితులలో ఈ రాష్ట్రానికి మేలు జరుగుతుందంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందే కానీ దానికి ఆటంకం కలిగించదు. మాకు కూడా నిజామాబాద్ తదితర నాలుగు జిల్లాలకు మేలు జరగాలనే పూర్తి ఆకాంక్ష,, ఆశ ఉందని తెలియజేస్తున్నాను. ఇక్కడ ఇంకొక విషయం గురించి చెప్పుకోవాలి. బాబ్లీ ప్రాజెక్టులో మనం మాట్లాడేది రెండు టి.యం.సిలే. ప్రాణహిత-చేవెళ్ళలో వాళ్ళు 160 టి.యం.సిలకు మనతో ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. రెండు టి.యంసిలు పోగొట్టుకోమని చెప్పడంలేదు. కానీ గత ముప్పై సంవత్సరాల నుంచి దేశంలో ఏ రాష్ట్రమూ కూడా వారి సరిహద్దు ప్రాంతంలో ఉన్న నీటి విషయాలలో ఇతర రాష్ట్రాలతో ఒప్పందం చేసుకోలేదు. అలాంటిది మనం మొట్టమొదటిసారి మహారాష్ట్ర రాష్ట్రంతో ఒప్పందం చేసుకున్నాము. ఆ ఘనత మనకు ఉంది.

(అధికార పక్ష సభ్యుల చప్పట్లు)

కానీ ఈ రెండు టి.యం.సిలు కూడా పోగొట్టుకోవడానికి మనం సిద్ధంగా లేము. న్యాయపరంగా మనకు వచ్చేది మనం తీసుకుందాము. కానీ వాళ్ళ వల్ల జరిగే మేలు ఈ 160 టి.యం.సిలు. దానిని మనం తీసుకోగలిగితే ప్రాణహితలో సుమారు కోటి మందికి త్రాగునీరు, 16 లక్షల ఎకరాలకు సాగునీరుతోపాటుగా హైదరాబాద్‌కు 30 టి.యం.సిల నీరు వచ్చే పరిస్థితి ఉంది. దీనితోపాటు ఒక 20 టి.యం.సిల నీరు ఎల్లంపల్లికి మనం వాడే ఆస్కారం ఉంది. 180 టి.యంసిలు మనం వాడుతున్నాము. చిన్నవాటికి రాష్ట్రాలతో ఇబ్బంది పెట్టుకుంటే మనకు వచ్చే నష్టం కూడా ఉన్నది. అందుకని మనకు నష్టం జరుగుతుంటే ఏ పేచీకైనా పోదాం. నష్టం జరగనపుడు మనం కలిసికట్టుగా పోవలసిన అవసరం ఉన్నదని కచ్చితంగా తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల చప్పట్లు)

మరొక ముఖ్యమైన అంశం విద్యుచ్ఛక్తి. వాస్తవంగానే మనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మన వినియోగం కంటే తక్కువ విద్యుత్ వస్తోంది. దానివల్ల ఇబ్బందులు వస్తున్నాయి. నీటి నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి హైడ్రో ఎలక్ట్రిసిటీ. గత పదిహేను సంవత్సరాల నుండి తక్కువ వస్తోంది. అందులో గత సంవత్సరం అతి తక్కువ వచ్చింది. మనకు వచ్చే విద్యుచ్ఛక్తిలో ఒక 6000 మిలియన్ యూనిట్స్‌లో కేవలం 2500 మిలియన్ యూనిట్స్ మాత్రమే వచ్చింది. మనకు నీరు పుష్కలంగా ఉంటే యూనిట్‌కు 80 పైసలు పడుతుంది. నీరు కొంచెం తక్కువ ఉంటే ఒక 130, 140 పైసలు పడుతుంది. అటువంటిది దగ్గర దగ్గర 4000 మిలియన్ యూనిట్స్ తగ్గుదల వచ్చింది.

ఇంకొకపక్క మనకు గ్యాస్‌తో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛకి ఉంది. 2700 నుండి 3000 మెగావాట్స్ వరకు మనకు ఒప్పందం ఉంది. ఈ ఒప్పందంలో ఇదిగాక పిపిపి లేనివి ఇంకొక 3000 పైన వచ్చాయి. మొత్తం కలిపి ఇప్పుడు 7000 మెగావాట్స్ రావాలి. అయితే ఈ రోజు గ్యాస్ లేక మన వద్ద ఉన్నది పనిచేయడం లేదు. గ్యాస్ బాగా తగ్గింది. కొన్ని నిర్ణయాలు తీసుకోవడం వల్ల మనకు రావలసిన గ్యాస్ కన్నా తక్కువ వస్తోంది. అందువల్ల మన రాష్ట్రానికి నష్టం వచ్చి ఇబ్బందికరంగా ఉందనీ, కనుక వారు తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై నిరంతరమూ ఒత్తిడి పెడుతున్నాము. ఒక పక్క ప్రధానమంత్రి గారికి, గ్యాస్ ఆధారిత మంత్రి అయిన మొయిలీగారికి కూడా లేఖలు పంపాము. తగ్గినదానిలో కూడా ప్రోరేటా మనం రాగలిగితే ఇంకొంచెం ఉత్పత్తి పెరగడానికి ఆస్కారం ఉంటుంది. గ్యాస్ మనకు లభిస్తే ఒక యూనిట్‌కు సుమారు రు.3.60 పైసలు పడుతుంది. కానీ మనకు గ్యాస్ అందుబాటులో లేదు. అందుకని పాలసీ రివర్స్ చేయగలిగితే మేలు జరుగుతుంది. దానిపై ఒత్తిడి పెడుతున్నాము. దానికి ప్రయత్నం చేస్తాము. మనం పోయిన సంవత్సరం సుమారుగా కొన్నదానికంటే రెండు రెట్లు, మూడు రెట్లు ఎక్కువగా, అందుబాటులో ఉన్న విద్యుత్‌ను అంతా కూడా కొనుగోలు చేయడం

జరుగుతోంది. రు.5.50 నుండి 5.60పైసల వరకు మనం కొనుగోలు చేయడం జరుగుతోంది. అలాగే రెగ్యులేటరీ కమిషన్ కూడా కొనుగోలుకు అనుమతినిచ్చింది. పోయిన సంవత్సరం బయట నుండి సుమారు 15 మిలియన్ యూనిట్లు కొనుగోలు చేస్తే, ఈరోజు 35 నుండి 40 యూనిట్ల వరకు కొనుగోలు చేస్తున్నాము. మనం సరఫరా చేసేది ఈ రోజు ఒక 248 నుంచి 250 మిలియన్ యూనిట్లు మనం రోజుకి సరఫరా చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడూ కూడా 220, 230 మిలియన్ యూనిట్లకంటే పైన సరఫరా చేయలేదు.

మ. 2.40

ఇటీవల మనకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఒక పక్క వ్యవసాయం వల్ల మరో పక్క వాతావరణ పరిస్థితుల వల్ల దాదాపు 310 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు అనుగుణంగా మనం పెంచలేని పరిస్థితి ఉన్నది. మనకు మరో ఇబ్బంది ఏమిటంటే విద్యుదుత్పత్తి చేసే ట్రాన్స్‌మిషన్ నార్త్ ఈస్ట్ కారిడార్ కేవలం 1300 మెగావాట్లు సదరన్ ఇండియాకు అమ్ముతోంది. సదరన్ ఇండియా అంటే కర్నాటక, కేరళకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అక్కడనుండి సప్లై అవుతుంది. మన నాలుగు రాష్ట్రాలు కలిసి ఆ కారిడార్ నుంచే విద్యుత్తును తీసుకురావాలి. అది ఇబ్బందికరమైన పరిస్థితి. దానిని అధిగమించడానికి పవర్ గేట్ కార్పొరేషన్ వారు వర్క్ టేకప్ చేశారు, నవంబరు, డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని అంటున్నారు. నార్త్ ఇండియాలో రూ.3.50పై. రూ. 4.00లకు విద్యుత్తు అవైలబుల్‌గానే ఉన్నది. దానిని మనం తెచ్చుకునే పరిస్థితి లేదు. సౌత్ ఇండియాలో ఉన్న విద్యుత్తును మనం కొనుగోలు చేస్తున్నాము. ఇది సరిపోదని మనం నాఫ్తా, RLNG ద్వారా తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాము. అయితే, RLNG టర్మినల్ లేదు. బహుశ వచ్చే సంవత్సరానికి పూర్తవచ్చు. అయితే, మనకు ఇక్కడే విద్యుదుత్పత్తి అవుతుంది కాబట్టి టర్మినల్ అవసరం లేదు అని ఎవరూ ఇక్కడ టర్మినల్ పెట్టలేదు. వెస్టరన్ కోస్ట్‌లో టర్మినల్ పెట్టడం జరిగింది. ఆ వెస్టరన్ కోస్ట్ నుండి ఇక్కడకు రావాలంటే యూనిట్‌కు దాదాపు రూ.3.50పై. నుండి రూ. 4.00లకు రేటు పెరుగుతోంది. దగ్గరదగ్గర 400 మె.వా. నుండి 500 మె.వా. మనం నాఫ్తా ద్వారా RLNG ద్వారా ఉత్పత్తి చేసుకుంటున్నాము. ఒక్కొక్క యూనిట్‌కు అయ్యే ఖర్చు దాదాపు రూ.12.50పై. అయినప్పటికీ, ఈ ప్రభుత్వం వెనక్కుపోలేదు. రూ.300కోట్లు రైతుకు పంట ఎండిపోకూడదని ఆ పరిస్థితిని అధిగమించడానికి ఎంత రేటుకైనా విద్యుత్తును కొనుగోలు చేయడానికి సిద్ధం కావాలని కోరడం జరిగింది. దీనికి శాశ్వత పరిష్కారం మనకు కావాలంటే ఉత్పత్తి పెంచుకోవాలి. గ్యాస్ పైన నీటి పైన ఆధార పడడం తగ్గించుకోవాలి. వచ్చే సంవత్సరం నవంబరు, డిసెంబరు నాటికి 4,000 మెగావాట్లు అదనంగా మనం బొగ్గుతో విద్యుదుత్పత్తి చేసుకునే ప్లాంట్లు పూర్తవుతున్నాయి కాబట్టి మనం విద్యుదుత్పత్తి కొంతవరకూ చేసుకోగలుగుతాము.

(సభ్యుల హర్షధ్వానాలు)

మరో పక్క కేంద్ర ప్రభుత్వం తీసుకున్న గ్యాస్ పాలసీని రివర్స్ చేయమని వత్తిడి చేయడం జరుగుతోంది. ఈ విషయమ్మై నేను ఈ రోజే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారితో కూడా మాట్లాడడం జరిగింది. నార్త్‌రన్ గ్రిడ్ నుండి మనం దాదాపు 1000మె.వా. విద్యుత్తును కొనుగోలు చేయడానికి అవకాశం ఉన్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల గానీ, లేదా అవగాహనా లోపం వల్ల గానీ విద్యుత్తు లోపించలేదు. మనకు దురదృష్టవశాత్తు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు కాబట్టి ఈ పరిస్థితి వచ్చిందని సభాముఖంగా తెలియచేస్తున్నాను. ఇంతకుముందు గౌరవ సభ్యులు విద్యుత్ శాఖకు మంత్రి లేరని అన్నారు, నేనే స్వయంగా ప్రతి రెండురోజులకు చూసుకుంటున్నాను. ఎందుకంటే, విద్యుత్ పరిస్థితులపై ఉన్న సెన్సిటివిటీ, నిర్ణయాలు వేగవంతంగా తీసుకోవాలి కాబట్టి నేనే చూసుకుంటున్నాను. మనకు గ్రూప్ ఆఫ్ మినిష్టర్లు ఉన్నారు, వారితో కూడా చర్చించి ఎంత తక్కువకు ధరను తీసుకురాగలుగుతుందో, ఎంత సబ్సిడీ ఇవ్వగలుగుతుందో అంత ఇవ్వడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తున్నాను. విండ్ పవర్‌కు సంబంధించి మరో 600 మె.వా. డిసెంబరు నాటికి పూర్తవుతుంది. సోలార్ పవర్‌కు ఇప్పటికే ప్రకటన ఇవ్వడం జరిగింది. 1700మె.వాలకు సంబంధించి స్పందన వచ్చింది. అయితే, ధర యూనిట్‌కు రూ.6.00 నుండి రూ.18.00ల వరకూ టెండర్లు రావడం జరిగింది. గ్రూప్ ఆఫ్ మినిష్టర్లతో చర్చించి వేగవంతంగా నిర్ణయం తీసుకుని వీలైనంత త్వరగా కనీసం 900మె.వా. లేదా 1000మె.వా. వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము. దానితోపాటు మాకు ఒక కొత్త ఆలోచన కూడా ఉన్నది, దానిని అధ్యయనం చేస్తున్నారు. త్వరలోనే సభలో తెలియచేస్తానని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

విద్యుత్తు యూనిట్ 80.00పైసలు అయ్యేదానిని దాదాపు రూ.6.00లు, 12.00లకు కొంటున్నాము. ఆ వ్యత్యాసం ఎవరో ఒకరు కట్టాలి కదా! ప్రభుత్వం తన జేబులోంచి పెట్టదు. ప్రభుత్వం చేయాలన్నా కూడా ఏదో ఒక టాక్సు వేసి ఆ రూపంలో కట్టవలసి వస్తుంది. మనకు ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. వాటిని ముందరకు తీసుకుని వెళ్లవలసిన అవసరం ఉన్నది. అయితే, నేను ఒక హామీ ఇస్తున్నాను – అనవసరంగా యూనిట్‌కు ఒక్క పైసా కూడా ఈ ప్రభుత్వం పెంచదు. అవసరం ఉండి, తప్పనిసరి పరిస్థితులలోనే చేస్తాము. విద్యుత్తుకు సంబంధించి గత సంవత్సరం బడ్జెట్‌లో సుమారు రూ.5,500కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. అదికాకుండా అదనంగా మరో రూ. 300కోట్లు ఇచ్చాము. వచ్చే నెల మరో రూ.300కోట్లు అవుతోంది. ఎందుకంటే నాఫ్తా నుండి మనం తీసుకోవాలి. ఏదేమైనప్పటికీ విద్యుత్తు సమస్యను అధిగమించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. గృహ అవసరాలకు సంబంధించి సోలార్ పవర్‌కు సంబంధించి నేను ఒక పాలసీని అనౌన్స్ చేస్తాను.

భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అనుకూలమైన రాష్ట్రమని పరిశ్రమలు పెట్టడానికి అనేకమంది పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. నేను ముఖ్యమంత్రినైన తరువాత సుమారు రూ.1,38,000కోట్లు SIB లో పాస్ చేశాము. ఆయా పరిశ్రమలు వివిధ దశలలో ఉన్నాయి. దాదాపు లక్షా నలభై వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి అనుకూల వాతావరణం నెలకొంది. ఈ మధ్యనే జహీరాబాదులో, మెదక్ మహీంద్రా ట్రాక్టర్లకు సంబంధించిన కంపెనీ మొదలుపెట్టడం జరిగింది. అది ఆసియాలోనే పెద్దది. మిత్సుబుషీ కంపెనీ కూడా రూ.1500కోట్లతో మొదలుపెట్టడం జరిగింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ రూ.1900కోట్లతో వారి ప్లాంట్‌ను ఎక్స్‌పాండ్ చేస్తున్నారు. వచ్చే 5 సంవత్సరాలలో మరో రూ.20,000కోట్లు వాళ్లు పెట్టుబడి పెడుతున్నారు. మైనింగ్ కావాలని కూడా అడుగుతున్నారు, దానిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాము, అది కూడా తుది దశలో ఉన్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఒక పక్క పరిశ్రమలు మరో పక్క విమానాలు, హెలికాప్టర్లు తయారు చేసే పరిశ్రమలు కూడా వస్తున్నాయి. అందుకు సంబంధించి అగ్రిమెంట్‌లోకి అడుగు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ కూడా వేగవంతంగా చేయడం జరుగుతున్నది. దేశంతో అది పెద్ద ఐ.టి జోన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఐ.టి.లో కొత్త పరిశ్రమలు వస్తున్నాయి, పెద్ద ఎత్తున ఎక్స్‌పోర్ట్సు కూడా చేయడం జరుగుతోంది. ఇవన్నీ కూడా రాష్ట్రాభివృద్ధి కోసం మనమందరం కలసికట్టుగా ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందని తెలియచేస్తూ, గవర్నరు గారి ప్రసంగాన్ని ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఒక దిక్సూచిగా పరిగణించి మీరందరు ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

***మ2.50***

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, 610 జి.ఓని సక్రమంగా అమలు పరచకపోవడం వల్ల కొన్ని సమస్యలు రావడం జరిగింది. హైకోర్టు కూడా 610 జి.ఓని అమలు పరచాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఆ తరువాత ప్రభుత్వం కూడా 610 జి.ఓకి అనుగుణంగా బదిలీలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చినాకానీ కొంత మంది అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అమలు జరపడం లేదు. అమలు జరపకుండా మళ్ళీ క్లారిఫికేషన్లకోసం లెటర్లను రాస్తున్నారు. బదిలీలను చేయమని ప్రభుత్వం మూడు పర్యాయాలు లేఖరూపంలో చెప్పినప్పటికీ కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. కాబట్టి ఒక నిర్ధిష్టకాల పరిమితిలో వీటిని అమలు చేయాలని అధికారులకు ఆదేశాలివ్వాలి. ఆదేశాలను పాటించని అధికారులమీద డిసిప్లినరీ చర్యలు తీసుకోవాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే, విశాఖపట్నం బాక్సైట్ గనులను గురించి ముఖ్య మంత్రిగారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. దానిమీద మాకు క్లారిటీ రాలేదు. రాజ్యాంగ ప్రకారం ఎ.పి.ఎం.డి.సికి, ఇతర ప్రైవేటు వ్యక్తులతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ ఒప్పందాన్ని

అమలు పరచకపోవడం వల్ల, మావోయిస్టులు అక్కడ వున్న ప్రజాప్రతినిధిని చంపేశారు. ఆ ప్రాంతంలో జరిగే లోకల్ బాడీ ఎన్నికలకు పోటీ చేయలేని పరిస్థితిలో అక్కడ ప్రజలు ఉన్నారు. వాటిని రద్దు చేశారా? చేస్తున్నారా అనే విషయంలో ముఖ్యమంత్రిగారు క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

విద్యుత్ చార్జీల విషయంలో సబ్సిడీకై ఒక కమిటీ వేశామని, వీలైనంతవరకు చార్జీలను తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తామని చెపుతున్నారు. సర్‌చార్జీ అనేది ప్రజలకు ఆమోదయోగ్యంగా లేదు. పెంచినటువంటి చార్జీలను, సర్‌చార్జీలను, అలాగే ప్రతిపాదించినటువంటి చార్జీల, సర్‌చార్జీల పెంపుదలను ఉపసంహరించుకుంటారా? దివంగత ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర రెడ్డిగారు కూడా ఎన్నికల ముందు, రాబోయే ఐదు సంవత్సరాల వరకు విద్యుత్ చార్జీలను పెంచమని వాగ్దానం చేశారు. ఆ మాటకు మీ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా అని అడుగుతున్నాను.

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం మూడు జిల్లాలకు గోదావరి జలాలను తీసుకురావడానికి సుజల స్రవంతి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కానీ తరువాత దానిని నిలిపివేశామన్నారు. నిజంగా దానిని డ్రాప్ చేశారా. ఒకవేళ డ్రాప్‌చేస్తే, సుజల స్రవంతి ప్రాజెక్టును మళ్ళీ కొనసాగిస్తారా అని అడుగుతున్నాను.

మొన్న జరిగిన పి.ఎ.సి.ఎస్ ఎన్నికలలో 158 సొసైటీలకు ప్రభుత్వం స్టే ఆర్డర్ ఇచ్చారు. ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయి. కేవలం లా & ఆర్డర్ ప్రాబ్లం వల్లనే స్టే ఆర్డర్ ఇచ్చామని చెపుతున్నారు. త్వరలోనే ఆ స్టేలను తొలగించి ఆ సొసైటీలకు ఎన్నికలు నిర్వహిస్తారా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జెల్లి విల్సన్ : అధ్యక్షా! సుదీర్ఘకాలంగా పట్టణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలలో ఇళ్ళు నిర్మించుకొని నివసిస్తున్న పేదప్రజలు ఉన్నారు. వారి యొక్క ఇళ్ళను రెగ్యులరైజ్ చేయడానికి 166 జి.ఓ ఉంది. ఆ జి.ఓని అమలు చేసి, పట్టణ ప్రాంతాలలో నివాసముండే పేద ప్రజల ఇళ్ళను రిజిస్ట్రేషన్ చేస్తే పన్నుల రూపంలో ప్రభుత్వానికి కూడా రాబడి వస్తుందని, ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

అలానే కోనేరు రంగారావు గారి భూ కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది. ఆ కమిటీ మరుగున పడకుండా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. పెన్షనర్లు అందరికీ నెల నెలా ఇచ్చే పెన్షన్‌ను పెంచాలని, మాజీ ఎం.ఎల్.ఎ/ఎం.ఎల్.సిలకు డబ్బు రహిత ఆరోగ్య సౌకర్యాలు అందించే విధంగా చేయాలని కోరుతున్నాను. మా జిల్లాకు సంబంధించిన మచిలీపట్నం పోర్టు విషయంలో క్లారిటీ ఇవ్వవలసిందిగా తమరిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : Sir, Hon'ble Chief Minister has not mentioned anything about my amendments, either he should have accepted or rejected. మా సవరణను ఆమోదిస్తే, మాకు అభ్యంతరం లేదు. కనీసం తిరస్కరించినట్లుగా కూడా చెప్పలేదు. Let him atleast reject my amendment అసలు పరిగణనలోకే తీసుకోకపోతే ఆ ప్రొసీజర్‌కు అర్థమే లేదు.

MR. CHAIRMAN: I am asking the august House…

SRI M.V.S. SARMA: No Sir, my amendments are not circulated to the House. The House is not in the knowledge of the amendments which I propose and the Hon'ble Chief Minister has not mentioned anything to my amendments.

MR. CHAIRMAN: (Addressing Sri M.V.S Sarma) your amendments are on the table of the House.

SRI M.V.S. SARMA: Sir, Hon'ble Chief Minster has to reply. It's a question of our right.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన దాంట్లో చాలా విషయాలు కవర్ అయ్యాయి. నీలం తుఫాను అన్నారు, పవర్ సప్లై అన్నారు....

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : అది కాదు సార్, నేను అమెండమెంట్లు ఇచ్చినట్లు acknowledge చేశారా? రిజక్టు చేస్తున్నట్లు చెప్పారా. చాలా కవర్ అయ్యాయి అంటే, భగవద్గీతలో చాలా ఉంటాయి...

శ్రీ సి.రామచంద్రయ్య : మీరిచ్చిన అమెండమెంట్స్ పైన, ఇతర అంశాలపైన సమాధానం వచ్చింది. కాబట్టి దయచేసి విత్‌డ్రా చేసుకోమని మా రిక్వెస్టు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, సభ్యులు అమెండమెంట్స్ ఇచ్చిన తరువాత సర్క్యులేట్ చేయాలనే పద్ధతి ఉంది. వాటిని సర్క్యులేట్ చేయలేదు. అది కరెక్టు కాదు.

MR. CHAIRMAN: Amendments which are submitted by Sri M.V.S Sarma Garu are placed on the table of the august House and those who are interested they have observed the amendments.

3.00pm

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈరోజు విద్యుత్‌కు సంబంధించి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానంతో ప్రజలు సంతృప్తి పడే పరిస్థితి లేదు. ఇప్పుడు రైతులకు ఏడు గంటలు కాదు కదా నాలుగు గంటల కన్నా ఎక్కువ కరెంటు రావడం లేదు. అది కూడా

ఒకసారి ఒక గంట, మరొకసారి రెండు గంటలు వస్తోంది. పైగా రాత్రి పూట వస్తోంది. ఏడు గంటల పాటు కరెంటు ఇవ్వడానికి కావలసిన చర్యలు తీసుకుంటే ఏదైనా ఉపయోగం జరుగతుంది. ఆ మేరకు చర్యలు తీసుకుంటారా లేదా?

ఉచిత విద్యుత్‌కు కూడా ఛార్జీలు, సర్ ఛార్జీలు వేస్తున్నారు. ఒక మీటరుకు నెలకు రూ.20లు కట్టాలని నిబంధన ఉందట. కానీ వాళ్లు అడగలేదు, వీళ్లు కట్టలేదు. ఇప్పుడు ఏమి చేస్తున్నారంటే – 2005 నుంచి నెలకు రూ.20లు వేసుకుంటూ, దానికి పెనాల్టీలు, సర్‌ఛార్జీలు వేస్తున్నారు. ఐదు ఎకరాల లోపు ఉన్న వారికి రూ. 2వేలు, రూ.3వేలు, రూ.4వేల బిల్లులు వస్తున్నాయి. దాన్ని ఉపసంహరించుకోవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

సాగర్ ఆయకట్టు క్రింద రెండున్నర ఎకరాల కన్నా ఎక్కువ ఉన్నవాళ్లు కరెంటు బిల్లు కట్టాలని ఉందట. వాళ్లు అడగలేదు, వీళ్లు కట్టలేదు. 2005 నుంచి ఇప్పటి వరకు మొత్తం బిల్లు, సర్‌ఛార్జ్, వడ్డీలు, రకరకాలుగా వేస్తే ఒక్కొక్క రైతుకు రూ.70వేలు, రూ.80వేలు, రూ.90వేల బిల్లులు వస్తున్నాయి. తప్పు ప్రభుత్వం దగ్గర పెట్టుకుని రైతుల మీద భారం వేయడం వల్ల చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. రైతులు కట్టే పరిస్థితి లేదు. వాటిని ఉపసంహరించుకోవాలని నేను కోరుతున్నాను.

వచ్చే ఏప్రిల్ నుంచి సుమారు రూ.1270కోట్లు అదనంగా ఛార్జీలు వేస్తామని అంటున్నారు. అది ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చేనేతకు సంబంధించిన విషయంపై ముఖ్యమంత్రిగారు ఒక రోజు మొత్తం మీటింగు పెట్టారు, అందరమూ సంతోషపడ్డాం . కానీ ఫలితాలు మాత్రం లేవు. వృత్తిదారులకు సంబంధించిన విషయంపై ఇంతకు ముందు మీరు మాట్లాడినపుడు కూడా ఏమీ చెప్పలేదు. వృత్తి దారులకు సంబంధించి ఒక స్పెషల్ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కొక్క దానికి ఒక లక్ష రూపాయలు ఇస్తే అవి పూర్తి అవుతాయి. ముఖ్యమంత్రి గారు వాటి గురించి ప్రస్తావించలేదు. సగం కూడా పూర్తి కాలేదు. ఒక లక్ష రూపాయల చొప్పున ఇస్తే అవి పూర్తవుతాయి. దాని మీద తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావుః అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, నేదునూరు గ్రామంలో గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ప్రతిపాదిస్తే, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి రోశయ్య గారు దాన్ని ప్రారంభించడం జరిగింది. ఇప్పటి వరకు దానికి కేంద్రం నుంచి గ్యాస్

ఎలాట్‌మెంటు జరగలేదు. ఇప్పటి వరకూ ఉత్పత్తి ప్రారంభం కాలేదు. విద్యుచ్ఛక్తి వస్తుందనే ఉద్దేశ్యంతో, అక్కడి రైతులు నష్టపరిహారం తక్కువ తీసుకుని తమ భూములను ప్రాజెక్టుకు ఇవ్వడం జరిగింది. నేదునూరు గ్యాస్ పవర్ ప్లాంటుతో బాటు రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లిలో మరొకటి ఉంది. రామగుండం థర్మల్ స్టేషన్ దగ్గర 500 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో బి-థర్మల్ పవర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ, మూడు నాలుగు రోజుల నుంచి అక్కడ దీక్షలు చేస్తున్నారు. నేదునూరు -2100 మెగావాట్లు, శంకర్‌పల్లి-1800 మెగావాట్లు, బి-థర్మల్ పవర్ స్టేషన్ -500 మెగావాట్లు , దాదాపు 5వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. ఈ మూడు ప్రాజెక్టులలో ఎప్పటిలోగా ఉత్పత్తి ప్రారంభిస్తారో తెలియజేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం.వి.యస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) ః అధ్యక్షా, మేము ఇచ్చిన అమెండ్‌మెంట్స్ సర్క్యులేట్ చేయలేదు, వాటికి పెద్దగా విలువనివ్వలేదు, ఎప్పటికి ఆ గౌరవం ఇస్తారోనని మేము ఎదురు చూస్తున్నాం. అందులో నేను స్పష్టంగా పేర్కొన్నవి ఏవంటే - విశాఖపట్నంలో ఐటి-యస్ఇజడ్ లు మూడున్నాయి. ఎక్కడా ఎంప్లాయిమెంట్ ప్రొవిజనులో అవి టార్గెట్స్ రీచ్ కాలేదు. ఐబియం లాంటి కంపెనీ అక్కడ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని చెప్పి వెనక్కివెళ్లిపోవడం జరిగింది. మన రాష్ట్రానికి చాలా పరిశ్రమలు వచ్చి ఉండవచ్చు, కానీ విశాఖపట్నం దౌర్భాగ్యం ఏమిటో గానీ ఐబియం లాంటి మల్టీ నేషనల్ కంపెనీ కూడా వెనక్కి పోయింది. సెంటర్‌లో స్థలాలు తీసుకుని వాళ్లు బిల్డింగులు కట్టుకున్నారు . విప్రో సంస్థ వాళ్లు అక్కడ బిల్డింగు కట్టుకున్నారు తప్ప ఉద్యోగాలు ఇవ్వడం లేదు. ఐటి-యస్ఇజడ్‌లో employment generation is totally failure as far as Visakhapatnam is concerned. Hon'ble Chief Minister is talking only about Hyderabad, విశాఖపట్నం సంగతి ఏమిటని అడుగుతున్నాను.

ఉద్యోగుల ద్వారానే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు/కార్యక్రమాలు ప్రజలకు వెళుతున్నాయన్నారు. అందులో ఆరు లక్షల కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రధానంగా సంక్షేమ పథకాలను అమలు జరుపుతన్న వాళ్లలో ఉన్నారు. వారికి జీతాలు లేవు, కనీస వేతనాలు లేవు, వారికి సంబంధించిన ప్రస్తావనే లేదు. పర్మనెంట్ ఉద్యోగులకు పిఆర్‌సి ఉంది, కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల మెడ మీద కత్తి ఉంది, దీని సంగతేమిటో సియం గారు చెప్పాలి. ధరలు అదుపు చేయడానికి ప్రభుత్వం నిర్థిష్టంగా ఫలానా పద్ధతుల్లో చేస్తామనే మాట చెప్పలేదు. ధరలను అదుపు చేసే విధానం ఏదైనా ప్రభుత్వ ప్రకటించదలుచుకుందా? ఈ మూడు అంశాల మీద ప్రభుత్వం చేయబోతున్నదేమిటో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డిః 610 జీ.ఓ. కి సంబంధించి ఎవరికైతే కోర్టు నుంచి ఆర్డర్స్ వచ్చాయో వారికి ఖచ్చితంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. టైమ్ బౌండ్ పెట్టి వాళ్లను త్వరగా రీపాట్రియేట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పిఏసియస్‌ల స్టే విషయంపై డిపార్టుమెంటుతో మాట్లాడి, ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా స్టే వెకేట్ చేసి వాటికి ఎన్నికలు జరిపించడానికి ప్రయత్నం చేస్తాం . సర్‌ఛార్జ్ గురించి మాట్లాడారు. అందులో ప్రభుత్వ జోక్యం ఏమీ ఉండదు. సర్‌ఛార్జ్ అంటే ఏదో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని చాలా మంది అనుకుంటున్నారు. దీంట్లో నుంచి ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా రాదు. ఉత్పత్తికి – ఖర్చుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఎవరైతే వినియోగించుకుంటున్నారో వారి దగ్గర నుంచి కలెక్ట్ చేసేదే సర్‌ఛార్జ్ . దీంట్లో గవర్నమెంటుకు ఎటువంటి సంబంధం లేదు. ఇంధనం ఖర్చు వరకే ఈ సర్‌ఛార్జ్‌లో తీసుకోవడం జరుగుతుంది. రెగ్యులేటరీ కమిషన్ ఆర్డర్స్ మేరకే కలెక్ట్ చేయడం జరుగుతుంది.

సుజల స్రవంతి గురించి చెప్పారు. Further study and investigation జరుగుతున్నాయి. Abeyance లో వుంది, క్యాన్సిల్ చేయలేదు. Speed up చేయమని నేను కూడా చెబుతాను. దాని రిపోర్టు తెప్పించడానికి ప్రయత్నం జరుగుతోంది. బాక్సైట్ మీద స్పష్టంగా చెప్పాను. రాజ్యాంగం ప్రకారం, చట్టం ప్రకారం అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే, చేయగలిగితేనే చేస్తాం, లేకపోతే చేయమని చెప్పాం . కేంద్ర మంత్రులు అక్కడ రాజ్యాంగం ఉల్లంఘించారంటే, ఇది రాజ్యాంగం ఉల్లంఘించే ప్రభుత్వం కాదు. రాజ్యాంగం, చట్టాలకు లోబడే ఈ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టంగా తెలియజేస్తున్నాను. మచిలీపట్నం పోర్టు గురించి అడిగారు . ఒక పేరాకు సంబంధించి కాగ్ రిమార్క్ ఉందని వాళ్లు వర్క్ చేయడం లేదు. ఆ పేరాను క్లియర్ చేస్తే వర్క్ చేయడానికి వీలుంటుంది. సాగర్ ఆయకట్టు క్రింద రెండున్నర ఎకరాలకన్నా ఎక్కువ ఉన్న వాళ్లు కరెంటు బిల్లు కట్టాలనే మాట వాస్తవం . ఎంక్వైరీ చేసి రిపోర్టు ఇవ్వమని చెప్పాను. ప్రాజెక్టు క్రింద, కెనాల్ క్రింద ఉన్న వాళ్లు కట్టాలనీ నిబంధన ఉంటే ఆ నిబంధనలను ఫాలో కానక్కర్లేదని, అవసరమైతే తొలగిస్తామని కూడా చెప్పాను. రిపోర్టు వచ్చిన తర్వాత సరైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

నేదునూరు, శంకరపల్లి గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టుల గురించి చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో 7వేల మెగావాట్ల ప్రాజెక్టులున్నాయి. ఒక్క మెగావాట్‌కు రూ.5కోట్ల నుండి రూ.6కోట్లు అవుతుంది. As of today, 500, 600 మెగావాట్లు కూడా రావడం లేదు. ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం గ్యారంటీగా గ్యాస్ ఇచ్చేటట్లయితే మనం పెట్టుకోవచ్చు. ఇది మన జెన్కో డబ్బు . వాళ్లు ఏమంటున్నారంటే – మీరు పెట్టండి, మేము ఇస్తామంటున్నారు. ముందు మీరు ఇవ్వండి, మేము పెడతామని మనం అంటున్నాం . ఈ రెండు ప్రాజెక్టుల ఉత్పత్తి 3వేల మెగావాట్లకు పైగా ఉంటుంది. అంటే రూ.12వేల కోట్ల నుండి రూ.13వేల కోట్లు మనం stuck-up కాలేం . అందుకని వాళ్లు గ్యారంటీగా ఇస్తామంటేనే మనం చేస్తాం . లేకపోతే

పెట్టనవసరం లేదు. వాళ్లు ఇవ్వడం లేదు. మనకున్న ఉత్పత్తి సక్రమంగా రావడం లేదు. Out of 80MMCD Production, ఇప్పుడు 20 కూడా రావడం లేదు.

మ.3.10

అధ్యక్షా, ప్రభుత్వ డబ్బును ఇన్వెస్ట్ చేసి ఇరుక్కునే పరిస్థితి ఉండకూడదనుకుంటున్నాము. కచ్చితంగా గ్యారంటీ ఇవ్వగలిగితే అనుమతించడం జరుగుతుంది. రామగుండంకు సంబంధించి నిన్ననే వాళ్లు నా దగ్గరకు రావడం జరిగింది. పరిశీలించి త్వరగా నిర్ణయం తీసుకుంటామని వాళ్లకు హామీ కూడా ఇవ్వడం జరిగింది. 1320 మె.వా ఉత్పత్తి కోసం 1.70 టి.ఎం.సీల నీరు కూడా కావాలన్నారు. అవసరమైన బొగ్గు కేటాయింపులు చేసే ప్రయత్నం కూడా జరుగుతుంది. ఇవ్వన్నీ కూడా ప్రణాళికాబద్ధంగా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఎస్.ఈ.జడ్ల విషయానికి వస్తే.. నిబంధనలను సక్రమంగా అమలు చేయని కారణంగా విప్రోకు కేటాయించిన భూమిని రద్దు చేయడం కూడా జరిగింది. మరల వాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. విశాఖపట్టణానికి సంబంధించి ఏమేమి చేయాలో అన్ని చేసే ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ చాలా పరిశ్రమలు వస్తున్నాయి. ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఇటీవలనే ముందుకు వచ్చింది. ఇంకా ఒప్పందం జరగలేదు. ఎస్.ఈ.జడ్‌లో కావలసిన మొత్తం విద్యుత్తును వారే ఉత్పత్తి చేసి సరఫరా చేసే విధంగా, డీ-సాలినేషన్ ప్లాంట్ పెట్టి వారే నీరు ఇచ్చే విధంగా, స్టీమ్ కూడా వాళ్లే ఇచ్చే విధంగా ముందుకు వచ్చారు కాబట్టి పరిశీలన చేస్తున్నాం. టూరిజంలో కాని, ఇతర రంగాలలో కాని విశాఖపట్టణం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఒక ఉద్దేశ్యం కోసం భూ కేటాయింపులు చేసిన తరువాత ఆ ఉద్దేశ్యం కోసం వాడనప్పుడు ఆ ఒప్పందాలను రద్దు చేయడం కూడా జరుగుతోంది. అటువంటివి ఇప్పటివరకు దాదాపు 12,700 ఎకరాలకు సంబంధించిన భూ కేటాయింపులను రద్దు చేయడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఐ.టీకి కాని, ఇతర పరిశ్రమల స్థాపన కోసం కాని తీసుకొని ఆ ఉద్దేశ్యం కోసం వాడని పక్షంలో వాటిని రద్దు చేయడం జరుగుతోంది. దానిలో భాగంగానే బయ్యారం మైన్స్‌ను కూడా రద్దు చేశాం. ఎక్కడెక్కడ ఒప్పందం ప్రకారం చేయడం లేదో, ఒప్పందం ప్రకారం ముందుకు పోవడం లేదో వాటిని పరిశీలించి రద్దు చేసి వేరే వాళ్లకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటిలో చాలా వరకు ఆన్సర్ చేయడం జరిగింది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: అధ్యక్షా, అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ గురించి చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ గురించి ఇప్పటికిప్పుడు చెప్పేది కాదు. అది చాలా పెద్ద సమస్య. లిటిగేషన్లు చాలా ఉన్నాయి. కోర్టు కేసులున్నాయి. వాటన్నింటి గురించి ఆలోచన చేస్తామని తెలియజేస్తూ, పెద్దల సభగా మీరందరూ పెద్ద మనస్సుతో గవర్నరు గారి ప్రసంగాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, పెంచిన విద్యుత్తు ఛార్జీలను కాని, సర్-ఛార్జీలను కాని తగ్గించడానికి గానీ బొక్సైట్ త్రవ్వకాల రద్దు గురించి ముఖ్యమంత్రి గారు ఇదమిద్ధంగా హామీ ఇవ్వనందుకు నిరసనగా గవర్నర్ గారి ప్రసంగాన్ని ఆమోదించకుండా తెలుగుదేశం సభ్యులందరం వాకౌట్ చేస్తున్నాం.

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్రరావు గారూ.. గవర్నరు గారి ప్రసంగానికి ఆమోదం తెలిపే సందర్భంలో వాకౌట్‌చేయకూడదు.

( ఆ సందర్భంలో తెలుగుదేశం సభ్యులు సభ నుండి బయటకు వెళ్లి పోయారు)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మా పార్టీ తరపున కూడా నిరసనను వ్యక్తం చేస్తున్నాం కాబట్టి వాకౌట్ చేస్తున్నాం.

(ఆ సందర్భంలో సిపిఐ, సిపిఎం సభ్యులు, పిడిఎఫ్ సభ్యులు, టీఆర్ఎస్ సభ్యులు కూడా నిరసనను వ్యక్తం చేస్తూ సభ నుండి బయటకు వెళ్లిపోయారు.)

MR. CHAIRMAN: There are no amendments to the Motion of Thanks on Governor's Address and they are before the House. Now, the question is that:

The amendments are closed. Now the question is that Mr. M.S. Prabhakara Rao move the motion.

SRI M.S. PRABHAKARA RAO: Chairman Sir, I beg to move:

" That all the Members of the Legislative Council are deeply grateful to the Governor's Address for which he pleased to Address in the State Legislature on 13th March, 2013."

MR. CHAIRMAN: Now the question is:

" That all the Members of the Legislative Council are deeply grateful to the Governor's Address for which he pleased to Address in the State Legislature on 13th March, 2013."

The motion was carried and adopted.

Now, Statement on the Annual Financial (Budget) for 2013-2014 made by the Hon'ble Finance Minister.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, తమకు, తమ ద్వారా గౌరవ సభకు ప్రభుత్వం నుండి ఒక చిన్న విన్నపం.

మిస్టర్ ఛైర్మన్ : సభలో ప్రతిపక్ష సభ్యులు ఎవరూ లేరు కదా.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు సభా హక్కుల గురించి పెద్ద ఎత్తున మీకు నోటీసులు ఇచ్చారు కాబట్టి, ప్రతిపక్ష సభ్యులు ఎవరూ సభలో లేకున్నా, ప్రభుత్వ బాధ్యతగా చిన్న విన్నపం చేస్తున్నాను. నిన్న బడ్జెట్ ప్రసంగంతోపాటు వ్యవసాయ కార్యచరణ ప్రణాళికను ప్రవేశపెట్టాం. ఆ యొక్క ప్రతులలో ముద్రణా లోపాలు దొర్లడం జరిగింది. దాని మీద ప్రభుత్వం నుండి ఒక లేఖ ద్వారా మీకు తెలియజేస్తూ, ఇది వ్యవసాయ బడ్జెట్ కాదు వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక అని కరెక్ట్ చేసిన వెర్షన్‌ను మరల ప్రింట్ చేయించి పుస్తకాలను తమ సమక్షంలో పెట్టడం జరుగుతుంది. వ్యవసాయదారులకు, రైతాంగానికి మేలు చేయాలనే ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో, ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో, ప్రత్యేక స్థానాన్ని ఇవ్వాలని చేసే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను తీసుకురావడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక బడ్జెట్‌లో భాగమైనప్పటికీ ఆయా శాఖల మంత్రులే దీనిని సభలో ప్రవేశపెడితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి గారి అనుమతి తీసుకొని, మీకు, శాసనసభాపతి గారి దృష్టికి తీసుకువచ్చి దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టే సందర్భంలో చిన్న కరెక్షన్స్ వచ్చాయి. ఆ కరెక్షన్స్‌ను ఆమోదించమని తమను కోరుతూ, ఈరోజు మరల ఇస్తున్నటువంటి కార్యాచరణ ప్రణాళికా పుస్తకాలను సభ్యులకు అందే విధంగా మీరు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. జరిగిన ఈ చిన్న పొరపాటును పెద్ద మనస్సుతో అంగీకరిస్తూ, ప్రభుత్వం చేసే ఈ కార్యక్రమాన్ని అనుమతించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జరిగిన పొరపాటుకు చింతిస్తూ, దీనిని ఆమోదించమని కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, పూర్తి స్థాయిలో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలనే విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అయితే, దానిని సభలో ప్రవేశపెట్టడానికి చాలా ప్రొసీజర్ జరగాల్సిన అవసరం ఉంది. తమరి ఆమోదం, ఉభయ సభల ఆమోదం తీసుకొని దీనిని తీసుకొని రావాల్సిన అవసరం ఉంది కాబట్టి కొంత ఆలస్యమవుతుంది. బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి కాబట్టి విధాన ప్రకటన క్రింద దీనిని ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. రాబోయే ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి వ్యవసాయ బడ్జెట్‌ను ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడానికి ఇప్పటికే ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అప్పుడు పూర్తి వివరాలతో సభ ముందుకు రావడం జరుగుతుంది. మీ ఆమోదంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టడానికి, రాష్ట్ర రైతాంగానికి మేలైన వ్యవస్థను అందించడానికి, రాష్ట్ర రైతాంగాన్ని బలోపేతం చేయడానికి, ఆర్థికంగా వారిని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి వ్యవసాయ బడ్జెట్‌ను పూర్తి స్థాయిలో అందించే కార్యక్రమంలో రాబోయే ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఇప్పటికే ఆలోచన చేస్తుంది. మీ ఆమోదం కొరకు మరల రావడం జరుగుతుందని తమకు, తమరి ద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN : Next item discussion on Budget, we will continue tomorrow.

Now, the House is adjourned to meet again tomorrow i.e. Thursday, the 21st March, 2013 at 10-00 a.m.

( Then the House adjourned at 3-19 p.m.)